


ESTD: 1999
www.voodayam.com

# వుదయం




వరంగల్ | 27-07-2026 సోమవారం | సంపుటి : 11 | సంచిక : 40 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Warangal , Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Guntur | Follow us on

# అసెంబ్లీలో తీర్మానం చేస్తాం



## ఎంపీ, ఎమ్మెల్యే పోటీ వయస్సు 21 ఏళ్లకు తగ్గించాలి

### 21 ఏళ్లకు ఐఏఎస్ అయినప్పుడు..

### ఎమ్మెల్యే ఎందుకు కాకూడదు?

### ఆగస్టు అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక తీర్మానం

### పేపర్ లీకేజీలపై కేంద్రం కఠిన చట్టాలు చేయాలి

**హైదరాబాద్, జూలై 26 (వుదయం) :** దేశ రాజకీయాల్లో యువత పాత్ర మరింత క్రియాశీలకంగా మారాల్సిన అవసరం ఉందని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. చట్టసభలకు పోటీ చేసే అభ్యర్థుల కనిష్ట వయోపరిమితిని ప్రస్తుతం ఉన్న 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "21 ఏళ్ల వయస్సులోనే యువత సివిల్ సర్వెంట్లుగా ఎంపికై ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా దేశ పరిపాలనలో భాగస్వాములవుతున్నప్పుడు.. ప్రజాప్రతినిధులుగా ఎంపీలు, ఎమ్మెల్యేలుగా పోటీ చేయడానికి మాత్రం వయోపరిమితి 25 ఏళ్లు ఎందుకు ఉండాలి?" అని ప్రశ్నించారు. పాలనలో యువ శక్తికి పెద్దపీట వేయాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు.ఆగస్టు అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక తీర్మానం:ఈ ప్రతిపాదనపై భవిష్యత్ కార్యాచరణను వెల్లడిస్తూ.. రాబోయే ఆగస్టు నెలలో జరిగే తెలంగాణ శాసనసభ సమావేశాల్లో చట్టసభల్లో వయోపరిమితి తగ్గింపుపై ప్రత్యేక తీర్మానం ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.అంతేకాకుండా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలకు ఈ ప్రతిపాదనను సమగ్రంగా వివరిస్తానని తెలిపారు. దీనిపై జాతీయస్థాయిలో మద్దతు కూడగట్టేందుకు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలన్నింటినీ త్వరలోనే కలుస్తానని వెల్లడించారు.పేపర్ లీకేజీలపై కేంద్రం కఠిన చట్టాలు చేయాలి:ఇదే వేదికగా దేశవ్యాప్తంగా నిరుద్యోగులను తీవ్ర వేదనకు గురిచేస్తున్న ప్రశ్నపత్రాల లీకేజీల అంశంపై సీఎం తీవ్రంగా స్పందించారు. పేపర్ లీకేజీల వల్ల లక్షలాది మంది విద్యార్థులు, యువత భవిష్యత్తు నాశనమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.కఠిన చట్టాల అవసరం: లీకేజీలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే అత్యంత కఠినమైన చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. యువత ఐక్యపోరాటం: గతంలో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించిన ప్రతిపక్షాలపై ఈడీ (ED) వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల ద్వారా వేధింపులకు గురిచేశారని విమర్శించారు. అయితే యువత అంతా ఐక్యంగా పోరాడితే ఎంతటి కేంద్ర ప్రభుత్వమైనా తలవంచక తప్పదని హెచ్చరించారు.

# భారత స్క్వాష్ చరిత్రలో మైలురాయి



**న్యూఢిల్లీ, జూలై 26 (ఎంఎస్) :** ప్రపంచ జూనియర్ స్క్వాష్ ఛాంపియన్‌గా నిలిచి సరికొత్త చరిత్ర సృష్టించిన భారత యువ సంచలనం అనాహత్ సింగ్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ఆదివారం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఆయన ప్రత్యేక సందేశాన్ని పంచుకుంటూ అనాహత్ సాధించిన విజయం దేశానికే గర్వకారణమని కొనియాడారు. ఈ ఘనత భారత స్క్వాష్ చరిత్రలోనే ఒక ప్రధాన మైలురాయిగా నిలిచిపోతుందని ప్రధాని పేర్కొన్నారు. అనాహత్ సాధించిన స్వర్ణ పతకం కొత్తతరం క్రీడాకారులకు గొప్ప స్ఫూర్తిని ఇస్తుందని, దేశంలో స్క్వాష్ క్రీడపై యువతకు ఆసక్తిని మరింత పెంచుతుందని ధీమా వ్యక్తం చేశారు.

**రికార్డుల సంచలనం 'అనాహత్':** ప్రపంచ జూనియర్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్ 2026 టైటిల్‌ను కైవసం చేసుకున్న తొలి భారతీయ క్రీడాకారిణిగా 18 ఏళ్ల అనాహత్ సింగ్ రికార్డు పుస్తకాల్లోకి ఎక్కింది. ప్రస్తుతం ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 20వ స్థానంలో ఉన్న అనాహత్, ఫైనల్ పోరులో ఈజిప్ట్‌కు చెందిన రుకాయ సాలెమ్‌పై పూర్తి ఆధిక్యత ప్రదర్శించి ఘన విజయం సాధించింది. ఈ టోర్నీలో ఆమెకు ఇది వరుసగా రెండో పతకం కావడం విశేషం. గతేడాది కాంస్య పతకంతో సరిపెట్టుకున్న ఆమె, ఈసారి అద్భుత ప్రదర్శనతో స్వర్ణ పతకాన్ని ముద్దాడింది.



**చిన్నవయసులోనే ఘనమైన ట్రాక్ రికార్డ్:** 2008 మార్చి 13న ఢిల్లీలో జన్మించిన అనాహత్ సింగ్ ఇప్పటికే పలు జాతీయ, అంతర్జాతీయ రికార్డులను తన పేరిట లిఖించుకుంది: కామన్వెల్త్ గేమ్స్: 2022 బర్మింగ్‌హామ్ కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించిన అత్యంత పిన్నవయస్కురాలిగా (14 ఏళ్లు) గుర్తింపు పొందింది. ఆసియా క్రీడలు: 2022 ఆసియా క్రీడలలో మహిళల టీమ్, మిక్స్‌డ్ డబుల్స్ విభాగాల్లో రెండు కాంస్య పతకాలు సాధించింది. జాతీయ ఛాంపియన్‌షిప్: సీనియర్ జాతీయ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌లో 2023 నుంచి వరుసగా మూడేళ్లపాటు విజేతగా నిలిచి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ఒలింపిక్ స్వర్ణమే తదుపరి లక్ష్యం: భారత బ్యాడ్మింటన్ దిగ్గజం, ఒలింపిక్ విజేత పి.వి. సింధును స్ఫూర్తిగా తీసుకున్న అనాహత్, ప్రారంభంలో బ్యాడ్మింటన్ ఆడింది. ఆ తర్వాత తన సోదరి అమీరాను చూసి స్క్వాష్ వైపు ఆకర్షితురాలై, 10 ఏళ్ల వయసులోనే దీనిని వృత్తిపరమైన క్రీడగా ఎంచుకుంది. కాగా, రాబోయే 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో స్క్వాష్ క్రీడను తొలిసారిగా చేర్చనున్నారు. ఆ ప్రతిష్టాత్మక ఒలింపిక్ క్రీడల్లో భారత్ తరఫున బరిలోకి దిగి పసిడి పతకం సాధించడమే తన ప్రధాన లక్ష్యమని అనాహత్ స్పష్టం చేసింది.

# మల్లన్న భక్తులకు రైలు సౌకర్యం

## సగం తగ్గనున్న రవాణా ఖర్చు

### కొమురవెల్లిలో నూతన రైల్వే స్టేషన్ ప్రారంభం: కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఆరంభం

**కొమురవెల్లి, జూలై 26 (వుదయం) :** సిద్ధిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొమురవెల్లిలో నూతనంగా నిర్మించిన రైల్వే స్టేషన్‌ను కేంద్రమంత్రులు జి. కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్‌లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, ఎంపీలు రఘునందన్‌రావు, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రముఖ క్షేత్రమైన కొమురవెల్లికి రైల్వే స్టేషన్ అందుబాటులోకి రావడం ఒక చరిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మల్లన్న దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఈ రైలు సౌకర్యం ద్వారా ప్రయాణం అత్యంత సులభతరం మరియు సౌకర్యవంతంగా మారుతుందని తెలిపారు. తీరనున్న భక్తుల రవాణా కష్టాలు: ఇప్పటివరకు కొమురవెల్లి మల్లన్న దర్శనానికి వచ్చే భక్తులు ప్రధానంగా బస్సులు, సొంత వాహనాలపైనే ఆధారపడేవారు. ముఖ్యంగా హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల నుంచి వచ్చే భక్తుల సంఖ్య అత్యధికంగా ఉంటుంది. నిరీక్షణకు స్వస్తి: బస్సుల్లో వచ్చే భక్తులు రాజీవ్ రహదారి నుంచి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొమురవెల్లి క్షేత్రానికి చేరుకోవడానికి, తిరిగి వెళ్లేందుకు ప్రధాన రహదారిపై గంటల కొద్దీ వేచి చూడాల్సి వచ్చేది. కలిసిరానున్న సమయం: రోడ్డు ప్రయాణం ద్వారా హైదరాబాద్ నుంచి సుమారు 110 కిలోమీటర్లు, కరీంనగర్ నుంచి 90 కిలోమీటర్లు ప్రయాణిస్తూ, రెండు మూడేసి వాహనాలు మారాల్సి వచ్చే ఇబ్బందులు ఇకపై తప్పనున్నాయి. స్థానికులకు ప్రయోజనం: ఈ రైలు మార్గం ద్వారా కొమురవెల్లితో పాటు పరిసర ప్రాంతాలైన చేర్యాల, మద్దూరు, ధూల్మిట్ట మండలాల ప్రజలకు కూడా రైలు ప్రయాణం అందుబాటులోకి రానుంది. నిత్యం చదువుల కోసం, వివిధ పనుల కోసం నగరాలకు వెళ్లే వందలాది మంది విద్యార్థులు, చిరు వ్యాపారులకు ఇది ఎంతో మేలు చేకూర్చనుంది. భక్తులపై తగ్గనున్న



**ఆర్థిక భారం:** హైదరాబాద్ నుంచి ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల్లో వచ్చే భక్తులకు ఒక్కొక్కరికి రూ.100 నుంచి రూ.200 వరకు, కరీంనగర్ నుంచి వచ్చే వారికి రూ.100 నుంచి రూ.150 వరకు ఖర్చు అయ్యేది. ఇప్పుడు రైలు సౌకర్యం అందుబాటులోకి రావడంతో ప్రయాణ ఖర్చులు దాదాపు సగానికి సగం తగ్గుతాయని, ప్రయాణం కూడా సుఖవంతంగా ఉంటుందని భక్తులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అమెరికాకు నిద్రలేకుండా చేస్తున్న ఇరాన్



**వాషింగ్టన్ :** పశ్చిమాసియాలో అమెరికా దళాలకు ఇరాన్ తయారీ ఆయుధాలు చుక్కలు చూపిస్తున్నాయి. ఇన్నాళ్లూ 'షాహెద్' దాడి డ్రోన్లతో గుక్క తిప్పుకోనీయకుండా చేసిన ఇరాన్, ఇప్పుడు దానికి తోడుగా అత్యాధునికమైన, చౌకబారు బాలిస్టిక్ క్షిపణి 'ఖైబర్ షెకాన్'ను రంగాన దించింది. దాదాపు 1,400 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించే సామర్థ్యం ఉన్న ఈ క్షిపణి, పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇటీవల జరిగిన భీకర దాడుల్లో అత్యంత కీలక పాత్ర పోషించినట్లు రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. 'ఘన ఇంధనం'తో శీఘ్ర దాడి: సాధారణంగా పాతతరం ఇరాన్ క్షిపణులతో పోలిస్తే 'ఖైబర్ షెకాన్' పూర్తిగా భిన్నమైనది. ఇది ఘన ఇంధనంతో పనిచేస్తుంది. ప్రయోగానికి ముందు దీనిలో ప్రత్యేకంగా ఇంధనం నింపాల్సిన అవసరం ఉండకపోవడమే దీనికి ఉన్న అతిపెద్ద సానుకూల అంశం. వేగవంతమైన తరలింపు: వీటిని మొబైల్ లాంచర్ ట్రక్కులపై అత్యంత సులభంగా లోడ్ చేసి వేగంగా కావలసిన ప్రదేశానికి తరలించి శత్రువుపై దాడి చేయవచ్చు. రాడార్ల నుంచి రక్షణ: దాడి ముగిసిన వెంటనే ప్రయోగించిన ప్రాంతం నుంచి తప్పించుకోవడానికి వీలుంటుంది.




# డెన్వర్‌లో సందడి చేసిన తెలుగు కుటుంబాలు


■ **ముఖ్య అతిథిగా ప్రముఖ యాంకర్ సుమ కనకాల**



**డెన్వర్ (అమెరికా) :** కొలరాడో రాష్ట్రం డెన్వర్ నగరంలో 'ఉత్సవ్ ఈవెంట్స్' ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన "డెన్వర్ ఫ్యామిలీ నైట్" వేడుకలు అత్యంత వైభవంగా, ఘనంగా ముగిశాయి. డెన్వర్ పరిసర ప్రాంతాల్లో స్థిరపడిన తెలుగు కుటుంబాలన్నీ ఒకే చోటకు చేరడంతో ప్రవాసంలో స్వదేశీ పండగ వాతావరణం ఉట్టిపడింది. ఈ కార్యక్రమానికి టాలీవుడ్ ప్రముఖ యాంకర్ సుమ కనకాల ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఆప్యాయ వాతావరణం.. సరదా ఆటపాటలు:ఈ సందర్భంగా ఉత్సవ్ ఈవెంట్స్ ప్రతినిధి క్రాంతి మాట్లాడుతూ.. వేల మైళ్ల దూరంలో ఉన్నప్పటికీ, సుమ కనకాల రాకతో తెలుగు రాష్ట్రాల్లోనే ఉన్నంత ఆత్మీయత, ఆప్యాయత నెలకొన్నాయని తెలిపారు. సుమ నిర్వహించిన సరదా ఆటలు, వినోదాత్మక పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు చిన్నారుల నుంచి వయోవృద్ధుల వరకు ప్రతి ఒక్కరినీ అమితంగా అలరించాయి. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు: యాంకర్ సుమఅనంతరం యాంకర్ సుమ కనకాల మాట్లాడుతూ.. డెన్వర్‌లోని తెలుగు కుటుంబాలతో సాయంత్రం వేళ గడపడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, ప్రవాసంలో ఉన్న మన తెలుగువారు చూపిన ఆప్యాయత, అభిమానం మరువలేనిదని హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకకు 'గోదావరి రెస్టారెంట్ - డెన్వర్' అధికారిక స్పాన్సర్‌గా వ్యవహరించింది. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు:రానున్న రోజుల్లో కూడా ప్రవాస తెలుగు కుటుంబాలను సమైక్యంగా ఒకే వేదికపైకి తీసుకువచ్చేలా మరిన్ని సాంస్కృతిక, వినోదాత్మక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తామని ఉత్సవ్ ఈవెంట్స్ ప్రతినిధులు క్రాంతి, సాయి వెల్లడించారు.కార్యక్రమంలో పాల్గొన్న భార్గవి, అను, జాన్, శివ, సాయి, రామ్ తదితరులు మాట్లాడుతూ.. డెన్వర్‌లోని తెలుగువారందరినీ ఒకే వేదికపైకి చేర్చి, మరువలేని చిరస్మరణీయ అనుభూతిని అందించిన ఉత్సవ్ ఈవెంట్స్ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.









## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా పైడిగుమ్మల్‌లో యువకుల సంబరాలు

**కోహీర్, జులై 26 (వుదయం ప్రతినిధి ):**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయడంతో సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం పైడిగుమ్మల్ గ్రామంలో యువకులు, విద్యార్థులు ఘనంగా విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.

గత కొద్ది రోజులుగా యువత, విద్యార్థుల హక్కుల సాధనకై, న్యాయమైన డిమాండ్ల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద చేపట్టిన సుదీర్ఘ నిరసనలకు మద్దతుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అభిజిత్, దీప్తికేలతో పాటు కాంగ్రెస్ ఆయా పార్టీల మద్దత్తు కూడగట్టుకొని వారి నాయకత్వంలో యువత వెనకడుగు వేయకుండా చేసిన పోరాట ఫలమే ఈ విజయమని, మంత్రి రాజీనామాను ప్రభుత్వం ఆమోదించడంపై స్థానిక యువత హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా గ్రామంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పండుగ వాతావరణంలో బాణాసంచా కాలుస్తూ, ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ నినాదాలు చేశారు.న్యాయమైన డిమాండ్ల కోసం ఐక్యంగా పోరాడితే విజయం ఖాయమని ఈ ఘటన నిరూపించిందని, విద్యార్థులు మరియు నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దిగిరాక తప్పలేదని తెలిపారు. భవిష్యత్తులో కూడా యువజన హక్కుల కోసం ఐక్యంగా పోరాడతామని, యువత శక్తిని తక్కువగా అంచనా వేయకూడదని హెచ్చరించారు. ఈ వేడుకల్లో గ్రామస్థులు, నాయకులు, విద్యార్థులు మరియు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన



**వెల్దండ, జూలై 26 (వుదయం):**

మండల కేంద్రంలోని పాత బ్యాంక్ దగ్గర యెన్నమ్స్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని యెన్నమ్స్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ హరికాంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు...మారుతున్న జీవనశైలి వల్ల వస్తున్న అనారోగ్య సమస్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల నిరుపేదలకు ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు.ఈ శిబిరంలో దాదాపు 550 మందికి షుగర్, బీపీ, ఈసీజీ, 2డీ ఎకో మరియు థైరాయిడ్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి, హాస్పిటల్ డైరెక్టర్ యెన్నం అంజన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఎముకల డాక్టర్ వెంకటేష్, జనరల్ సర్జన్ డాక్టర్ శ్రీనివాసులు,జనరల్ మెడిసిన్ దినేష్ కుమార్, స్త్రీల ప్రతేక వైద్యురాలు శ్రీవాస్తవి, డీఎంఓ అభిషేక్, జనరల్ మేనేజర్ కె రవి కుమార్, ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్,వార్డు మెంబర్స్, నాయకులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, గుద్దటి కిష్టల్, మారేపల్లి శ్రీనివాస్, మసిగుండ్ల వెంకటేష్, మట్ట భరత్ గౌడ్, జంగిలి ఆనంద్ రాజ్, గోరటి భరత్, సమీర్, శేఖర్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**కోహీర్ జులై 26 (వుదయం ప్రతినిధి )**



సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో దారుణ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.సజ్జాపూర్ గ్రామానికి చెందిన నవీన్ యాదవ్.(పాల నర్సిములు కుమారుడు )అనే యువకుడు మృతి చెందాడు.

రాత్రి వేళ సజ్జాపూర్ నుండి పీచెరగడి వైపు బైక్‌పై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.కాజా మీయా పొలం వద్ద ఉన్న మూలమలుపు వద్ద అకస్మాత్తుగా అడవి పందులు అడ్డువచ్చాయి.

పందులను తప్పించబోయి బైక్ అదుపు తప్పి.కిందపడటంతో నవీన్ యాదవ్‌కు తలకు బలమైన గాయాలయ్యాయి.

గాయం తీవ్రత ఎక్కువ కావడంతో నవీన్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోఇ నట్టు సమాచారం నవీన్ ఆకస్మిక మరణంతో సజ్జాపూర్ గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.కంటికి రెప్పలా చూసుకున్న కుమారుడు లేకపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.గ్రామంలో మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తమవుతోంది.రాత్రి వేళల్లో మూలమలుపుల వద్ద అడవి జంతువుల సంచారంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ విషాద ఘటనతో సజ్జాపూర్ ప్రాంతంలో తీవ్ర శోకసంద్రం నెలకొంది.



## పేటలో వెంకటేశ్వర స్వామి జాతర

**నారాయణపేట టౌన్, జూలై 26(వుదయం ప్రతినిధి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని బహార్ పేట లో ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆదివారం ద్వాదశి నీ పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.స్వామివారికి అభిషేకం,ప్రత్యేక అలంకరణ చేసి పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.జాతర ఉత్సవాల్లో భక్తులు అశేష సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారిని బిజెపి జిల్లా అధ్య క్షుడు సత్య యాదవ్, కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయ వాది నందు నామాజీ, మున్సిపల్ కౌన్సిలర్లు అపిరెడ్డి పల్లి రాము, కే.ప్రభాకర్,మాజీ కౌన్సిలర్ గోపాల్ యాదవ్, నాయకులు వడ్డే దత్తు, శ్రీనివాస్ తదితరులుఉన్నారు.వారిని ఆల య కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు.

## తాండూర్ ఎక్సైజ్ స్టేషన్‌లో నేడు ద్విచక్ర వాహనాల బహిరంగ వేలం

**తాండూర్ జులై 26 వుదయం ప్రతినిధి :-**




తాండూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలకు సోమవారం (27072026) మధ్యాహ్నం 3:00 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ ఇన్‌చార్జ్ సీఐ రాణి ఒక ప్రకటనలో తెలిపారు.తాండూర్ ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలో జరిగే ఈ వేలం పాటలో రెండు ద్విచక్ర వాహనాలను ఉంచనున్నట్లు పేర్కొన్నారు.వేలంలో ఉంచే వాహనాల వివరాలు:

టీవీఎస్ స్టార్ సిటీ బైక్,ప్యాషన్ ప్లస్ బైక్ ఆసక్తి ఉన్న ప్రజలు, కొనుగోలుదారులు పెద్ద ఎత్తున వేలం పాటలో పాల్గొని నిబంధనల ప్రకారం వాహనాలను సొంతం చేసుకోవాలని తాండూరు ప్రజలకు ఒక ప్రక్కనచేశారు.

# నేటి ద్వాదశి ప్రాముఖ్యత

- **శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్.....**
- **పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్....**

మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైన ఆలయంగా ప్రసిద్ధి పొందుతున్న శ్రీ గురు పీఠం లో కొలువుదీరిన . త్రిమూర్తుల అవతారం దత్తాత్రేయ మహాస్వామి. శిరిడి సాయిబాబా దేవతామూర్తులతోపాటు. పంచవటిని ఏర్పాటు చేయడం. శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్ కే సాధ్యమని భక్తులు వివరించగా. నేడు శ్రీ గురు పీఠంలో దత్తాత్రేయ మహా స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ పెద్దగోని జిల్లాల శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ నేటి రోజు చాలా పవిత్రమని .వాసుదేవ ద్వాదశి ప్రధానంగా కృష్ణుడికి రోజు సంబంధించినది. తొలి ఏకాదశి తర్వాతరోజు జరుపుకోవాలి కానీ, ఏకాదశి మిగులు రోజు జరుపుకోవటం మూలాన ఎక్కువసార్లు వాసుదేవ ద్వాదశి, తొలి ఏకాదశి ఒకే రోజు వస్తాయి. చాతుర్మాస్య వ్రతం తొలి ఏకాదశి నుండి ప్రారంభించాలని మిగిలిన పురాణాలు చెబుతుండగా, వాసుదేవ ద్వాదశి నుండి ప్రారంభించాలని స్మృతి కౌస్తుభం చెబుతుంది.ఏకాదశి రోజు శ్రీకృష్ణుని సోదరి అయిన సుభద్ర వ్రతం మొదలుపెట్టక పోవటంతో, ద్వాదశి రోజు ఆమెకు కృష్ణుడు(వాసుదేవుడు) గోపద్మ వ్రతాన్ని ఉపదేశించి ఐదు సంవత్సరాల వ్రతాన్ని ఒకేసారి పూర్తి చేయించాడని ఒక కథనం ఉంది. దాని ప్రకారమే ఈ రోజు వాసుదేవ ద్వాదశిగా ప్రసిద్ధి చెందిందని భావిస్తారు.వాసుదేవ ద్వాదశి రోజు ప్రత్యేకంగా ఆచరించవలసిన విధానాల గురించి పురాణాలలో ఎక్కడా ప్రత్యేకంగా చెప్పబడలేదు. ఈ రోజు ప్రత్యేకంగా ఉపవాసము చేయవలసిన అవసరము లేదు. ఏకాదశి, గోపద్మ, చాతుర్మాస్య వ్రతాలు చేసేవారు ఆయా వ్రత నియమాల ప్రకారం మసలుకోవాలి. వాసుదేవ ద్వాదశి అని ప్రత్యేకంగా పేర్కొంటున్నాం కాబట్టి విష్ణు సహస్ర నామం పఠించటం, గోపద్మ వ్రత కథను చదవటం లాంటివి శ్రేయస్కరం అని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు. వివిధ దూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పేటలో నిర్మాణాల జోరు... నిబంధనలు గాలికొదిలేశారా..?

- **ప్రభుత్వ భూముల నుంచి దేవాదయ భూముల వరకు**
- **సమగ్ర పరిశీలనకు సమయం ఆసన్నమైందా..?**

**నారాయణపేట, జూలై 26 (వుదయం ప్రతినిధి):**

నారాయణపేట జిల్లా కేంద్రంతో పాటు పలు ప్రాంతాల్లో నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయి. అయితే ఈ నిర్మాణాలన్నీ చట్టబద్ధమైన అనుమతులతోనే జరుగుతున్నాయా? సంబంధిత శాఖల పరిశీలన, పర్యవేక్షణ సక్రమంగా జరుగుతోందా? అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారుతున్నాయి.

కొన్ని ప్రాంతాల్లో నిర్మాణాల వేగం చూస్తుంటే, భూ యాజమాన్యం, అనుమతులు, రెవెన్యూ రికార్డులు, మున్సిపల్ నిబంధనల అమలుపై సమగ్ర పరిశీలన అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ భూములు, అసైన్మెంట్ భూములు, దేవాదాయ శాఖ భూముల విషయంలో పూర్తి పారదర్శకత ఉండాలని కోరుతున్నారు. చట్టబద్ధంగా అన్నీ ఉంటే ప్రజలకు వివరాలు వెల్లడించడంలో ఇబ్బంది ఏమిటి? ఒకవేళ ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘనలు జరిగితే, వాటిపై చర్యలు తీసుకోవడంలో ఆలస్యం ఎందుకు? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ప్రజా ఆస్తుల రక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు... ప్రజల బాధ్యత కూడా. అనుమానాస్పద అంశాలు కనిపిస్తే సంబంధిత శాఖలకు సమాచారం అందించడం, అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టడం ద్వారా మాత్రమే ప్రజల విశ్వాసం నిలుస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.అభివృద్ధి పేరుతో నిబంధనలు పక్కన పెడితే నష్టం ప్రభుత్వానికే కాదు... ప్రజలకూ. అందుకే ప్రతి నిర్మాణం చట్టబద్ధమేనా? ప్రతి భూ లావాదేవీ పారదర్శకమేనా? అన్న అంశాలపై సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.



## పాపాల మున్సిపాలిటీ.. ప్రాణాల మీదకి కుంటవీధి!

- **34వ వార్డులో పారిశుద్ధ్యం సమాధి.. కమిషనర్ నిద్రమత్తు దిగేదెప్పుడు?**
- **నెలలు గడిచినా నాలాల పూడికతీత శూన్యం.. ఎక్కడికక్కడ బ్లాక్, నరకం చూపుతున్న గబ్బు వాసన!**
- **బడులు, గుడుల పక్కనే కుళ్లుతున్న మురుగు.. డెంగీ, మలేరియా మృత్యుఘంటికలు!**
- **"జోళ్లు అరిగేలా పన్నులు గుంజుడే తప్ప.. పసిపిల్లల ప్రాణాలు పోతుంటే చూస్తారా?" : మండిపడుతున్న జనం**

**గద్వాల, జూలై 26 (వుదయం బ్యూరో):**

మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం పరాకాష్ఠకు చేరింది. ప్రజాక్షేమాన్ని గాలికి వదిలేసి,పన్నుల వసూళ్లలోరాబంధుల్లా వ్యవహరిస్తున్న పాలకుల ముసుగులు పారిశుద్ధ్య లోపంతో విప్పదీతవుతున్నాయి! జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని 34వ వార్డు కుంటవీధి నేడు రోగాల కాసారంగా మారింది. అధికారులు, పారిశుద్ధ్య యంత్రాంగం వహించిన తీవ్ర నిర్లక్ష్యం కారణంగా చిన్నారులు, భక్తులు, స్థానికులు భయం భయంగా కాలం వెళ్లదీస్తున్నారు.

**నెలలు గడిచినా నాలాల క్లీనింగ్ సున్నా.. ఎక్కడికక్కడ బ్లాక్!**

వార్డులోని నాలాలను (మురుగు కాల్వలను) శుభ్రం చేసి నెలలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. నాలాలు నిండిపోయి, ప్రవాహం ముందుకు సాగక పూర్తి స్థాయిలో బ్లాక్ అయిపోయాయి. నీరు ఎక్కడికక్కడ నిల్వ ఉండిపోయి భరించలేని గబ్బు వాసన వెదజల్లుతోంది. రోడ్డుపై నడిచే బాటసారులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన దౌర్భాగ్య పరిస్థితి దాపురించింది. కుళ్ళిపోతున్న మురుగు నీటితో వార్డు అంతటా విషపూరిత వాతావరణం నెలకొంది.

**బడులు, గుడుల పక్కనే కంపు.. పసిపిల్లల ప్రాణాలతో చెలగాటం!**

ఈ భయంకరమైన పెద్ద మురికి కాలువకు కేవలం రెండడుగుల దూరంలోనే దేవాలయం లాంటి రెండు ప్రైవేటు పాఠశాలలు, నిత్యం చిన్న పిల్లలతో కళకళలాడే రెండు అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. అలాగే ప్రజా అవసరాల కోసం వచ్చే రేషన్ షాపు, రోజూ భక్తులు వచ్చి పూజలు చేసే పవిత్ర శివాలయం కూడా ఈ మురుగు కూపానికి ఆనుకునే ఉన్నాయి.పాఠశాలలకు, అంగన్వాడీలకు వెళ్లే పసిపిల్లలు ఈ దుర్వాసనను భరిస్తూ, దోమల మధ్యే గడపాల్సిన దుస్థితి ఏర్పడింది. రేషన్ షాపు, శివాలయానికి వచ్చే భక్తులు ఈ కంపు కొట్టే మురుగు నీటి మధ్యే రాకపోకలు సాగిస్తున్నారు. వర్షపు నీటిలో చెత్త కుళ్లిపోయి దోమలకు ఉత్పత్తి కేంద్రాలుగా మారడంతో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రాణాంతక విష జ్వరాలు ప్రబలే ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి.

పన్నులు దండుకోవడంలో ఉన్న శ్రద్ధ.. ప్రాణాలు కాపాడటంలో ఏదీ?

ఇంటి పన్ను, నీటి పన్ను అని వచ్చి ముక్కుపిండి వసూలు చేసే మున్సిపల్ సిబ్బందికి.. నెలల తరబడి బ్లాక్ అయిన నాలాలు, పసిపిల్లలు చదివే బడులు, గుడి పక్కన పేరుకుపోయిన ఈ కుళ్లు కనిపించడం లేదా?" అని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి, ఫాగింగ్ చేయడానికి కూడా చేతులు రాని మున్సిపల్ యంత్రాంగం, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని వార్డు నివాసితులు మండిపడుతున్నారు.

**ఇకనైనా కన్ను తెరవండి.. లేదంటే ముట్టడే!**

ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ కుంభకర్ణ నిద్ర వీడి వెంటనే క్షేత్రస్థాయికి రావాలి. 34వ వార్డులో జామ్ అయిన నాలాల పూడికతీత పనులను తక్షణమే చేపట్టి, పేరుకుపోయిన చెత్తను యంత్రాల ద్వారా తరలించాలి. క్రిమి సంహారకాలు చల్లి, ఫాగింగ్ ముమ్మరం చేయకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని కుంటవీధి ప్రజలు హెచ్చరిస్తున్నారు.



## కదిలిన 'ధూప దీప' సైన్యం!

- **సమరానికి అర్చకుల ఐక్యత.. ఊరూరా సంఘ బలోపేతం**
- **అర్చకుల సంక్షేమానికి 'పాచిక'.. రైతు శ్రేయస్సే ధ్యేయంగా వరుణ యాగాలు**

**మల్దకల్ జూలై 26 (వుదయం బ్యూరో)**

అర్చకుల సముచిత గౌరవం, హక్కుల రక్షణ కోసం ధూప దీప నైవేద్య అర్చక లోకం ఐక్యపోరాటానికి నడుంకట్టింది. మల్దకల్ మండలం మేకల సోంపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం జరిగిన సమీక్షా సమావేశంలో అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రవర్తి చార్యులు అర్చక సమాజానికి దిశానిర్దేశం చేశారు. గ్రామ గ్రామాన సభ్యత్వ నమోదును విస్తృతం చేసి, సంఘాన్ని పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. హెల్త్ కార్డులు, గృహ వసతి సాధనకు ప్రభుత్వంపై సమరభేరి మోగిస్తామని హెచ్చరించారు. ఆధ్యాత్మిక కేంద్రాలు సామాజిక శ్రేయస్సుకు మార్గదర్శకంగా నిలవాలని, అన్నదాతల కోసం జిల్లావ్యాప్తంగా వరుణ యాగాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రతినిధులు నరేష్ జోషి, భద్రయ్య, శేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.



## నల్లకుంట శివాలయ ప్రారంభోత్సవానికి తనికెళ్ల భరణి

- **హైదరాబాద్‌లో ప్రత్యేక ఆహ్వానం... 19 నుంచి 23లోపు తప్పనిసరిగా వస్తానన్న ప్రముఖ సినీ నటుడు**

**గద్వాల జూలై 26 (వుదయం బ్యూరో)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంట శివాలయ ప్రారంభోత్సవ మహోత్సవానికి ప్రముఖ సినీ నటుడు, రచయిత తనికెళ్ల భరణి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ మేరకు నల్లకుంట శివాలయ కమిటీ సభ్యులు హైదరాబాద్‌కు వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆహ్వానాన్ని ఆత్మీయంగా స్వీకరించిన తనికెళ్ల భరణి, ఈ నెల 19, 20, 21, 22 లేదా 23 తేదీల్లో ఏదో ఒక రోజున తప్పనిసరిగా గద్వాలకు వచ్చి నల్లకుంట శివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటానని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఆలయ నిర్మాణం పూర్తి కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆయన, శివాలయ ప్రారంభోత్సవం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరగాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ ఆహ్వాన కార్యక్రమంలో నల్లకుంట శివాలయ కమిటీ చైర్మన్ పులిపాటి వెంకటేష్, ఉపాధ్యక్షులు గుమ్మడం గోపాల్, వెంకట్ రాములు (టీచర్), కోశాధికారి శాసనూరు నాగరాజు, కమిటీ సభ్యుడు శెట్టి సోనీ వెంకటేష్ పాల్గొన్నారు. శివాలయ ప్రారంభోత్సవాన్నివైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శివాలయ కమిటీ సభ్యులు కోరారు.



## ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష సమావేశం

- **బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు**

**మెదక్ జిల్లా వుదయం**



నిజాంపేట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి సమీక్ష సమావేశాన్ని మండల కన్వీనర్ పప్పుల సిద్ధరామరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు హాజరయ్యారు. మండలంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ 95% వరకు పూర్తయిందని ఆగస్టు మూడు లోపు ఈ ప్రక్రియ మొత్తం పూర్తవుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 60 ఏళ్ల కాంగ్రెస్ పరిపాలన పది పన్నెండు ఏళ్ల బిజెపి పరిపాలనలో భారతదేశం ఎంత సుభిక్షంగా ఉందో దేశ ప్రజలే గమనిస్తున్నారని. బిజెపి చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు కుట్ర పన్నారని ఆరోపించారు. నీట్ పరీక్ష విషయంలో బిజెపి ప్రభుత్వం పై బురదజల్లే విధంగా కాంగ్రెస్, బిఆర్ఎస్,కమ్యూనిస్టు, కాక్రోచ్, పార్టీలు ఏకమై విద్యార్థులను తప్పుదోవ పట్టించారని మండిపడ్డారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్ని పేపర్ లీకులు కాలేవని ఆయన ప్రశ్నించారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో 27 మంది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడితే కెసిఆర్ ప్రభుత్వం హరీష్ రావు,కేటీఆర్ పద్మ, దేవేందర్ రెడ్డి,లు ఏం చేశారని మండిపడ్డారు. ప్రతిపక్ష నాయకుల్లారా ఖబర్దార్ బిజెపి పార్టీని అంటే ఊరుకునేది లేదని విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ముందుకొచ్చి విద్యార్థుల భవిష్యత్తులను ఆలోచించి దేశంలో అల్లర్లు సృష్టించే అవకాశం ఉందని నేపథ్యంలో స్వచ్ఛందంగా పదవికి రాజీనామా చేయడం జరిగిందని. దానికి భారతీయ జనతా పార్టీ అంతా కట్టుబడి ఉన్నామని తెలిపారు. భారతదేశాన్ని అగ్రగామి దేశంగా తీర్చిదిద్దడమే నరేంద్ర మోడీ ఆశయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చల్మేటి నరేందర్, నందిగామ సర్పంచ్ ఆకులస్వప్న రమేష్,రాంపూర్ సర్పంచ్ పొన్నబోయిన ప్రవీణ్,జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి,రాంపూర్ వార్డు మెంబర్ రుద్రారం సతీష్ గౌడ్, బీజేవైఎం నిజాంపేట్ మండల ఇన్చార్జ్ బోయిని ప్రణయ్ కుమార్,మేకల రమేష్, అంజయ్య, రోషన్,పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్

**కోహీర్, జులై 26 (వుదయం ప్రతినిధి):**



కోహీర్ మండలం లోని పైడిగుమ్మల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కనీస విద్యుత్ దీపాలు లేకపోవడంపై గ్రామస్థులు, ఎర్రని మోజెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు . విగ్రహం వద్ద లైట్లు లేకపోవడంతో ఆ ప్రాంతమంతా అంధకారంగా మారిందని, ఇటువంటి ముఖ్యమైన ప్రదేశంలో వెలుతురు లేకపోవడం అధికారుల తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు మండిపడుతున్నారు. ఇటీవల కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విషయమై విజయోస్తవ సంబరాలు జరుపుకునేందుకు అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించేందుకు వెళ్లిన సమయంలో తీవ్ర చీకటి అలముకుని ఉండటంతో కార్యక్రమానికి ఇబ్బంది ఏర్పడిందని తెలిపారు. ఈ విషయమై గ్రామ సర్పంచ్ మరియు సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, గ్రామంలో నిలిచిపోయిన వీధిలైట్లతో పాటు అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ వెలుగునిచ్చే విద్యుత్ లైట్లను అమర్చాలని డిమాండ్ చేశారు.



## ఢిల్లీలో విద్యార్థులపై పోలీసుల దాడిని ఖండించిన జర్నలిస్టు సంఘాలు

**ఢిల్లీ**

ఢిల్లీలోని జంతర్ మంతర్, పార్లమెంట్ వద్ద ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు అమానుషంగా, విచక్షణా రహితంగా దాడికి గురి అయిన విద్యార్థులు పరమషించరు మహబూబ్ నగరం నుంచి టి డబ్ల్యూ జెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి మొలకల పల్లి గోపాల్, ఐ ఎఫ్ డబ్ల్యూజె జాతీయ కమిటీ సభ్యులు ఎండి మోయజ్ . శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఉందని, హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యం సరికాదని టి డబ్ల్యూ జెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. విద్యార్థులకు దేశ వ్యాప్తంగా మీడియా ఎల్లప్పుడూ అం

## ధర్మేంద్ర రాజీనామా విద్యార్థుల విజయమే

- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్మామిడి నవీన్ గుప్తా.....**

**వుదయం న్యూస్, శివ్వంపేట జులై 26:**



మెదక్, జిల్లా శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా. విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర రాజీనామా చేయడం విద్యార్థుల విజయమే నని పులిమామిడి నవీన్ గుప్తా అన్నారు. వారు (విద్యార్థులు) తలుచుకుంటే ఏదైనా సాధ్యమేనని పేర్కొంటూ. నీట్ పేపర్ /లీకు లకు బాధ్యత వహిస్తూ.. మంత్రి రిజైన్ చేయాల్సిందేనని పట్టుబట్టారని, దానికి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం కూడా పూర్తి మద్దతు ఇవ్వడంతో ఎన్ని అడ్డంకులు ఎదురైనా అనుకున్నది సాధించారని ప్రశంసించారు. విద్యార్థులు తలుచుకుంటే ఏ ప్రభుత్వమైనా దిగిరావాల్సిందేనని మరోసారి నిరూపించారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈకె. వై.సి.గడువు ఈ నెల 31వరకే

**కోహీర్ జులై 26 (వుదయం ప్రతినిధి )**

తెలంగాణ పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో క్యూఆర్ (QR) కోడ్‌తో కూడిన కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు వేగవంతమయ్యాయి.

ఈ నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పొందాలంటే లబ్ధిదారులు తప్పనిసరిగా తమ ఈకె వై సి.ప్రక్రియను పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది.ఈ కె.వై.సి.విజయవంతంగా పూర్తయిన వారికి మాత్రమే ఈ కార్డులను అందించాలని అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు.

రేషన్ కార్డులోని లబ్ధిదారుల వివరాలను ధృవీకరించడానికి మరియు బోగస్ కార్డులను ఏరివేసేందుకు ఈ ప్రక్రియ దోహదపడుతుంది. ఈకె. వై. సి.ప్రక్రియను ముగించడానికి ప్రభుత్వం ఈ నెల 31వ తేదీ వరకు మాత్రమే గడువు విధించింది.దీనికోసం ప్రజలు తమ సొంత గ్రామానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం ప్రత్యేక వెసులుబాటు కల్పించింది.ప్రస్తుతం ఉన్న ప్రదేశంలోనే సమీపంలోని ఏ రేషన్ షాపులోనైనా ఉచితంగా ఈ కె.వై.సి.పూర్తి చేసుకోవచ్చు.గడువు తేది ముగిసేవరకు ఆగకుండా లబ్ధిదారులందరూ వెంటనే ఈ ప్రక్రియను ముగించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చదువుల రుద్దుడు... ప్రాణాల మీదికి రుద్దుడు!

- **సెలవు రోజునా బడి జైలు... బాల్యంపై ప్రైవేటు రాబందుల విరుచుకుపాటు!**
- **ఉదయం 7 నుంచి రాత్రి 7 వరకు నరకం... ఆదివారమూ వదలని వైనం**
- **అయిజలో ప్రైవేటు స్కూళ్లను బట్టబయలు చేసిన పీడీఎస్‌యూ... విద్యార్థులకు విముక్తి!**

**అయిజ, జూలై 26 (వుదయం కరస్పాండెంట్):**

ర్యాంకుల పిచ్చి... కాసుల కక్కుర్తి! ప్రైవేటు విద్యా వ్యాపారుల కళ్లకు పైసల పొరలు కమ్మేశాయి! చిన్నారుల శారీరక, మానసిక వికాసాన్ని నిలువునా బలిపీఠం ఎక్కిస్తూ, విద్యా చట్టాలను నడిరోడ్డుపై పాతిపెడుతున్నారు. వారానికి ఒక్కరోజైనా ప్రశాంతంగా సేదతీరే ప్రాథమిక హక్కును పసిపిల్లల నుంచి దోచుకుంటూ... ఆదివారాన్ని కూడా చదువుల జైలుగా మార్చేస్తున్న ఘోరం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో వికృత రూపం దాల్చింది.

**.పీడీఎస్‌యూ మెరుపు దాడి... గుట్టురట్టు!**

అయిజ మండల కేంద్రంలోని ఠాగూర్, బ్రైట్ స్టార్, వి.ఆర్. ప్రైవేటు పాఠశాలల్లో ఆదివారం నిబంధనలకు విరుద్ధంగా, గుట్టుచప్పుడు కాకుండా తరగతులు నడుపుతున్నారన్న పక్కా సమాచారంతో పీడీఎస్‌యూ (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం) నాయకులు మెరుపు దాడి చేశారు. క్లాస్‌రూముల్లో తీవ్ర మానసిక ఒత్తిడితో, దిగాలుగా కూర్చున్న విద్యార్థులను చూసి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ర్యాంకుల పేరిట పసిపాపల ప్రాణాలతో, మానసికారోగ్యంతో వ్యాపారం చేస్తారా? వారానికి ఒకరోజు విశ్రాంతి అనేది చట్టబద్ధమైన హక్కు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తే ప్రైవేటు విద్యా సంస్థల గేట్లకు తాళాలేసి చూపిస్తాం." — హాలింపాష, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు, జోగులాంబ గద్వాల అధికారులు నిద్రమత్తులోనే... మామూళ్ల మత్తులో ఉన్నారా?



ప్రైవేటు పాఠశాలల మామూళ్లకు అలవాటుపడే అధికారులు తనిఖీలను గాలికి వదిలేశారని ధ్వజమెత్తింది. తక్షణమే ఆ పాఠశాలల గుర్తింపును రద్దు చేయకపోతే, జిల్లా వ్యాప్తంగా విద్యాశాఖ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించింది. ఈ నిరసన, తనిఖీ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు మునిస్వామి, యునుస్, పవన్, జైశ్వంత్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# గ్రేటర్ హైదరాబాద్



## ఎల్ఐజీ కాలనీ అభివృద్ధికి బీఆర్ఎస్ కృషి




**స్వర్ణోత్సవాల్లో ఆదర్శ్ రెడ్డి..**

**రామచంద్రాపురం, జూలై 26(వు దయం )**

భారతి నగర్ డివిజన్‌లోని ఎల్ఐజీ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం నిర్వహించిన స్వర్ణోత్సవ వేడుకల్లో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐజీ కాలనీ ప్రజలు ఎప్పుడూ బీఆర్ఎస్‌కు అండగా నిలిచారని, వారి సహకారంతోనే కాలనీలో విస్తృత అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు రూ.12 కోట్లతో బీటీ, సీసీ రహదారులు, బస్తీ దవాఖానా, వార్డు కార్యాలయం, సీనియర్ సిటిజన్ సెంటర్, పార్కుల ఆధునీకరణ, ఓపెన్ జిమ్‌లు, చిన్నారుల ఆట పరికరాలు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీటి సరఫరా, అండర్ డ్రైనేజీ సమస్యల పరిష్కారం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినట్లు పేర్కొన్నారు. బీహెచ్ఈఎల్‌కు చెందిన ఆర్థికంగా వెనుకబడిన సుమారు 70 మంది రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. అంతకుముందు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కమ్యూనిటీ హాల్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఎల్ఐజీ కాలనీ సొసైటీకి సేవలందించిన మాజీ డైరెక్టర్లు, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, సొసైటీ అధ్యక్షుడు యాదగిరి రెడ్డి, డైరెక్టర్లు, కాలనీవాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధుల్లో కార్మికుడి మృతి.. యాజమాన్యంపై నిర్లక్ష్య ఆరోపణలు



**మృతదేహంతో పరిశ్రమ ఎదుట కుటుంబ సభ్యుల ఆందోళన**

**గుమ్మడిదల, జూలై 26 ( వుదయం):**

బొంతపల్లి పారిశ్రామికవాడలోని జీఎస్‌బీ పరిశ్రమలో పనిచేస్తున్న రాజు ప్రసాద్ (58) అనే కార్మికుడు విధులు నిర్వహిస్తుండగా అస్వస్థతకు గురై మృతిచెందాడు. ఆదివారం విధుల్లో ఉండగానే ఒక్కసారిగా కుప్పకూలడంతో పరిశ్రమ సిబ్బంది ఆయనను సమీప ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ఈ ఘటనతో రాజు ప్రసాద్ కుటుంబ సభ్యులు, బంధువులు పరిశ్రమకు చేరుకుని ఆందోళనకు దిగారు. పని ప్రదేశంలోని పరిస్థితులు, యాజమాన్య నిర్లక్ష్యమే ఆయన మృతికి కారణమని ఆరోపిస్తూ మృతదేహంతో పరిశ్రమ ప్రధాన గేటు ఎదుట నిరసన చేపట్టారు. ఘటనపై సమగ్ర విచారణ నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల నాయకులు, స్థానికులు ఆందోళనకు మద్దతు తెలుపుతూ పరిశ్రమల్లో కార్మికుల భద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు

## భువనగిరిలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**యదాద్రి భువనగిరి**

భువనగిరి పట్టణంలోని మీనా నగర్‌లో ఆషాఢ మాసం సందర్భంగా కుమ్మరి కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు శ్రీ ఉట్కూరి అశోక్ గౌడ్ పాల్గొన్నారు.ప్రతి సంవత్సరం సంప్రదాయంగా నిర్వహిస్తున్న బోనాల ఉత్సవాల్లో భాగంగా పోచమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీ ఉట్కూరి అశోక్ గౌడ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మ తల్లిని ప్రార్థించారు.ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక భారతీయ జనతా పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ బండారు స్వర్ణలత గారు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా గారు, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం గారు స్థానిక నాయకులు కొలిచెలిమ మల్లిఖార్జున్, తాడూరి రాజ్ కుమార్ గారు రాకేష్ గారు మరికొండ కృష్ణ తాడూరి బాలశంకర్ తాడూరి కిరణ్ తాడూరు రాకేష్ తాడూరి మధుబాబు తాడూరి కళ్యాణ్ మరికొండ నరసింహ తాడూరి హరి చిన్నగారి మహేష్ మరికొండ జాంగిర్ జరిపోతుల భరత్ తాడూరు శ్రీనివాస్ మణి తేజ తాడూరి తాడూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల గొప్ప సేవా గుణం

**.సీడ్ , క్లబ్ ఆయినా ఆధ్వర్యంలో జంతు సంక్షేమానికి అండగా యువత.. ప్రేమ, కరుణ, సామాజిక బాధ్యతకు నిదర్శనం**

**శంకర్‌పల్లి జూలై 26(వుదయం)**



ఐబీఎస్ హైదరాబాద్‌కు చెందిన సెంటర్ ఫర్ ఉమెన్ డెవలప్‌మెంట్ (సీడ్ ) మరియు క్లబ్ ఆయినా సంయుక్త ఆధ్వర్యంలో, టీమ్ న్యూస్‌వైర్, ఇఫహే బ్లూస్ , క్లబ్ నజారియా సహకారంతో దుండిగల్ బౌరంపేట్‌లోని బ్రీత్ అనిమల్ షెల్టర్లో ఆదివారం హృదయాన్ని హత్తుకునే సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి వాలంటీర్లు నిరాశ్రయ, గాయపడిన, రక్షించబడిన మూగజీవులకు ఆహారం అందించి, వాటితో సమయం గడుపుతూ ప్రేమ, కరుణ, సేవాభావాన్ని చాటిచెప్పారు. జంతు సంక్షేమంపై సమాజంలో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.షెల్టర్‌లో గాయపడిన, విడిచిపెట్టబడిన జంతువులను ఎలా రక్షించి వైద్య చికిత్స అందిస్తున్నారో, పునరావాసం కల్పిస్తూ ప్రేమతో సంరక్షిస్తున్నారో విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రతి జంతువు వెనుక ఉన్న జీవిత కథలను తెలుసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. జంతువుల ఆరోగ్యం, పోషకాహారం, సంరక్షణ కోసం అవసరమైన నిరంతర కృషిని షెల్టర్ సిబ్బంది విద్యార్థులకు వివరించారు. ఈ సందర్శన విద్యార్థులకు సేవాభావంతో పాటు మానవత్వం, సామాజిక బాధ్యత వంటి విలువలను మరింతగా అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పించింది.

విద్యార్థులు జంతువులకు ఆహారం అందించడం, వాటితో ఆప్యాయంగా గడపడం, వాటితో ఆడుకోవడం, అలాగే షెల్టర్ నిర్వహణలో సిబ్బందికి సహకరించడం ద్వారా ప్రత్యేక అనుభూతిని పొందారు. చిన్న చిన్న దయా కార్యాలు కూడా మూగజీవుల జీవితాల్లో ఎంతటి మార్పును తీసుకురాగలవో ఈ కార్యక్రమం ద్వారా అందరికీ స్పష్టమైంది. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థిలో జంతువుల పట్ల ప్రేమ, సానుభూతి, బాధ్యతాభావం మరింత పెరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా షెల్టర్ నిర్వాహకులు బాధ్యతాయుతమైన పెంపుడు జంతువుల సంరక్షణ, జంతు సంక్షేమం, అలాగే కొనుగోలు చేయడం కన్నా రక్షించబడిన జంతువులను దత్తత తీసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు.ఈ సందేశాలు విద్యార్థులను జంతు హక్కుల పరిరక్షకులుగా, సమాజంలో అవగాహన కల్పించే బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ప్రేరణగా నిలిచాయి. ఈ సేవా కార్యక్రమం ద్వారా జట్టుగా పనిచేయడం, పరస్పర సహకారం, నాయకత్వ లక్షణాలు, మానవీయ విలువలు మరింత బలోపేతమయ్యాయని నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమ సమన్వయ బాధ్యతలను శరణ్య (ఎక్స్‌టర్నల్ స్పాక్ - క్లబ్ అయినా ), వినీత (సీడ్ స్పాక్ ), కీర్తి (సీడ్ & డిజిటల్ పోసి ), యద్నేశ్ (డిజిటల్ పోసి ), దిశ (క్రియేటివ్స్ పోసి ), కబీర్ (PR & స్పాన్సర్షిప్ పోసి - క్లబ్ అయినా ), టీమ్ న్యూస్‌వైర్‌కు చెందిన అక్షణ్, సుష్మ, అలాగే ఇఫహే బ్లూస్ కు చెందిన స్నేహ సమర్థవంతంగా నిర్వహించారు. వీరితో పాటు సీడ్ , క్లబ్ ఆయినా, టీమ్ న్యూస్‌వైర్, ఇఫహే బ్లూస్ జూనియర్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సమాజానికి మాత్రమే కాకుండా మాటలేని మూగజీవుల జీవితాల్లో కూడా ప్రేమ, కరుణ, సేవాభావం ఎంతటి మార్పును తీసుకురాగలవో ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది.

## ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

**జూలై 31న రాష్ట్రవ్యాప్తంగా తరగతుల బహిష్కరణ – కలెక్టరేట్లు, ఆర్డీఓ, ఎంఆర్ఓ కార్యాలయాల ముట్టడికి పిలుపు పేద విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది : ఎంపీ ఆర్. కృష్ణయ్య**

**ముషీరాబాద్, జూలై 26(వుదయం)**



రాష్ట్రంలో సుమారు 14 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన రూ.8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అలాగే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని పాత విధానంలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31న రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు తరగతులను బహిష్కరించి అన్ని జిల్లాల కలెక్టరేట్లు, ఆర్డీఓ, ఎంఆర్ఓ కార్యాలయాల వరకు భారీ ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ప్రకటించారు.ఆయన మాట్లాడుతూ... ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు బడ్జెట్ కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వం పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని వ్యవహరిస్తోందని ఆరోపించారు.23 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తామని ప్రకటించడం, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్న గురుకుల విద్యా వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నాలు చేయడం రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యతిరేక వైఖరికి నిదర్శనమని అన్నారు. గత ముఖ్యమంత్రులు విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తే, ప్రస్తుత ప్రభుత్వం మాత్రం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, విద్యావేత్తలు, బీసీ సంఘాలు, ప్రజాసంఘాలతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రీయింబర్స్‌మెంట్‌కు బడ్జెట్ లేదని చెప్పడం బాధ్యతారాహిత్యం" అని ఆర్. కృష్ణయ్య విమర్శించారు. ప్రభుత్వం కేటాయించకపోవడంతో రూ.8 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయని, ఫలితంగా కళాశాలలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుని సుమారు 200 కళాశాలలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నంబర్9 ద్వారా విద్యార్థుల ఖాతాల్లో ఫీజులు జమ చేసి, ఎనిమిది రోజుల్లో కళాశాలకు చెల్లించకపోతే జైలుకు పంపిస్తామని హెచ్చరించడం అత్యంత అమానుషమని ఆర్. కృష్ణయ్య తీవ్రంగా ఖండించారు. విద్యార్థులపై రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించడం తుగ్లక్ పాలనను గుర్తు చేసే చర్య అని వ్యాఖ్యానించారు. ఈ ప్రయోగాలను వెంటనే విరమించి పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.గత మూడు సంవత్సరాలుగా ఫీజు బకాయిల చెల్లింపుల కోసం తరగతుల బహిష్కరణలు, కళాశాలల బంద్‌లు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని, విద్యార్థుల ఉద్యమాన్ని తక్కువ అంచనా వేయొద్దని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల శక్తి ఏమిటో అందరూ చూశారని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, రాష్ట్ర బీసీ యువజన సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, రాష్ట్ర బీసీ కులాల వేదిక అధ్యక్షుడు జి. అనంతయ్య, రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు రాజేందర్, రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్ పర్లగోర్ల మోడీ రాందేవ్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఓలు, సహాయ శిక్షణాధికారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**రాష్ట్ర స్థాయి సమావేశంలో ప్రభుత్వానికి ఏకగ్రీవ విజ్ఞప్తి – "తేజస్తు" ఉద్యోగుల సంఘం ఆవిర్భావం**

**ముషీరాబాద్, జూలై 26( వుదయం)**

రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాల ఏటీఓలు, సహాయ శిక్షణాధికారులు (ఔట్‌సోర్సింగ్) తమ న్యాయమైన హక్కుల సాధన కోసం రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి సుమారు 450 మంది ఉద్యోగులు ఈ సమావేశానికి హాజరై తమ సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతకింది కాశీం మాట్లాడుతూ, ఉన్నత విద్యార్హతలు కలిగి సాంకేతిక విద్యాభివృద్ధికి విశేష సేవలు అందిస్తున్న ఉద్యోగులకు అత్యల్ప వేతనాలు చెల్లించడం తీవ్ర అన్యాయమని అన్నారు. వారి శ్రమకు తగిన గుర్తింపు, గౌరవం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ఏళ్ల తరబడి నిరంతర సేవలు అందిస్తున్న ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించి, వేతనాలను పెంచడంతో పాటు సంపాదిత సెలవులు, ప్రసూతి సెలవులు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రతా పథకాలు, చట్టబద్ధమైన అన్ని ఉద్యోగ హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకుని ఏటీఓలు, సహాయ శిక్షణాధికారుల సమస్యలను పరిష్కరించాలని, వారిని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి న్యాయం చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా "తేజస్తు" పేరుతో రాష్ట్ర స్థాయి ఉద్యోగుల సంఘాన్ని అధికారికంగా ఏర్పాటు చేస్తున్నట్లు సమావేశంలో ప్రకటించారు.ఈ సమావేశంలో షేక్ ముస్తఫా, శరత్, అమర్, మహేష్, వీరస్వామి, కమల్, గోపి, రాకేష్, అతిఫ్, భాను ప్రకాష్, మహేంద్ర గౌడ్, లక్ష్మి, రంజిత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ లో పాల్గొనడం ప్రతి ఒక్కరి బాధ్యత..

**పటాన్చెరు జులై 26, (వుదయం )**

కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ వివరాలు నమోదు చేయించుకుని.. పటాన్చెరును రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపడంలో భాగస్వాములు కావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో వివిధ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు, కార్మికులకు ఎస్ ఐ ఆర్ అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ఒక ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఓటు హక్కు ఉండడం అత్యంత అవసరమని అన్నారు. ఓటు ఉన్నప్పుడే ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో పాటు.. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత లభిస్తుందని తెలిపారు. పటాన్చెరు భవిష్యత్తుకు ప్రతి ఓటు అత్యంత కీలకమని అన్నారు.మినీ నియోజకవర్గంలో వివిధ రాష్ట్రాల ప్రజలు జీవనోపాధి నిమిత్తం స్థానికంగా నివసిస్తూ.. ఓటు హక్కు కలిగి ఉన్నారని ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శంకర్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, యాదగిరి యాదవ్, మెట్టు కుమార్ యాదవ్, బాల్ రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అంతిరెడ్డి, రామచంద్ర రెడ్డి, నర్రా బిక్షపతి, పృథ్వీరాజ్, వివిధ రాష్ట్రాల ప్రజలు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఛత్రపతి సాహు మహరాజ్ స్ఫూర్తితో బి.సి హక్కులు సాధించాలి



**భారత్ ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షులు దాస్ రామ్ నాయక్ హైదరాబాద్ లో ఘనంగా రిజర్వేషన్ దినోత్సవం**

**ముషీరాబాద్, జూలై 26(వుదయం)**

బ్రిటిష్ పరాయి పాలనలో అణగారిన వర్గాల అభ్యున్నతికి రిజర్వేషన్లు కల్పించి సకల అసమానతలను రూపుమాపడానికి కృషి చేసిన ఛత్రపతి సాహు మహారాజ్ స్పూర్తితో బి.సి ప్రజల హక్కులు సాధించాలని భారత్ ముక్తి మోర్చా జాతీయ అధ్యక్షులు దాస్ రామ్ నాయక్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బిఎంపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్ అధ్యకతన ఆదివారం జరిగిన రిజర్వేషన్ దినోత్సవం సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత 80 సంవత్సరాలుగా ఈ దేశ పాలకులు దళిత బహుజన ప్రజలను అన్ని రకాలుగా అణచివేస్తున్నారని, ఓట్లు మనవి అయినా సీట్లు మనవి కాకుండా పోతుందని, దేశ ప్రజలకు వాస్తవ చరిత్రను, అణచివేత క్రమాన్ని తెలిపి చైతన్యం చేస్తున్న బామ్ సెఫ్ జాతీయ అధ్యక్షులు వామన్ మిశ్రాఫ్ నాయకత్వంలో అందరం కలిసి పని చేయాలని విజ్ఞప్తి చేశారు. బామ్ సెఫ్ ఉద్యమాన్ని నీరు గార్చడం కోసం కాంగ్రెస్, బిజెపి పార్టీలు చాలా కుట్రలు చేస్తున్నారని అన్నారు. దేశంలో తీవ్ర అణచివేత వల్ల అణగారిన వర్గాల్లో తిరుగుబాటు వస్తుందని ఆ తిరుగుబాటును పక్క దారి పట్టించే కుట్రలు పాలకవర్గ పార్టీలు చేస్తున్నాయని అన్నారు. దేశ ప్రజల్లో అసమానతలకు కారణమైన బ్రాహ్మణిజాన్ని బహుజన వాదంతో ఎదురించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్ మాట్లాడుతూ సామాజిక న్యాయానికి పునాదులు వేసిన సాహు మహారాజ్ స్పూర్తితో బహుజన రాజ్య స్థాపనకు ఎస్సీ, ఎస్టీ, ఒబిసి లు ఐక్యతతో పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ జె శాంసన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించిన సాహు మహారాజ్ స్పూర్తితో స్థానిక సంస్థలతో పాటు, చట్టసభల్లో బి.సి ల వాటా సాధించాలని అన్నారు. 1990 లో మండల్ కమీషన్ ను వ్యతిరేకించిన బిజెపి నేటికి బి.సి జనగణనకు, బి.సి రిజర్వేషన్లకు అడ్డుపడుతుందని, బి.సి లకు బిజెపి ప్రధాన శత్రువు అనే విషయాన్ని తెలియజెప్పాలని అన్నారు. సాంప్రదాయం, దేశ భక్తి, సనాతన ధర్మం పేరుతో బి.సి లను ఓటు బ్యాంక్ గా వాడుకొని అధికారంలోకి వస్తూ మళ్ళీ ఆ బి.సి ప్రజలను దోపిడీ చేస్తున్నారని అన్నారు. బి.సి రిజర్వేషన్లకు అడ్డు పడే న్యాయ వ్యవస్థలో బి.సి లకు రిజర్వేషన్లు లేకపోవడం దుర్మార్గమని అన్నారు. బిఎంపి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధర్మయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరచిన సామాజిక న్యాయానికి సాహు మహారాజ్ పాలనని, కొల్లాపూర్ సంస్థానంలో సాహు పాలన నుండి ఎన్నో విధానాలను తీసుకొని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచారని అన్నారు. ఆధునిక భారతదేశ తొలి రిజర్వేషన్ సృష్టికర్త సాహు మహారాజ్ తన సంస్థానంలో అన్ని సామాజిక వర్గాల ప్రజల జనాభా దామాషా ప్రకారం సకల సామాజిక రంగాల్లో సమాన హక్కులు కల్పిస్తూ అందరికీ రిజర్వేషన్లు అందించిన సాహు మహారాజ్ తన పట్టాభిషేకం నాడు జరిగినటువంటి అవమానాన్ని గమనించి ప్రజలంతా స్వాభిమానంతో జీవించే పాలన కోసం ఎన్నో సంస్కరణలు చేశారని, పూలే స్థాపించిన సత్య శోధక్

ఈ కార్యక్రమంలో బిఎంపి జాతీయ ఉపాధ్యక్షులు ముక్తి మహమ్మద్, బిఎంపి నాయకులు వి ధర్మయ్య, శాంతి, వేణుగోపాల్, పటేల్, బూక్యా రాజు, కుమార్, రవితేజ వివిధ సంఘాల నాయకులు దాసరి అజయ్ కుమార్ యాదవ్, సాయిని నరేందర్, ఎన్ జె శాంసన్, కోల జనార్ధన్ గౌడ్, పి శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధాన్ రాజీనామా వేళ ఆప్ సంబరాలు



**పేపర్ లీక్ బాధిత విద్యార్థులకు నివాళి... కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం ఇవ్వాలి: హేమా సుదర్శన్ జిల్లోజు**

**ముషీరాబాద్, జూలై 26 (వుదయం)**

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన నేపథ్యంలో తెలంగాణ ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో జెన్‌జీ యువతతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. అదే సమయంలో దేశవ్యాప్తంగా పేపర్ లీకేజీల కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ హేమా సుదర్శన్ జిల్లోజు మాట్లాడుతూ, దేశంలో ఏ మంత్రిత్వ శాఖలో అవినీతి జరిగినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే వరకు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. దేశంలో అవినీతిని నిర్మూలించేందుకు ముఖ్యంగా యువత ముందుకు వచ్చి ప్రజా ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పేపర్ లీకేజీల కారణంగా ప్రాణాలు కోల్పోయిన 21 మంది విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, నిష్పక్షపాత విచారణ జరపాలని ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణలో విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని,పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయకుండా విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన ప్రతి అంశంపై ఆమ్ ఆద్మీ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్న అక్రమాలపై పారదర్శక దర్యాప్తు జరిపి, బాధ్యులపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పేపర్ లీకేజీల వల్ల అమాయక విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం దేశానికి తీరని విషాదమని పేర్కొంటూ, వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ ద్వారా నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు సంపూర్ణ న్యాయం జరిగే వరకు ఆమ్ ఆద్మీ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.


ఈ కార్యక్రమంలో జెన్‌జీ యువత, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

**ఉష**
**వుదయం సాహిత్యం**

# కవి సృష్టించిన మెరుపులు

తెలుగు సాహిత్య చరిత్రలో కావ్య విమర్శకు ఒక సుదీర్ఘ ప్రస్థానం ఉంది. కేవలం కావ్యంలోని గుణదోషాలను చర్చించడమే విమర్శ కాదు. కవి యొక్క హృదయ మథనంతో పాటూ కవి వాడిన వస్తువులు, నిర్మాణ పనిముట్లు, రచనాకౌశలం, కవి జీవించిన విభిన్న కాల పరిస్థితుల నేపథ్యం అంచనా, కవిత్వరూపం స్థాయి భావన విమర్శకు హేతువులుగా నిర్దిష్టతను సంతరించుకున్నది.కావ్యాన్ని కంటితో చూస్తే సరిపోదు పంటితో నమిలితేనే దాని రసాస్వాదన తెలుస్తుంది. కవి హృదయాన్ని బయటకు తీసే ఒక అపురూప ఆయుధమే విమర్శ.కవి సృష్టించిన కవిత్వ మెరుపులు కాల గమనంలో వేగంగా మార్పులకు లోనైన కవిత్వ భాష, అభివ్యక్తి,వస్తు పరిమితి, కళాత్మక శిల్ప సౌందర్యం,ఎత్తుకున్నవాదం అన్నీ పరిణతి రూపంలో ప్రభావవంతమైన కావ్యంగా నిల దొక్కుకోవడానికి పై విషయాలన్నీ దోహదం చేస్తాయి. ఇలాంటి అంశాలను పలు కోణాల్లో విశ్లేషించుటకు దారులు పరుచుకున్నదే డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి 'వ్యక్తావ్యక్తం' కవితా విమర్శ గ్రంథం. ఇది కవిత్వం రాయాలనుకునే వారికి కావ్య పఠనముగా, కవిత్వాన్ని విశ్లేషించేవారికి కార్యగమనంగా పాఠకునికి రెండు నేత్రాలుగా ఉపకరిస్తుంది. ఇది ముమ్మాటికీ పరిశీలనల పరిశోధక పత్రం అని చెప్పవచ్చు.కవిత్వ ప్రక్రియలో పరిశోధన చేసిన ఏనుగు నరసింహారెడ్డి ఈ పుస్తకంలోని ప్రతి వ్యాసంలో కవిని ఒక ఉద్యమకారుడిలా చూపిస్తాడు. తెలుగు సాహిత్యం సమకాలీన దృక్పథం తెలుసుకోవాలంటే ఈ పుస్తక దారిని తొక్కల్సిందే! ఈ పుస్తకాన్ని మనసుపెట్టి చదువుతే కవి వ్యక్తీకరణ, దృక్పథం బోధపడుతుంది. 'మంచి కవిత్వాన్ని పరిచయం చేయడం' Quality Poetry తీసుకు రావడం ప్రధాన ఉద్దేశంతో చేసిన ప్రయత్నం లక్ష్యాన్ని చేరుకొనుటకు ఈ పుస్తకం దోహదం చేస్తుంది. వర్తమాన కవుల కవిత్వ ధోరణి వారి సృజనశక్తి, విస్పష్టంగా సూటిదనంతో వివరించారు.

తొలి పుస్తకం వేసే వారికి కూడా నిరాశ పడకుండా ప్రోత్సాహక మాటను అందించి ఉత్తమ రచనా పద్ధతి అవలంబించడానికి తగు సూచనలు చేసిన అంశాలు కోకొల్లలుగా కనిపిస్తాయి. వ్యక్తావ్యక్తం ఖచ్చితత్వం పాలు ఎక్కువ కాఠిన్యత తక్కువ. మరో రకంగా చెప్పాలంటే భావగర్భిత విస్ఫోటనంలా కనిపిస్తుంది. వ్యాస పరంపరను పరిశీలిస్తే 76 వస్తు వైవిధ్యం గల వ్యాసాలు కనిపిస్తాయి. ఇవి ఆయా కవుల సంపుటాలపై రాసిన ముందుమాటలు, పీఠిక వాక్యాలు, లోతైన విశ్లేషణ వ్యాసాలుగా విభజించుకొని చూడవచ్చు. వ్యక్తావ్యక్తం ఒక సాధారణ వ్యాస సంపుటి కాదు. అందులో నరసింహ రెడ్డి ఆత్మ ప్రతిబింబిస్తుంది. కవిత్వంపై ఆయనకున్న స్పృహను, అంతర్లీన భావ స్పర్శను, కవి రాసిన కవిత్వాన్ని పట్టడానికి తను చేసిన విన్యాసం అంతా ప్రతివాక్యంలో దృశ్యమానమవుతుంది.మొత్తం వ్యాసాలను పరిశీలన చేస్తే కవి, కవిత్వం, భాష, వస్తు వైవిధ్యం, శిల్పం, సాంద్రత, వచన కవిత్వరీతులు, నిర్మాణ పద్ధతులు వంటి పలు కోణాలను అత్యంత శక్తివంతంగా ప్రదర్శనకు పెడతాడు రచయిత.ప్రతి వ్యాసం దేనికదే స్వతంత్ర భావాన్ని కలిగి ఉంటుందే తప్ప మూస ధోరణి అనే మాట మచ్చుకు కూడా కనబడదు. నాణ్యమైన కవిత్వం నేటి తరానికి ఎలా అందించాలి? అనే ప్రశ్నకు జవాబుగా నిలబడ్డది వ్యక్తావ్యక్తం. ఏనుగు నరసింహారెడ్డి కవిని విభిన్న రీతుల్లో అంచనా వేస్తూ, పరిశోధన చేస్తాడు. మనతో పరిశీలన చేయిస్తాడు. కవిలో అగ్నిపర్వతం దాగి ఉంటుందని, కవి బడబాగ్ని అంతా కవిత్వంలో కలవరింతగా చూపెట్టడం జరుగుతుందనీ విశ్లేషణాత్మక ఋజువును ప్రకటిస్తారు. కవి కవిత్వం రాయాలనుకుంటే అతని నిరంతర శ్రమ, కవిత్వం రాసేటప్పుడు అతని మూడ్ ఎలా ప్రభావితం చేస్తుందో 'మరో కవిత్వ మజిలీ'అనే వ్యాసంలో సిహెచ్ ఆంజనేయులును పరిచయం చేస్తూ, కవిని బయటకు లాగి, అతని కవిత్వంపై అన్వేషణ జరిగేలా పాఠకుణ్ణి






ఆలోచింప చేస్తాడు. కవి దృక్పథం తెలియాలంటే అసలు దృక్పథం ఏర్పడడానికి పునాది అతని కుటుంబం. పరిసరాల ప్రభావం కవి మీద ఎంతుందో చూపుతాడు. కవికి దేశీయమైన సరిహద్దులు ఏవీ లేవంటూ స్వేచ్ఛా కవిత్వరచనకు ఊతంగా నిలబడతాడు. కవిత్వం నిజానికి కవి రాయడు కవిత్వమే కవిని సాధనంగా చేసుకొని కవిత్వాన్ని రాయిస్తుందనీ దండమూడి శ్రీ చరణ్ హృదయ స్పర్శను పులుముతారు. కవి గురించి చెబితే కవిత్వం ఎలా ఉంటుందో చెబుతా, కవిత్వమంతా చదివితే ఆ కవి ఎలా ఉంటాడో చెబుతానని ఒక విమర్శకుని వాక్యాన్ని ఆసరాగా చేసుకొని అనేక వ్యాసాల్లో కవిని ప్రత్యేక వస్తువాంశముగా తీసుకొని ప్రయోగాలు చేశారు.వర్తమాన కవిత్వంపై చక్కని అభినివేశం చేశారు నరసింహారెడ్డి. కవి తన కవిత్వాన్ని తక్కెడలో పెట్టి తూచాలని చాపల్య సాహసంపై వివరణ ఇస్తూ

> * కవి సృష్టించిన కవిత్వ మెరుపులు కాల గమనంలో వేగంగా మార్పులకు లోనైన కవిత్వ భాష, అభివ్యక్తి,వస్తు పరిమితి, కళాత్మక శిల్ప సౌందర్యం,ఎత్తుకున్నవాదం అన్నీ పరిణతి రూపంలో ప్రభావవంతమైన కావ్యంగా నిలదొక్కుకోవడానికి పై విషయాలన్నీ దోహదం చేస్తాయి. ఇలాంటి అంశాలను పలు కోణాల్లో విశ్లేషించుటకు దారులు పరుచుకున్నదే డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి 'వ్యక్తావ్యక్తం' కవితా విమర్శ గ్రంథం. ఇది కవిత్వం రాయాలనుకునే వారికి కావ్య పఠనముగా, కవిత్వాన్ని విశ్లేషించేవారికి కార్యగమనంగా పాఠకునికి రెండు నేత్రాలుగా ఉపకరిస్తుంది.

భారతీయ అలంకారికులు చెప్పిన ప్రతిభ,వ్యుత్పత్తి కవిని వెలుగు తీరం వెంట నడిపిస్తుందని ఉదాహరణగా అమ్మంగి కవితాస్వామి కవిత్వానికి ఆసరా వాక్యం రాసిన రచయిత, పలు లక్ష్యాత్మక అంశాలపై వివరణ ఇస్తారు. ఒక శతాబ్దం వయసు కూడా నిండని వచన కవిత్వంలో వచ్చిన మార్పులు రూపంలో పురోగతి కంటే, వస్తు స్వీకరణలో, దృష్టి కోణంలో వచ్చిందని భావ, అభ్యుదయ, విప్లవ అస్తిత్వ ఉద్యమాలు వచన కవితను పరిపుష్ఠం చేశాయని సోదాహరణంగా వివరిస్తారు. ప్రతి కవికి గాయం నుండే గేయం పుడుతుంది. గతం పునాది మీదనే వర్తమానం నడుస్తుందనీ, శ్రీశ్రీ భావాలను తిలక్ వ్యక్తీకరణలను శేషేంద్ర కవిత్వాన్ని యాదికి తెప్పిస్తాడు. కొత్త కవుల రచనాతీరు, కవిత్వ పోకడపై మార్గదర్శకుడుగా వ్యవహరిస్తారు.కవి తాత్విక దృశ్యంలో విశ్వసనీయతను పరికిస్తే కవి తాత్వికుడు ఇద్దరు అన్నదమ్ములు అంటారు. 'సుంకిరెడ్డి నారాయణ రెడ్డి దాలి ప్రతీకలు భావ చిత్రాలు' అనే వ్యాసంలో ఆధునిక కావ్య కళ గురించి గట్టిగానే నొక్కి చెబుతాడు. ఒక వస్తువును కవిత్వీకరిస్తున్నప్పుడు ఆ వస్తువును నేరుగా చెప్పకుండా ఇతర సంకేత పదం వాడడం ద్వారా అసలు వస్తువును పాఠకుడికి స్ఫురింప జేయడం ఆధునిక కావ్యకళ అన్న వర్డ్స్ వర్త్ మాటను కోట్ చేస్తూ విశిష్ట విపులీకరణ చేస్తారు.

ప్రతికలు భావ చిత్రాల ద్వారా దాలి దీర్ఘ కావ్యాన్ని సుంకి రెడ్డి నడిపించిన తీరును స్పష్టమైన ఉదాహరణలతో చూపెట్టారు.దాలి ఒక తెలంగాణ రైతు స్వరంలో చేసిన క్రోధ ప్రకటన అంటూ ప్రతీకాత్మక వ్యక్తీకరణ గురించి చెబుతూ నిఘంటువు చెప్పే అర్థం కంటే సందర్భాన్ని చెప్పే అర్థమే ప్రధానమంటాడు రెడ్డి. కొమ్ములపగ్గం, ముదాడు, హత్కడీల్, మెడ సంకెల, బారసాల, చెరసాల ఈ పదాల వాచ్యార్థం వేరే లక్ష్యార్థం వేరే అయినప్పటికీ ఇవన్నీ ప్రతీకలుగా లక్ష్యార్థాన్ని సాధిస్తుందని సుంకిరెడ్డి కవిత్వ కోత గురించి చెప్తాడు. వర్తమాన కవుల కవిత్వ ధోరణి విపులంగా వివరించబడింది. కవిత్వంలో నిర్మాణం అభివ్యక్తి గురించి సూచనలు చేస్తూనే, తొలి పుస్తకం వేసే వారికి కూడా నిరాశపడకుండా ప్రోత్సాహక మాటలను అందిస్తూ, కవిత్వ సాంద్రతను మాత్రం అత్యంత లోతుగా విశ్లేషించారు. విమర్శ రాసేవారికి అవసరమైన పనిముట్లను, విమర్శోపకరణాలను అద్దంలా శుద్ధి చేసి పెట్టారు నరసింహారెడ్డి. కవి రచనలపై అతడు జీవించిన కాల పరిస్థితుల ప్రభావం ఎంత ఉంటుందో, కాల సందర్భాలను మించిన కవిత్వం లేదంటాడు ఈ సన్నివేశంలో గుర్రం జాషువా కవిత్వాన్ని స్మరిస్తూ, కవిత్వం వస్తుకేంద్రితంగా సాగాలంటూ నందిని సిధారెడ్డి అనిమేషపై విస్తృత వ్యాఖ్యను గుప్పిస్తారు. ఆత్మీయ సంభాషణ లాగా కవిత్వ రచన సాగాలంటారు.

**భారతీయ కవిత**

## బొద్దింకల న్యాయ పోరాటం

రాజధానిలో బొద్దింకల వీరవిహారంఅన్నిదారులూ
మూసినాఅన్ని ద్వారాల దగ్గర కాపేసినాఆగని న్యాయ
పోరాటంఅధర్మంపై అమానుషంపైఅలుపెరుగని
అసహన ప్రకటనబయట టేర్ వాయువులుభాష్పవా
యువులు నిర్బంధించలేనినిరోధించలేని యువశక్తి
నడుం బిగించిందిదుర్మార్గపు రాజనీతి రాజ్యమేలు
తోందిలోన అధర్మేంద్రుడు హాయిగాఏసీ గదుల్లో రక్ష
ణవలయంలోసేదతీరుతున్న దృశ్యాలుచుట్టూ దుష్టచ
తుష్టయాలు కూడాసిగ్గుతో తలవంచుకునేంతటిచిన్న



పిల్లల మరణాలు
బయటవాళ్లంతా
వైద్యులై వెలగాల్సినవా
రుఅవినీతి మంటల్లో
మాడిమసైనారుచట్ట
సభల్లో కండ్లున్న ధృతరాష్ట్రులుచెవులున్నా వినపడని
భీష్ములుధర్మాలు ప్రవచిస్తున్న కాలంబిర్నాం అడవులు
నడిచొచ్చిమేక్బెత్ ను చుట్టుముట్టినట్టుబొద్దింకల
గుంపులు కోటచూట్టూ చేరిఈ పాలనకు
చరమాంకపు గీతంరచించి గానం చేస్తున్నారు వినండి
ఇకనైనా కండ్లు తెరచి మనసుతో కనండికాలగర్భంలో
కలసిపోకముందేచిన్నారులకు న్యాయవైద్యం
అందించండి

## కూరగాయల మార్కెట్

ఒక శతాబ్దపు శ్వాసను
మోసినఆ కూరగాయల
మార్కెట్---ఒక ఊరి
జ్ఞాపకాలకు కట్టిన పచ్చని
గుమ్మంశివాలయ
ఘంటికల ప్రతిధ్వనిలోకొ
త్తిమీర.. పూదిన
సువాసనల ప్రార్థనలుఆ
లయాన్ని అనుకొని
ఉన్నపూల దుకాణాల
గుప్పుమనే పరిమళాలు
మెయిన్ రోడ్డంతా---
మనుషుల అడుగులతో
కొట్టుకునే గుండె
చప్పుళ్ళుతాజా
కూరగాయల అడ్డా బొగ్గు
ట్టమార్కెట్ అంటే
ఆషామాషీ కాదుఅన్ని
కులాల మతాల సమ్మిళి
తంజానీభాయ్..
ఆంథోనీ.. కొత్తిమీర శ్రీను
అబ్బోఅందరూ---
ఓ ఆత్మీయ బలగంనాన్న
వేలిని పట్టుకున్న నా
బాల్యంఅక్కడి ప్రతి
దుకాణానికి
పరిచయమే---.అక్కడే
ప్రపంచాన్ని ముందుగా
చదివిందిబుట్టల మీద
పేర్చిన కూరగాయలు
కాదుబుతువుల రంగుల
ప్రదర్శనఅమ్మకందారుల
పిలుపులుఇంటి
బంధువుల ఆప్యాయ పల
కరింపులుతూకం
రాళ్లలో వ్యాపారం కంటే
విశ్వాసమే ఎక్కువ బరువు
చిల్లర నాణేల చప్పుళ్లలో
జీవితాల సంగీతం విన్న
అనుభూతి ఇంకా
పోలేదుఆ వీధి
దుమ్ములో..తడిలో..చి
త్తడిలో---ఎన్నో తరాల
అడుగుల సంతకాల
నిధిఇటు నుంచి ఆమ్
బజారుకు సీదా తొవ్వఇ
రుకుగా ఉన్నా ..అన్నీ
అందిపుచ్చినట్టుండేవి
ఇప్పుడు---ఆ సందడి
స్థానంలో నిశ్శబ్దం ఓ
బాధా దృశ్యంఖాళీ
అయ్యింది స్థలం మాత్రమే
కాదులోపల ఖాళీ అయిన
కాలమూ---.మార్కెట్
తరలింది---కానీ..
జ్ఞాపకాలు వెళ్లడానికి దారి
కనబడలేదుకూర
గాయలు కొత్త చోటికి
చేరాయిమా బాల్యం
మాత్రం పాత బల్లల దగ్గరే
కూర్చుందికొన్ని
ప్రదేశాలు కూలిపోవు---
వాటి చుట్టూ తిరిగిన మన
కాలమే
కూలిపోతుంది.ఇప్పుడు
మార్కెట్ శివాలయం
మళ్ళీ తనఉపమానం
మార్చుకోవాలేమో---
రూపు రేఖలు మారుతు
న్నాయిఊరు మొఖం
సర్జరీ చేసుకుంటుం
దిపాత ప్రదేశాల వెచ్చద
నంఒక ఊరి
ఆలింగనం---అన్నీ
కాలపు సంచిలోదా
చుకున్న పచ్చని
కూరగాయల్లా..ఇంకా
ఏదో తడి స్పర్శ మనసుకు
తాకుతోందిఏవో
అనుబంధపు పోగులు
ముడేస్తున్నాయిని
జంగానే---కొన్ని చోట్లకు
ఎప్పటికీ మళ్లీ వెళ్లలేం---
కొన్ని ప్రదేశాలు భూమి
మీద ఉండవు---
మనసులోనే చిరునామా
మార్చుకోకుండాశా
శ్వతంగా నివసిస్తాయి---
కదూ---(తరలిపోయిన
ఇల్లందు కూరగాయల
మార్కెట్ నుగుర్తు
చేసుకుంటూ---)

# అమ్మను.. అమ్మతోనే పోల్చగలం...

> అమ్మను గుర్తుకు తెచ్చుకుంటే నెత్తిన సద్దిమూట, చేతిలో కొడవలిలిక్కితో సర్రసర్ర బాటపొంటి కూలికి పోయే దృశ్యం గుర్తొస్తది. ఇసుర్రాయి కాడ కూర్చోని ఇసురుతూనే కనబడుతది. పొయ్యి కాడ కూర్చోని పొయ్యి రాజేస్తూ అన్నం ఉడికిందో లేదో చూస్తూ ఉంటది. పని దప్పా వేరే ప్రపంచం తెల్వని తల్లుల ప్రపంచాన్ని ఆవిష్కరిస్తున్నాడు సుబ్బన్న. 'రెండు చేతుల విత్తన మేసే అమ్మ ఒక ద్విపద కావ్యం' అంటాడు నాగిళ్ళ రమేశ్. వ్యవసాయంలో స్త్రీ చేయి లేకుండ మునుం ముందుకు సాగదు.

అమ్మ తల్లి' ఆరాధన మన బతుకుమూలాల్లోనే ఉంది. ఏ దుష్టశక్తి ఊరి మీద పడకుండా వేయి కండ్లతో కాపుకాయడానికి ఊరికో గ్రామదేవత ఉన్నట్టు ప్రతి మనిషి జీవితానికి అమ్మ ఉంది. కండ్లను చూసి బిడ్డ ఆకలిని పసిగట్టేది ఈ లోకంలో అమ్మ ఒక్కతే. ఆకాశాన్ని ఆకాశంతోనే పోల్చినట్టు, సముద్రాన్ని కేవలం సముద్రంతోనే పోల్చినట్టు అమ్మను కేవలం అమ్మతోనే పోల్చగలం. అలాంటి అమ్మల గురించి వనపట్ల సుబ్బన్న 'పసరంటిన కొడవలి'ని తీసుకొని వస్తున్నాడు. అమ్మ గురించి వేరు వేరు సందర్భాల్లో రాసిన కవితలతో తెస్తున్న ఈ పసరంటిన కొడవలి ఒక దీర్ఘ కవిత లాంటిది. వనపట్ల సుబ్బన్న దీర్ఘ కవితలకు కేరాఫ్ అడ్రస్. తెలంగాణ, చెరువు, అడివి, మంగలి వృత్తి జీవితం, జయశంకర్ సార్, పూలే.. ఏ అంశాన్ని తీసుకున్నా అలుగెల్లిన అక్షరమై ప్రవహించి దీర్ఘ కవితగా ప్రవహించాడు. ఒక వైపు షాపు నడిపిస్తూ మరొక వైపు సమాజంలోని ఆధిపత్యపు కోరలను కత్తిరిస్తూ ముందుకు పోతున్నాడు. "నీ కుర్చీలో నీవొక్కడివే రాజు/ నా కుర్చీలో జనమంతా రాజులే" అని మంగలి కుర్చీకి సాహిత్యగౌరవం కల్పించిన కవిత తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిల్చిపోతుంది.సాహిత్యంలో అమ్మకు గొప్ప స్థానం ఉంది. అమ్మ మీద నాలుగు వాక్యాలు రాయని కవి ఉండడు. ప్రపంచ సాహిత్యపు గతిని మార్చిన మాక్సింగోర్కి 'అమ్మ' నవల ప్రభావం మనకు తెలుసు. అమ్మ మీద రాసిన కవితలతో ఎన్నో సంకలనాలు వచ్చాయి. చీకోలు సుందరయ్య సంపాదకత్వంలో నూట పద్దెనిమిది మంది కవులు రాసిన 'అమ్మ' సంకలనం వచ్చింది. నేటినిజం సంపాదకులు బైసా దేవదాసు సంపాదకత్వంలో అమ్మ చిత్రాలతో అమ్మ కవితా సంకలనం వచ్చింది. 'అవతార పురుషుడైనా ఓ అమ్మకు కొడుకే ' అని చెప్పిన వేల సినిమా పాటలు వచ్చాయి. పుట్టిన రోజులు, పెండ్లి రోజులు తెల్వని అమ్మ కోసం 'అమ్మ పండుగ' చేసి తల్లి రుణం తీర్చుకోవాలని చెప్పి, అమ్మపండుగ చేసి ఇమ్మడి బుచ్చయ్య 'అమ్మతో నేను' పుస్తకం రాశాడు. భావ, విప్లవ, అస్తిత్వ ఉద్యమాలలో అనేక కోణాల్లోంచి అమ్మను కవిత్వీకరించిన సందర్భాలు అనేకం. "ఏనుగంత తండ్రిపోయినా ఏకులబట్టంత తల్లి ఉండాలి", "అవ్వ మీద యాష్ట రాదు. బువ్వమీద బుద్ధి తీరదు" మొదలైన సామెతలన్నీ అమ్మప్రేమ చుట్టు అల్లుకున్నవి. "వచ్చి పోయే దారిలో అమ్మ సమాధి/ యాదికొచ్చినప్పుడల్లా/ తలుపెనుకున్న/ పసరంటిన కొడవలి కనపడతది!" సుబ్బన్న కొడవలిలో అమ్మను చూసుకుంటున్నాడు. అమ్మను గుర్తుకు తెచ్చుకుంటూ కొడవలిని యాది చేసుకుంటున్నాడు.అమ్మను గుర్తుకు తెచ్చుకుంటే నెత్తిన సద్దిమూట, చేతిలో కొడవలిలిక్కితో సర్రసర్ర బాటపొంటి కూలికి పోయే దృశ్యం






గుర్తొస్తది. ఇసుర్రాయి కాడ కూర్చోని ఇసురుతూనే కనబడుతది. పొయ్యి కాడ కూర్చోని పొయ్యి రాజేస్తూ అన్నం ఉడికిందో లేదో చూస్తూ ఉంటది. పని దప్పా వేరే ప్రపంచం తెల్వని తల్లుల ప్రపంచాన్ని ఆవిష్కరిస్తున్నాడు సుబ్బన్న. అమ్మ పనికి వస్తుంది" అనే జుగాష్ విలి వాక్యాలు మనసలో మెదిలాయి. "కోతకు వంగితే చేలు అదిరేవి/ కలుపు తియ్యని చెలుక లేదు/ పరిగలేరని పొలం లేదు/ సాలంతా కాపోళ్ల పొలంలో పొద్దె వాలేది" నలభై యాభై ఏండ్ల కిందట తల్లులు ఎట్లా ఉండేటోళ్ళో ఈ తరానికి తెల్వదు.ఆరేడుమంది పిల్లలను కని, సాది, సవరించి పెద్ద చేసేటోళ్ళు. ఇప్పుడున్నన్ని వసతులు వాళ్ళ కెక్కడివి? గ్రైండర్లు, మిక్సిలు పట్టె వాళ్ళకు విసుర్రాయితో, కుందెనలో పోసి దంచే తల్లుల శ్రమ తెలుసా? , సుద్దాల అశోక్ తేజ 'సుద్దాల జానకమ్మ పురస్కారం', మేఘనాథ్ రెడ్డి 'శివాగేరి దేవమ్మ' పురస్కారాలు ప్రముఖంగా చెప్పుకోదగినవి. అమ్మ పేరు మీద ఇట్లా పురస్కారాలు ఇవ్వడం 'నేల మీద సంస్కారానికి నారు పోయడమని' సుబ్బన్న అంటున్నాడు. ప్రతి కవితలోను సుబ్బన్న ప్రధానంగా అమ్మ శ్రమను, కుటుంబంలో అమ్మ త్యాగాన్ని చెబుతూ ముగింపులో అమ్మ లేని జీవితాన్ని చూపిస్తాడు. కొన్ని మాటలు చదువుతుంటే, కొన్ని దృశ్యాలు చూస్తుంటే ఎక్కిళ్ళు పట్టేటట్టు ఏడ్చి పేజీ ముందుకు తిప్పనివ్వని అనుభవం . 'అమ్మ కోసం దేవులాట' ఈ కవిత్వంలో మనందరిని కదిలించే దృశ్యం. "ఊర్ల అందరూ వున్నారు/ అమ్మ ఒక్కతే లేదు!/ తెంపిన మక్కజొన్న కంకులు/ కట్టిన కట్టెల మోపు/ సెలుకల అన్నీ ఉన్నవి/ ఒక్క అమ్మనే లేదు!" ( కుదెన )జానపదులు పాడుకునే ఆవు – పులి కథలో 'మీరందారొస్తిరి / మా అమ్మ ఏది' అని ముందొచ్చే ముంగ్యావులను, ఎనుకొచ్చే ఎర్రావులను, నడుము వచ్చె నల్ల ఆవులను లేగ దూడ అడిగినట్లు సుబ్బన్న కూడా పొద్దూకంగనే వచ్చే కూలి తల్లుల గుంపులను అడుగుతున్నాడు. ఎంత జ్ఞానం సంపాదించినా, ఎంత కీర్తి మూట గట్టుకున్నా లోకం ఎంత అర్థమయినా మళ్ళీ మనల్ని పసిపిల్లలను చేసి ఆడించే గుణం అమ్మ మాటకు ఉంది. ఈ అక్షరాలకూ ఉంది."కలం పట్టుకున్నపుడన్నా అమ్మ కాకపోతే/ అక్షరాలెట్టా బతుకుతాయి!/ ఎట్టా ఎదుగుతాయి! ఎట్టా ఎగురుతాయి!!" అని అంటాడు కవి కె. శివారెడ్డి. పసరంటిన కొడవలి లో సుబ్బన్న కేవలం అమ్మ మీదనే రాయలే. అమ్మగా మారి రాశాడు. అందుకే ఈ అక్షరాలలో చనుబాల తీపి వాసనే. గోటితో గిచ్చితే పాలుగారే లేత మొక్క లాంటిది అమ్మ మనసు. ఏడ కథ చెప్పితే ఆడికి సంకన సాపను పెట్టుకొని వాలె పసివిల్ల అమ్మ. తన ఇష్ట లోకాన్ని ఎంత అపురూపంగా పటంగట్టి చూపెడుతున్నాడో చూడండి. "చెట్టుమీద పిట్టవాలినట్లు/ ఊర్ల యాడ కథ సెప్పితే ఆడ పావురంలా వాలేది/ కథ నడుస్తుంటే బీర్లాయనతో పాటు అమ్మేడిసేది/ పొద్దుగాల నాట్లల్ల కలుపుల్ల రాత్రి కథ చెప్పేది./ ఎల్లమ్మ, నాగమ్మ, బ్రహ్మంగారి ఆటన్న అమ్మకు ప్రేమే!" (అమ్మే ప్రపంచం) సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి (తారకమ్), కె. నిరంజన్ రెడ్డి (కోట్ల వెంకటమ్మ), కె. మన్యప్ రెడ్డి (కొండ కింది మనెమ్మ), ఎదిరెపల్లి కాశన్న (ఎదిరెపల్లి మశమ్మ) తగుళ్ళ గోపాల్ (తగుళ్ళ ఎల్లమ్మ), హెచ్. రమేష్ బాబు (సక్కుబాయి), గుడిపల్లి నిరంజన్ ( కొడిదెల కిష్టమ్మ), కొల్లాపురం విమల ( సౌభాగ్య లక్ష్మి ), నాగవరం బలరాం (రంగమ్మ) మొదలైన రాజకీయ వేత్తల, సాహితీకారుల మాతృమూర్తుల మీద రాసిన ఎలిజీలు ఉన్నాయి ఈ సంపుటిలో. వాళ్ళతో తనకున్న అనుబంధం, వాళ్ళ వ్యక్తిత్వం, వాళ్ళ సామాజిక నేపథ్యం కొన్ని కవితల్లో కనబడితే వాళ్ళు వెళ్ళి పోయిన తర్వాత మిగిలిన పొక్కిలైన వాకిళ్ళు మరికొన్ని కవితల్లో కనబడుతాయి.శివసాగర్ "అమ్మా! నను కన్నందుకు విప్లవాభివందనాలు" అన్నాడు. సుబ్బన్న కూడా అమ్మకు 'కవితాభివందనాలు' అర్పిస్తున్నాడు. ఈ కవితలో అమ్మ గొప్పతనం కీర్తించడం వరకే ఆగిపోలేదు. సామాజిక వాస్తవాలను చూపించి అమ్మతనాన్ని గుర్తు చేస్తూ ఉన్నాడు. ఈ మధ్య కాలంలో ఎక్కువగా బిడ్డలకు విషం పెట్టి చనిపోతున్న తల్లులను చూస్తున్నాం. పిల్లలను అనాథలుగా విడిచిపెడుతున్న తల్లులను చూస్తున్నాం. రైలు పట్టాల మీద పిల్లలతో పాటు ఆత్మ హత్య చేసుకుంటున్న వార్తలను వింటున్నాం. గ్లోబలైజేషన్ యుగంలో డబ్బు సమస్యలు, ఒంటరితనం---కారణాలు ఎన్నున్నా తనతో పాటు తన పిల్లలను చంపడం ఒక తల్లి చేయాల్సిన పని కాదు. అట్లాంటి తల్లలందరికి కనువిప్పు ఈ కవిత. ఊర్లల్లో తండ్రి సచ్చినా తల్లి ఉండాలంటారు .

## కష్టాలులేని పొద్దు పొడిచేది ఎప్పుడో..?

నింగిలోమెరిసే మెరుపులా వచ్చిపోయేఆనందంకోసం
ఎంతోదుఃఖాన్ని దారపోసాను.కలల అలలపై ఎగిసిపడుతున్న
కాలాన్నిదాటడం అంటే యుగాలనాటి కన్నీటి చరిత్రను
చదవడమే.మంచుతెరల్లా కనిపిస్తూ జీవితాన్ని సున్నాలా
చుట్టేసిఏమీతెలియని చల్లని మంచుగడ్డలా ...జీవితాన్నికాలం
కరిగిస్తూనే ఉంటుంది.దినమంత చెమటచుక్కల్నిపోగేసి...



రుధిరాన్నిచిందించి...ఫలితం తాలూకు చిరునామా
ఎక్కడనికాలాన్ని అడిగితే.. రేపటిరోజును
అడగమంటుంది.జీవితానికి కాలానికి మధ్య ఏదో
ఆశయాలస్వప్నాలు వ్రేలాడుతున్నాయి అందని ద్రాక్షలా.మళ్ళీ
వస్తుందోలేదో తెలియని ఈ మనిషి రూపానికిఅందరి రుణం
తీర్చుకోవాలని తొందరెక్కువగా ఉంది.నవ్వులపూలు
పూయించాలని అందరి హృదయాలను...ప్రేమతో తాకాలని
ఉంది.కన్నీటి నీటిసెలిమె అంతా ఎండిపోయింది.ఎంత వేదనతో
గుండెను తవ్వినా..అశ్రుధారల అడ్రస్ కంటిపై కనిపించడం
లేదు.చివరినిమిషం వరకు పోరాడటం తప్ప...ఏం చెయ్యాలో
తెలియని తనువుకి....కలల వరదలు ప్రవాహాలై పరుగులు
తీస్తున్నాయి.కొన్ని వర్ణాల రంగులు...
రంగులలోకాన్నేకనురెప్పలకింద దాక్కొని రేపటి
లక్ష్యాన్నిముద్దాడమని ముందుకు నెట్టుతున్నాయి.స్వప్నాల
ఆంక్షలను అందిపుచ్చుకోవాలనినిరంతరం సైనికుడినై యుద్ధం
చేస్తున్నానునాతోనేను.ప్రేమగీతం ఎవ్వరు
వినిపించకపోయినద్వేషాల వలయంలో చుట్టుకొని
సాగుతున్నబ్రతుకు ప్రయాణానికి...కష్టాలులేని పొద్దు పొడిచేది
ఎప్పుడో..?!

## కుండలాంటి మనిషి...

ఒక కవితా సంపుటిని విమర్శించడం అంటే కేవలం దాని భాషా సౌందర్యాన్ని లేదా శిల్పపు నైపుణ్యాన్ని అంచనా వేయడం మాత్రమే కాదు. అది ఆ కవి ప్రపంచ దృష్టిని, అతని జ్ఞానశాస్త్రపు పునాదులను, అతని నైతిక భూమికను పరీక్షించడం కూడా. డా. సుంకర గోపాలయ్య రచించిన 'నీటికుండలాంటి మనిషి' కవితా సంపుటి 2021 నుండి 2025 మధ్య కాలంలో రాసిన 49 కవితలతో నిర్మితమైన ఈ సంపుటి, తెలుగు వచన కవిత్వ పరంపరలో ఒక ప్రత్యేకమైన తాత్విక స్థానాన్ని ఆక్రమిస్తుంది. 'నీటికుండలాంటి మనిషి' అనే శీర్షిక మొదటి చూపుకే పాఠకుని ఆలోచనలో పెడుతుంది. నీటికుండ ఒక నిరాడంబర వస్తువు, కానీ దాని లక్షణాలు అద్భుతమైనవి. అది ఎవరి దాహాన్నైనా తీర్చగలదు, ఆకారంలో వినయంగా ఉంటుంది, కానీ లోపల పరిపూర్ణంగా నిండి ఉంటుంది. అది వేడిలో చల్లగా ఉంటుంది. మతం, కులం, వర్గం అడగకుండా అందరికీ తన నీటిని పంచుతుంది.శీర్షిక కవితలో నీటికుండ ప్రతీకను 'ఆదర్శ మానవుడి' చిత్రణగా వ్యాఖ్యానించింది. ఆ వ్యాఖ్యానం సరైనదే, కానీ దానిని మరింత లోతుగా చూడవలసిన అవసరం ఉంది. 'మతం లేని మనిషి ఎలా ఉండి ఉంటాడు/ చుట్టూ ఉన్నవాళ్ళందర్ని చుట్టం లెక్కే చూసి ఉంటాడు/ చలివేంద్రపు నీటికుండ మాదిరి /చల్లగా ఉండే ఉంటాడు' అనే పంక్తులు కేవలం ఆదర్శ మానవుని చిత్రణ మాత్రమే కాదు. ఇవి ఒక తాత్విక ప్రయోగం. మతం, కులం, అధికారం అనే సామాజిక నిర్మాణాలను తొలగించినప్పుడు మనిషి యొక్క మూల స్వభావం ఏమిటి అనే ప్రశ్నను కవి లేవనెత్తుతున్నారు. ఈ ప్రశ్న రూసో (Rousseau) యొక్క సహజ సద్గుణ మానవుడు (noble savage) సిద్ధాంతాన్ని పోలి ఉన్నా, దానికి భిన్నమైన సమాధానాన్ని ఇస్తుంది. రూసో మనిషి సహజంగా మంచివాడని చెప్పాడు, గోపాలయ్య మనిషి సహజంగా 'చల్లనివాడు' అని చెప్తారు. 'చల్లదనం' అనే భావన ఇక్కడ కేవలం ఉష్ణోగ్రత గురించి కాదు, అది శాంతి, సహనం, ఇతరులకు ఉపయోగపడే స్వభావం అనే సమగ్ర నైతిక స్థితిని సూచిస్తుంది.



> నీటికుండలాంటి మనిషి' కవితా సంపుటి 2021 నుండి 2025 మధ్య కాలంలో రాసిన 49 కవితలతో నిర్మితమైన ఈ సంపుటి, తెలుగు వచన కవిత్వ పరంపరలో ఒక ప్రత్యేకమైన తాత్విక స్థానాన్ని ఆక్రమిస్తుంది.

**వుదయం**

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.
voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# జాతీయం-అంతర్జాతీయం

## బొద్దింకల సత్తా అందరికీ తెలిసొచ్చింది

- నీట్ బాధితులకు న్యాయం దక్కింది
- సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వ్యాఖ్యలు
- బొద్దింకలను వెళ్లగొట్టటం సాధ్యం కాదంటూ కామెంట్లు



**న్యూఢిల్లీ, జూలై 26(ఎ.ఎం.ఎస్):** బొద్దింకల సత్తా అందరికీ తెలిసొచ్చిందని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే అన్నారు. నీట్ పేపర్ లీక్ బాధితులకు న్యాయం దక్కిందని వ్యాఖ్యానించారు. బొద్దింకలు ఒకసారి వస్తే వెళ్లగొట్టడం సాధ్యం కాదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇది విద్యార్థుల విజయమని అన్నారు. తమని తాము బాద్‌షాలుగా భావిస్తున్న వారిని దారిలోకి తేవాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఓట్లతోనే వారు నేడు అధికారంలో ఉన్నారన్నారు. ఎవరికీ భయపడా ల్సిన అవసరం లేదని చెప్పారు. పాలకులను అదుపులో ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా... ప్రజాస్వామ్యం, విద్యార్థులు సాధించిన విజయంగా పేర్కొన్నారు.

నీట్ పేపర్ లీక్ వివాదంపై కొన్ని వారాలుగా కొనసాగిన నిరసనల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా విద్యార్థులు ఒత్తిడి తెచ్చారని అన్నారు. ప్రజాస్వామ్య విలువలకు, దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సామూహిక సంకల్పానికి లభించిన విజయమని ఆయన అభివర్ణించారు. నిరంతర శాంతియుత నిరసనలు మార్పును తీసుకురాగలవని చెప్పడానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా ఒక నిదర్శనమని అభిజీత్ దిప్కే తెలిపారు. 'ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. మీరు భయపడకపోతే, ఈ ప్రభుత్వం తలొగ్గకపోతే, మనం ఎవరితోనైనా రాజీనామా చేయించగలమని చెప్పడానికి ఇది నిదర్శనం' అని అన్నారు. అలాగే నీట్ పేపర్ లీక్ వివాదం తరువాత ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల పేర్లను దీప్కే గుర్తు చేసుకున్నారు. వారి స్మృతి కోసం రెండు నిమిషాల పాటు మౌనం పాటించాలని నిరసనకారులను కోరారు. అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై నిరసన ప్రాంగణంలో విద్యార్థుల సంబరాలు హోరెత్తాయి.

## వీర జవాన్లకు ప్రధాని మోడీ ఘన నివాళి



**న్యూఢిల్లీ, జూలై 26 (ఎ.ఎం.ఎస్):** కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు ఘన నివాళులర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ప్రధాని మోడీ స్పందించారు. "కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారతదేశాన్ని రక్షించడంలో మన వీర సైనికులు చూపిన అసాధారణ ధైర్యసాహసాలకు, అంకితభావానికి దేశం యావత్తూ కృతజ్ఞతలు తెలుపుతోంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ వారు ప్రదర్శించిన సాహసం ప్రతి భారతీయుడికి గర్వకారణం. వారి అచంచలమైన దేశభక్తి, కర్తవ్యనిష్ఠ భావితరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని ప్రధాని పేర్కొన్నారు.

## హమ్మయ్య... యుద్ధానికి విరామం ఇచ్చారు...

- పరస్పర దాడులకు అమెరికా, ఇరాన్ బ్రేక్
- అయినా కొనసాగుతున్న ఉద్రిక్తతలు
- హార్ముజ్ ఉద్రిక్తతలకు అమెరికాయే కారణం : అరాగ్చీ



**వాషింగ్టన్, టెహ్రాన్, జూలై 26(ఎ.ఎం.ఎస్):** గత రెండు వారాల పోరులో తొలిసారిగా అమెరికా దళాలు శుక్రవారం రాత్రి ఇరాన్‌పై ఎలాంటి దాడులకు తెగబడలేదు. ఇరాన్ సైతం గల్ఫ్‌లోని అమెరికా ప్రాంతీయ భాగస్వామ్య దేశాలపై ఎలాంటి దాడులు జరపలేదు. అయితే హౌతీలు, సౌదీ అరేబియా సేనల మధ్య దాడులు కొనసాగుతుండడంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సౌదీ అరేబియాలోని జజాన్‌పై క్షిపణి దాడి చేశామని హౌతీలు ప్రకటించారు. సౌదీ దళాలు యెమన్‌లోని ఓడరేవు నగరమైన హొదైదా, దాని సమీపంలోని ఓ దీవిపై చేసిన దాడులకు ప్రతీకారంగానే తాము క్షిపణులను ప్రయోగించామని తెలిపారు. సౌదీ ప్రభుత్వం ప్రమాదకరమైన దూకుడు ప్రదర్శిస్తోందని, దాని దాడులకు ధీటుగా బదులిస్తామని చెప్పారు. యన్బూలోని చమురు రిఫైనరీలను లక్ష్యంగా చేసుకొని యెమన్ నుంచి శనివారం ప్రయోగించిన రెండు బాలిస్టిక్ క్షిపణులను అడ్డుకున్నామని సౌదీలో పనిచేస్తున్న గ్రీక్ సైనిక సిబ్బంది తెలిపారు. గ్రీక్ సైనిక సిబ్బంది సౌదీలో గగనతల రక్షణ వ్యవస్థను నిర్వహిస్తున్నారు. హౌతీలతో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఎర్ర సముద్రం సరిహద్దులోని రెండు రాష్ట్రాలు... యన్బూ, జజాన్‌లకు సౌదీ అరేబియా హెచ్చరికలు జారీ చేసింది. యన్బూ ఓడరేవు నుంచి ప్రతి రోజూ లక్షలాది బ్యారల్స్ చమురు రవాణా అవుతుంటుంది.

జజాన్‌లో అతి పెద్ద చమురు రిఫైనరీ ఉంది. ఇది యెమన్ సరిహద్దున ఉన్న నగరం. రిఫైనరీకి తూర్పు దిశగా మంటలు వ్యాపించాయని నాసా విడుదల చేసిన ఛాయాచిత్రాలను బట్టి తెలుస్తోంది. అయితే ఈ ఘటనకు కారణమేమిటో తెలియలేదు. తమ సాయుధ దళాలు త్వరలోనే భారీ సైనిక చర్యను ప్రకటిస్తాయని హౌతీలు తెలిపారు. యెమన్ వైపు నుంచి దూసుకొచ్చిన క్షిపణులు, డ్రోన్ల కారణంగా సౌదీలోని పలు ప్రాంతాలలో పేలుడు శబ్దాలు వినిపించాయి. జజాన్, యన్బూ, దామద్ నగరాలను లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు జరిగాయని అరబ్ మీడియా తెలియజేసింది. జజాన్‌లో సౌదీ ఇంధన సంస్థ ఆరామ్కోకు చెందిన చమురు కేంద్రంపై క్షిపణి దాడి జరిగిందని చెప్పింది. క్షిపణి దాడుల కారణంగా నగరంలోని పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడింది. కాగా ఎర్ర సముద్రంలో హౌతీలు శుక్రవారం జరిపిన దాడిలో ఓ సౌదీ నౌక స్వల్పంగా దెబ్బతిన్నది.

హార్ముజ్ జలసంధిలో ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతలకు అమెరికాయే కారణమని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ఆరోపించారు. కిర్గిస్థాన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ సమావేశం సందర్భంగా ఆయన రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్‌రోవ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అరాగ్చీ మాట్లాడుతూ అమెరికా అనేక హామీలను ఉల్లంఘించి నేరాలకు పాల్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ సైనిక చర్యలను రష్యా ఖండించడాన్ని స్వాగతించారు. సమస్యల పరిష్కారానికి దౌత్యానికే తాము కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. అదే సమయంలో దేశ ప్రయోజనాలను కాపాడతామని, ఇరాన్ జాతీయ భద్రతకు ముప్పు కలిగించడానికి హార్ముజ్‌ను అమెరికా ఉపయోగించుకోవడాన్ని అడ్డుకుంటామని స్పష్టం చేశారు. మధ్యప్రాచ్యంలోని దేశాల నేతృత్వంలో ప్రాంతీయ భద్రతా యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడంలో సాయపడేందుకు రష్యా సిద్ధంగా ఉన్నదని లవ్‌రోవ్ చెప్పారు.

## విద్యార్థులకు మద్దతుగా శివసేన భారీ ర్యాలీ

**ముంబయి, జూలై 26(ఎ.ఎం.ఎస్):** నీట్‌యూజీ పేపర్ లీకేజ్ ను వ్యతిరేకిస్తూ శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాకరే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్‌ఎస్) అధ్యక్షుడు రాజ్ థాకరే ఆదివారం భారీ ర్యాలీకి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ముంబైలోని శివాజీ పార్క్ సమీపంలో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేసి, ప్రత్యేక ట్రాఫిక్ ఏర్పాట్లు చేశారు. ఆయా ప్రాంతాల్లో బారికేడ్లతో పాటు భారీగా పోలీసు సిబ్బంది మోహరించారు. జెన్ జీ భారీ ఆందోళనలతో శనివారం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే.

**నీట్-యూజీ పేపర్ లీకేజ్ ను వ్యతిరేకిస్తూ శివసేన (యూబీటీ) అధినేత ఉద్ధవ్ థాకరే, మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ థాకరే ఆదివారం భారీ ర్యాలీకి పిలుపునిచ్చారు.**

రాజీనామా అనంతరం యువత శక్తిని ప్రదర్శించడానికే శివసేన (యూబీటీ) అధినేత ఈ ర్యాలీకి పిలుపునిచ్చారు.



### ప్రజాస్వామ్యాన్ని కాపాడింది

## విద్యార్థులే

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశంసలు
- ఇతర వర్గాలు కూడా హక్కుల కోసం పోరాడాలని పిలుపు




**న్యూఢిల్లీ, జూలై 26 (ఎ.ఎం.ఎస్):** నీట్‌జీ ప్రశ్నపత్రం లీక్ వివాదం నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసిన అనంతరం కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత (ఎల్ఓపీ) రాహుల్ గాంధీ.. కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయమని అన్నారు. ఇప్పుడు మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. అలాగే విద్యార్థులకు ప్రధాని మోడీ క్షమాపణ చెప్పాలనీ, నిరసనల సందర్భంగా పోలీసు హింసపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఓ వీడియో సందేశం ద్వారా స్పందించారు. దేశవ్యాప్తంగా నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై ఆందోళనలు నిర్వహించిన విద్యార్థులను అభినందించారు. "ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా భారత విద్యా వ్యవస్థను పునర్నిర్మించే దిశగా ఒక పెద్ద అడుగు. దేశవ్యాప్తంగా పోరాడిన ప్రతి విద్యార్థికి అభినందనలు. మిమ్మల్ని చూసి గర్విస్తున్నాం" అని ఆయన అన్నారు.

విద్యార్థుల పట్టుదల వల్లే దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, అలాగే వారి భవిష్యత్తు రక్షించబడిందని రాహుల్ గాంధీ తెలిపారు. నీట్ ప్రశ్నపత్రం లీక్‌పై విద్యార్థులు నిర్వహించిన ఉద్యమం దేశానికి ఒక గొప్ప సందేశం ఇచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో ఒక డిమాండ్ నెరవేరి నప్పటికీ.. ఇంకా రెండు కీలక అంశాలు మిగిలి ఉన్నాయని రాహుల్ గాంధీ అన్నారు. దేశ యువత పట్ల గౌరవం చూపుతూ ప్రధాని మోడీ విద్యార్థులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలోని రైతులు, కార్మికులు, పేదలు, అలాగే ప్రభుత్వం అణచివేస్తోందని భావిస్తున్న ఇతర వర్గాల ప్రజలు కూడా రాజ్యాంగబద్ధ మార్గంలో తమ హక్కుల కోసం పోరాడాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. "గౌరవం కోసం, హక్కుల కోసం రాజ్యాంగబద్ధంగా నిలబడటమే నిజమైన ధైర్యం" అని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన రాహుల్ గాంధీ.. ఇప్పుడు ఈ ప్రభుత్వాన్ని తొలగించాల్సిన సమయం వచ్చిందనీ, భయపడొద్దని అన్నారు.

### 60 దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు

## భారత్‌కు ఊరట



**వాషింగ్టన్, జూలై 26 :** వెట్టి చాకిరీ ద్వారా తయారుచేసిన వస్తువుల దిగుమతులపై సరైన నిషేధం అమలు చేయడం లేదనే ఆరోపణలతో అమెరికా సంచలన నిర్ణయం తీసుకుంది. భారత్ సహా దాదాపు 60 భాగస్వామ్య దేశాల నుంచి వచ్చే దిగుమతులపై 10 శాతం నుంచి 12.5 శాతం వరకు కొత్త సుంకాలను విధిస్తున్నట్టు అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. తాత్కాలికంగా విధించిన 10 శాతం గ్లోబల్ టారిఫ్‌ల గడువు శుక్రవారంతో ముగియనుండటంతో ట్రేడ్ యాక్ట్ 1974 లోని 'సెక్షన్ 301' ప్రకారం ఈ కఠినమైన సుంకాలను అమల్లోకి తెచ్చారు.

ప్రారంభంలో భారత్‌పై 12.5 శాతం టారిఫ్ విధించాలని ప్రతిపాదించినప్పటికీ.. వెట్టి చాకిరీ నిరోధక చట్టాల అమలును భారత్ వేగవంతం చేయడంతో ఈ పన్నును 10 శాతానికి తగ్గించారు. చమురు, సహజ వాయువు, ఎరువుల దిగుమతులకు, అలాగే యూఎస్‌మెక్సికోకెనడా వాణిజ్య ఒప్పందం పరిధిలోకి వచ్చే వస్తువులకు ఈ పన్నుల నుంచి మినహాయింపు ఇచ్చారు. వివిధ దేశాలు తీసుకుంటున్న చర్యల ఆధారంగా ఈ సుంకాల శాతాన్ని నిర్ణయించారు. భారత్, బ్రిటన్, కెనడా, మెక్సికో, ఇండోనేషియా వంటి దేశాలకు 10 శాతం సుంకాన్ని వర్తింపజేయగా, చైనా సహా ఇతర 38 దేశాలకు 12.5 శాతం సుంకాన్ని ఖరారు చేశారు. ఇక ఈ సుంకాలపై యూఎస్ వాణిజ్య ప్రతినిధి జెమిసన్ గ్రీర్ మాట్లాడుతూ.. అమెరికాలో దాదాపు శతాబ్ద కాలంగా వెట్టిచాకిరిపై నిషేధం ఉందన్నారు. దీన్ని కఠినంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ చర్య మానవ హక్కుల ఉల్లంఘనను సరిదిద్దడంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా కార్మికుల సంక్షేమాన్ని మెరుగుపరచడానికి తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు.అయితే, మునుపటి సుంకాల గడువు ముగిసే సమయానికే సరిగ్గా ఈ కొత్త సుంకాలను తీసుకురావడంపై వస్తున్న విమర్శలను అమెరికా అధికార యంత్రాంగం తోసిపుచ్చింది. ట్రంప్ తన వ్యాపార విధాన లక్ష్యాలను సాధించడానికి తన వద్ద ఉన్న అన్ని సాధనాలను ఎప్పుడూ ఉపయోగిస్తారని తెలిపింది.

## హెచ్1బీ వీసా రుసుము రద్దుపై స్టే

- అప్పీల్స్ కోర్టు నిరాకరణ
- బిల్లును ప్రతిపాదించిన అమెరికా సెనెటర్
- దిగువ కోర్టు ఆదేశాలే అమల్లోకి



**వాషింగ్టన్, జూలై 26(ఎ.ఎం.ఎస్) :** హెచ్1బీ వీసాల జారీని మూడు సంవత్సరాల పాటు నిలిపివేయాలని కోరుతూ రిపబ్లికన్ సెనెటర్ టిమ్ షీహీ చట్టసభలో బిల్లును ప్రవేశపెట్టారు. ప్రతి హెచ్1బీ వీసా పిటిషన్‌పై విధించే లక్ష డాలర్ల రుసుమును తిరిగి ప్రవేశపెట్టాలని కూడా అందులో కోరారు. గతంలో ట్రంప్ ప్రభుత్వం విధించిన ఈ రుసుమును ఫెడరల్ కోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ కార్మికుల నియామకం కోసం అమెరికా కంపెనీలు ఈ వీసా కార్యక్రమాన్ని ఉపయోగించుకుంటారు. తాజా ప్రతిపాదన ఈ కార్యక్రమంలో భారీ మార్పులను కోరుతోంది. అమెరికా కార్మికుల హక్కులను సులభంగా ఉల్లంఘిస్తున్న ఈ వీసాలను జారీ చేయకూడదని సెనెటర్ టిమ్ షీహీ చెప్పారు. హెచ్1బీ వీసా కార్యక్రమం ప్రత్యేకమైన, భర్తీ చేయడం కష్టమైన ఉద్యోగాలలో కార్మికుల కొరతను తీర్చడానికి ఉద్దేశించిందని, అంతేకానీ అర్హత కలిగిన, కష్టపడి పనిచేసే అమెరికన్ల స్థానంలో చౌకగా విదేశీ ఉద్యోగులను నియమించుకోవడానికి ఉపయోగపడేది కాదని టిమ్ అన్నారు. తాను ప్రతిపాదించిన బిల్లు ఉద్యోగుల రక్షణ చర్యలను బలోపేతం చేస్తుందని, జాతీయ భద్రతా ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా దేశీయ కార్మికులకు మేలు చేస్తుందని తెలిపారు. అమెరికా ఉద్యోగులకు ఎదురయ్యే ముప్పును నివారించడంలో తాను ప్రతిపాదించిన బిల్లు కీలకమైన, ముందు చూపుతో కూడిన చర్య అనిటిమ్ షీహీ చెప్పారు.

అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ కార్మికుల కోసం జారీ చేసే కొత్త హెచ్1బీ వీసాలపై లక్ష డాలర్ల రుసుమును వసూలు చేయాలన్న ట్రంప్ ప్రభుత్వ నిర్ణయాన్ని కొట్టివేస్తూ దిగువ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇవ్వడానికి అమెరికా ఫెడరల్ అప్పీల్స్ కోర్టు నిరాకరించింది. స్టే కోసం ట్రంప్ ప్రభుత్వం దాఖలు చేసిన అభ్యర్థనను బోస్టన్‌లోని ఫస్ట్ సర్క్యూట్ కోర్ట్ ఆఫ్ అప్పీల్స్‌కు చెందిన త్రిసభ్య ధర్మాసనం తిరస్కరించింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన రుసుముకు కాంగ్రెస్ అనుమతి లేదని, అది చట్టవిరుద్ధమైన ఫీజు అని అమెరికా డిస్ట్రిక్ట్ జడ్జి లియో టి.సోరోకిన్ గత నెల 8న తీర్పు ఇచ్చారు. దీనిపై స్టే కోరుతూ ప్రభుత్వం అప్పీలు చేసింది. 'ఇక్కడ ప్రశ్న రుసుమును విధించే అధికారాన్ని ప్రభుత్వానికి కాంగ్రెస్ అప్పగించవచ్చా లేదా అన్నది కాదు. అసలు కాంగ్రెస్ ఆ పని చేసిందా లేదా అన్నదే ప్రశ్న' అని డెమొక్రాట్ల పాలనలోని 20 రాష్ట్రాల న్యాయవాదులు చేసిన వాదనతో న్యాయస్థానం ఏకీభవించింది.

కొత్తగా హెచ్1బీ వీసా పొందాలంటే లక్ష డాలర్ల రుసుము చెల్లించాల్సిందేనంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత సంవత్సరం సెప్టెంబరులో ఓ ఆదేశాన్ని జారీ చేశారు. నైపుణ్యం అవసరమయ్యే ప్రత్యేక వృత్తులలో విదేశీ కార్మికులను నియమించుకోవడానికి దేశీయ కంపెనీలను అనుమతించే నాన్‌ఇమ్మిగ్రెంట్ వీసా అయిన హెచ్1బీ. అమెరికాకు చెందిన టెక్నాలజీ కంపెనీలు భారత్, చైనా వంటి దేశాల నుంచి ప్రతి ఏటా పది వేల మంది ఉద్యోగులను నియమించుకోవడానికి ఈ వీసా కార్యక్రమం ఉపయోగపడుతోంది. అమెరికా ప్రభుత్వం ప్రతి ఏటా అరవై ఐదు వేల హెచ్1బీ వీసాలతో పాటు ఉన్నత విద్యార్హతలు కలిగిన విదేశీ కార్మికుల కోసం మరో ఇరవై వేల వీసాలను మంజూరు చేస్తోంది. ఈ వీసాలకు సాధారణంగా రెండు వేల నుంచి ఐదు వేల డాలర్ల వరకూ ఫీజు ఉంటుంది. 1989వ సంవత్సరపు అమెరికా సుప్రీంకోర్టు తీర్పును అప్పీల్స్ కోర్టు తన ఉత్తర్వులలో ప్రస్తావించింది. ఆర్థిక భారాన్ని మోపాలంటే ప్రభుత్వం విధిగా కాంగ్రెస్ అనుమతి తీసుకోవాలని ఆ తీర్పు స్పష్టం చేసిందని, అయితే ఈ కేసులో ఆ అనుమతి ఎందుకు అవసరం లేదో ట్రంప్ ప్రభుత్వం వివరించలేదని తెలిపింది. స్టే విధించినంత మాత్రాన పిటిషన్ దాఖలు చేసిన రాష్ట్రాలకు గణనీయమైన నష్టమేమీ జరగబోదని నిరూపించడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పింది. అప్పీల్స్ కోర్టు ఇచ్చిన తాజా ఉత్తర్వుల ప్రకారం... తుది తీర్పు వచ్చే వరకూ లక్ష డాలర్ల రుసుముకు వ్యతిరేకంగా దిగువ కోర్టు ఇచ్చిన ఆదేశాలే అమలులో ఉంటాయి.

**కొత్తగా హెచ్-1బీ వీసా పొందాలంటే లక్ష డాలర్ల రుసుము చెల్లించాల్సిందేనంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత సంవత్సరం సెప్టెంబరులో ఓ ఆదేశాన్ని జారీ చేశారు. నైపుణ్యం అవసరమయ్యే ప్రత్యేక వృత్తులలో విదేశీ కార్మికులను నియమించుకోవడానికి దేశీయ కంపెనీలను అనుమతించే నాన్-ఇమ్మిగ్రెంట్ వీసా అయిన హెచ్-1బీ. అమెరికాకు చెందిన టెక్నాలజీ కంపెనీలు భారత్, చైనా వంటి దేశాల నుంచి ప్రతి ఏటా పది వేల మంది ఉద్యోగులను నియమించుకోవడానికి ఈ వీసా కార్యక్రమం**

## పలు మెట్రో మార్గాల మూసివేత



- జెన్ జీ ఆందోళనలతో హీటెక్కిన రాజధాని

**న్యూఢిల్లీ, జూలై 26 (ఎ.ఎం.ఎస్):** జెన్ జీ ఆందోళనలతో ఢిల్లీలోని జంతర్ మంతర్ నినాదాలతో మారు మోగింది. వివిధ రాష్ట్రాల నుంచి భారీగా తరలివచ్చిన యువత సీజేపీ తలపెట్టిన పార్లమెంట్ మార్చ్ ను విజయవంతం చేశారు. పోలీసుల నిర్బంధాన్ని ఛేదించుకుంటూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని భీష్మించారు.

అయితే జంతర్ మంతర్ కు యువత రాకుండా మోడీ ప్రభుత్వం అనేక అడ్డంకులు సృష్టించింది. పార్లమెంట్ తో పాటు జంతర్ మంతర్ కు చేరుకునే పలు మెట్రో మార్గాలను మూసివేసింది. శనివారం ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రి పదవీకి రాజీనామా చేయడంతో యువత ఆందోళనలు విరమించారు. ఈ నేపథ్యంలో ఆదివారం మూసివేసిన ఆయా మెట్రో మార్గాలను పునరుద్ధరించారు. ఢిల్లీలోని 18 కీలక స్టేషన్లలో ప్రయాణీకుల సేవలకు తిరిగి తెరుచుకున్నాయి.ఢిల్లీ మెట్రో నెట్‌వర్క్‌లోని అన్ని స్టేషన్లు ప్రయాణీకుల సేవలకు అందుబాటులో ఉన్నాయి" అని డీఎంఆర్‌సీ లో ఒక పోస్ట్‌లో పేర్కొంది.

## ద్వీపకల్పంలో మంటలు


- క్యాప్ ఫెర్రెట్ లో ఘటన
- పడవల్లో స్థానికుల తరలింపు
- స్పెయిన్ లో జాతీయ ఎమర్జెన్సీ



**పారిస్, జూలై 26 :** ఫ్రాన్స్, స్పెయిన్ లలో కార్చిచ్చు తీవ్ర విధ్వంసం సృష్టిస్తోంది. క్యాప్ ఫెర్రెట్ ద్వీపకల్పంలో భారీగా మంటలు ఎగిసిపడుతున్నాయి. దీంతో అధికారులు అక్కడి ప్రజలను బోట్లలో సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. బోర్డియాక్స్ కు పశ్చిమంగా ఉన్న టూరిస్ట్ స్పాట్ నుంచి ఇప్పటికే వేలాది మందిని తరలించారు. గిరోండే ప్రాంతంలో అటవీ మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తోంది. సౌమెాస్ ప్రాంతంలో కార్చిచ్చు వల్ల సుమారు 21 వేల ఎకరాల అటవీ భూమి దగ్ధమైంది. క్యాప్ ఫెర్రెట్ ద్వీపకల్పం నుంచి ఇప్పటికే 4 వేల మందిని తరలించినట్లు ఫ్రెంచ్ మంత్రి లారెంట్ నూనెజ్ తెలిపారు. సుమారు 80 ఇండ్లు దగ్ధం అయ్యాయి. 50 ఇండ్లు ధ్వంసమయ్యాయి. మరో వైపు స్పెయిన్‌లో జాతీయ ఎమర్జెన్సీని ప్రకటించారు. దేశ రాజధాని మాడ్రిడ్‌కు సమీపం వరకు మంటలు కనిపిస్తున్నాయి. బోర్డో సమీపంలో దాదాపు 60,000 మందిని ఖాళీ చేయించాలని ఫ్రెంచ్ అధి కారులు ఆదేశించడంతో .... ఫ్రాన్స్, స్పెయిన్‌లలో కార్చిచ్చుల కారణంగా సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని చెప్పిన వారి మొత్తం సంఖ్య 2,20,000 దాటింది. నైరుతి ఫ్రాన్స్‌లోని గిరాండ్, లాండెస్ ప్రాంతాల నుంచి సుమారు 2 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సహాయక చర్యల కోసం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ సైన్యాన్ని రంగంలోకి దించారు. ఇదిలా ఉండగా రాజధానికి పశ్చిమాన మూడు చోట్ల చెలరేగిన మంటలు కలిసి ఒకే మంటగా మారడంతో, మాడ్రిడ్ సమీపంలోని మంటలను అదుపు చేయడం అగ్నిమాపక సిబ్బంది సామర్థ్యానికి మించి ఉందని స్పానిష్ అధికారులు హెచ్చరించారు. చరిత్రలోనే ఘోర అగ్నిప్రమాదం : మాడ్రిడ్ ప్రాంతీయ అధ్యక్షురాలు ఇసాబెల్ డియాజ్ అయూసో''అధిక ఉష్ణోగ్రతలు, ఎడతెరిపి లేని వేడిగాలులు, విలీనమవుతున్న అగ్నిప్రమాదాల వంటి 'సంఘటనల పరంపర'ను ఆ ప్రాంతం ఎదుర్కొంటోంది. దీనిని 'ఆ ప్రాంత చరిత్రలోనే అత్యంత ఘోరమైన అగ్నిప్రమాదం'గా మాడ్రిడ్ ప్రాంతీయ అధ్యక్షురాలు ఇసాబెల్ డియాజ్ అయూసో అభివర్ణించారు. స్పెయిన్‌లో, రాజధానికి సుమారు 50 కిలోమీటర్ల (31 మైళ్ల) దూరంలో ఉన్న రోబ్లెడో డి చావెలా, ఫ్రెస్నెడిల్లాస్ డి లా ఒలివియా మున్సిపాలిటీల వైపు కార్చిచ్చులు వ్యాపిస్తున్నాయని స్థానిక అత్యవసర సేవల సిబ్బంది తెలిపారు. "కార్చిచ్చు ఉధృతంగా ఉంది. దానిని అదుపు చేయడం ప్రస్తుతం అగ్నిమాపక సిబ్బంది సామర్థ్యానికి మించి ఉంది" అని మాడ్రిడ్ ప్రాంతీయ ప్రభుత్వ అత్యవసర నిర్వహణ అధిపతి కార్లోస్ నోవిల్లో విలేకరులతో అన్నారు. 'ఆ ప్రాంతంలోని మంటలను ఆర్పడం సాధ్యం కాదు, అందుకే రక్షణ చర్యలు తీసుకుంటున్నాము' అని చెప్పారు. మాడ్రిడ్ ప్రాంతంలో కనీసం 6,000 హెక్టార్ల భూమి అగ్నికి ఆహుతైందని అధికారులు తెలిపారు. అలాగే, ఆవిలా అగ్నిప్రమాదంలో దాదాపు 9,000 హెక్టార్లు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. చాపినేరియా, నవాస్ డెల్ రే, కోల్మెనార్ డెల్ అరోయో, ఫ్రెస్నెడిల్లాస్ డి లా ఒలివా, మెల్లా, జర్జాలెజోతో సహా ఎనిమిది మున్సిపాలిటీలు ఖాళీ అయ్యాయి. శాన్ మార్టిన్ డి వాల్డిగ్లెసియాస్, పెలాయోస్ డి లా ప్రెసా, విల్లా డెల్ ప్రాడోతో సహా అనేక ఇతర పట్టణాలు లాక్‌డౌన్‌లో ఉన్నాయి. శనివారం తెల్లవారుజామున, ముందుజాగ్రత్త చర్యగా బోర్డో సమీపంలోని నాలుగు పట్టణాలను అధికారులు ఖాళీ చేయించారు. స్థానిక ప్రిఫెక్ట్ సోఫీ బ్రోకాస్ "XXL ఫైర్"గా అభివర్ణించిన గిరాండే అగ్నిప్రమాదం ... 19,000 హెక్టార్లకు పైగా (46,000 ఎకరాల) అటవీ ప్రాంతాన్ని దహించివేసి, సుమారు 80 ఇండ్లను నాశనం చేసింది. ప్రముఖ పర్యాటక ప్రాంతమైన నైరుతి తీరంలోని క్యాప్ ఫెర్రెట్ ద్వీపకల్పాన్ని మంటలు చుట్టుముట్టడంతో, అధికారులు ఆ ద్వీపకల్పాన్ని పూర్తిగా ఖాళీ చేయించారు. ఈ ప్రాంతంలో ఏడాది పొడవునా దాదాపు 8,000 మంది జనాభా ఉంటారు,.కానీ వేసవి సెలవుల కాలంలో ఈ సంఖ్య 10 రెట్లు పెరగవచ్చు. 2022లో ఈ ప్రాంతాన్ని తాకిన వినాశకరమైన అగ్నిప్రమాదాల కంటే ఇప్పుడు పరిస్థితులు మరింత తీవ్రంగా ఉన్నాయని, కరువు వేడిగాలులు కారణంగా రాత్రంతా మంటలు వ్యాపించడం కొనసాగిందని అగ్నిమాపక, రెస్క్యూ చీఫ్ మార్క్ వెర్ములెన్ అన్నారు. "ఇంతటి తీవ్రమైన సంవహన అగ్నిప్రమాదాన్ని మేము ఎన్నడూ చూడలేదు," అని ఫ్రాన్స్ అంతర్గత వ్యవహారాల మంత్రి లారెంట్ నునెజ్ ఫ్రెంచ్ బ్రాడ్‌కాస్టర్ TF1తో అన్నారు. ఈ ఘటనలో సుమారు 50 మంది అగ్నిమాపక సిబ్బంది గాయపడ్డారని కూడా ఆయన తెలిపారు. వందలాది మందిని పడవల ద్వారా క్యాప్ ఫెర్రెట్ ద్వీపకల్పం నుండి తరలించగా, మరికొందరు రోడ్డు మార్గంలో బయలుదేరారు. మరింత దక్షిణంగా, లాండెస్ ప్రాంతంలోని బిస్కరోస్సే సమీపంలో చెలరేగిన మరో కార్చిచ్చు కారణంగా 23,000 మందికి పైగా ప్రజలు తమ ఇండ్లు, క్యాంప్‌సైట్‌లు, ఒక నర్సింగ్ హోమ్, ఒక వేసవి శిబిరాన్ని ఖాళీ చేయాల్సి వచ్చింది.

## చైనా గణిత శాస్త్రవేత్తలకు అత్యున్నత పురస్కారం

- పదివేల డాలర్ల చొప్పన బహుమతి
- సోషల్ మీడియాలో ప్రశంసలు



**బీజింగ్, జూలై 26:** చైనాకు చెందిన ఇద్దరు విద్యావేత్తలు గణితశాస్త్రంలో తొలిసారిగా ప్రపంచ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. చైనా గణిత శాస్త్రవేత్తలు హాంగ్ వాంగ్, యు డెంగ్‌తో పాటు అమెరికాకు చెందిన జాన్ పార్డన్, కెనడాకు చెందిన జాసన్ సిమెర్మాన్ కూడా ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. వీరు పదివేల ఐదు వందల డాలర్ల చొప్పున నగదు బహుమతి అందుకున్నారు. శతాబ్దానికి పైగా గణిత శాస్త్రవేత్తలను తికమక పెడుతున్న సమస్యలను పరిష్కరించినం దుకు చైనీయులు ఈ పురస్కారానికి ఎంపికయ్యారు. అమెరికా, ఫ్రాన్స్‌లలో విద్యాబోధన చేస్తున్న వాంగ్ (35) ఈ గౌరవాన్ని అందుకున్న మూడో మహిళగా నిలిచారు. కృత్రిమ మేధ (ఏఐ) విసురుతున్న సవాళ్లు రోజురోజూ పెరుగుతున్న నేపథ్యంలో గణితశాస్త్రంలో నోబెల్‌కు సమానమైనదిగా భావించే ఫీల్డ్ మెడల్‌ను గురువారం అమెరికాలో వీరికి ప్రదానం చేశారు. కాగా చైనా సామాజిక మాధ్యమాలలో శాస్త్రవేత్తల ప్రతిభను ప్రశంసిస్తూ పోస్టులు వెలువడుతున్నాయి. వీబో నుంచి రెడ్‌నోట్ వరకూ వివిధ సోషల్ మీడియా వేదికలలో ఈ పోస్టులను లక్షలాదిగా తిలకిస్తున్నారు.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## వ్యక్తిపై పెట్రోల్ పోసి సజీవ దహనం: ఏడుగురు నిందితుల అరెస్ట్

**పాత కక్షలు, రాజకీయ విభేదాలే కారణం**

**– కేసు వివరాలు వెల్లడించిన వరంగల్ సీపీ ఎన్. శ్వేత**



**వరంగల్ క్రైం, జులై 26 (వుదయం ప్రతినిధి) :**

రాజకీయ ప్రాధాన్యతను దెబ్బతీస్తున్నాడనే అనుమానం, పాత కక్షలను మనసులో ఉంచుకుని ఓ వ్యక్తిపై పెట్రోల్ పోసి దారుణంగా హత్య చేసిన ఘటనలో ఏడుగురు నిందితులను గీసుగొండ పోలీసులు అరెస్ట్ చేసి జుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మరొక నిందితుడి కోసం గాలిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత మీడియాకు వెల్లడించారు. వరంగల్జిల్లా ఏనుమాముల ఎన్.టి.ఆర్ నగర్‌కు చెందిన అడుపు మహేష్ (45) వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బాలాజీ నగర్‌కు చెందిన పత్తి కుమారస్వామి అలియాస్ కుమార్ (ప్రధాన నిందితుడు) గతంలో ఓ హత్య కేసులో యావజ్జీవ శిక్ష పడి ప్రస్తుతం బెయిల్‌పై బయట ఉన్నాడు. మహేష్ తనపై తప్పుడు ప్రచారం చేస్తూ, స్థానిక ప్రజాప్రతినిధి వద్ద తన రాజకీయ ప్రాధాన్యతను దెబ్బతీస్తున్నాడని కుమార్ కక్ష పెంచుకున్నాడు.ఈ క్రమంలో మహేష్‌ను అంతమొందించేందుకు కుమార్ తన అనుచరులైన గంధం నరేష్, జన్ను మధు, పిట్ల శ్రీనివాస్, సురేష్, లాసాని రామ్ సాయి, టోని సంజయ్య, పోతారం శివకుమార్‌లతో కలసి పథకం వేశాడు. ఈ నెల 18న రాత్రి 9 నుండి 10 గంటల సమయంలో పరిమళ కాలనీ రోడ్ నంబర్ 2 వద్ద మహేష్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించారు. తీవ్రంగా గాయపడిన మహేష్ స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 19న రాత్రి మృతి చెందాడు. మృతుడి భార్య నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో (క్రైమ్ నం: 237/2026) కేసు నమోదు చేశారు. దర్యాప్తు అధికారి విశ్వేశ్వర్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశాయి. పరారీలో ఉన్న సురేష్ అనే నిందితుడి కోసం గాలింపు వేగవంతం చేశారు. కేసు దర్యాప్తును త్వరగా పూర్తి చేసి, న్యాయస్థానం ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చూస్తామని సీపీ తెలిపారు.కేసును వేగంగా ఛేదించి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన మామునూరు ఏసీపీ వెంకట్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, దర్యాప్తు అధికారి విశ్వేశ్వర్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు బాబులాల్, సుబ్బారెడ్డి, దేవేందర్, శ్రీధర్‌లతో పాటు గీసుగొండ, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ప్రత్యేకంగా అభినందించారు.

## 27 నుంచి జనగామ జిల్లాలో 'కంటింజెన్సీ విత్తన మేళా'

**3 రోజుల పాటు రైతు వేదికలలో ప్రత్యామ్నాయ విత్తనాల విక్రయం**

**రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి–**

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ, జులై 26 (వుదయం ప్రతినిధి) :**

ప్రస్తుత ఖరీఫ్ సీజన్ వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, రైతులు కేవలం వరి పంటపైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించేందుకు జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఇందులో భాగంగా జులై 27 (సోమవారం) ఉదయం 10:00 గంటల నుంచి జులై 29 వరకు మూడు రోజుల పాటు జిల్లాలోని ఎంపిక చేసిన రైతు వేదికలలో 'కంటింజెన్సీ విత్తన మేళా' నిర్వహిస్తున్నట్లు ఆదివారం రోజున ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎంపిక చేసిన రైతు వేదికలు:జిల్లాలోని బచ్చన్నపేట, మల్కాపూర్ (చిల్పూర్), దేవరుప్పుల, స్టేషన్ ఘనపూర్, ఓబుల్‌కేశవాపూర్ (జనగామ),ఏడునూతుల (కొడకండ్ల), బండ్లగూడెం (లింగాలఘన్‌పూర్), నర్మెట్ట, పాలకుర్తి, రఘునాథపల్లి, జఫర్‌గడ్, తరిగొప్పుల రైతు వేదికలలో ఈ మేళా అందుబాటులో ఉంటుంది.వివిధ విత్తన సంస్థలు, సహకార సంఘాలు, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ప్రత్యేక స్టాళ్లలో కంది, పెసర, మినుము, నువ్వులు, జొన్న, మొక్కజొన్న, సజ్జలు, కొర్రలు, రాగులు వంటి నాణ్యమైన ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయి. అధికారుల సాంకేతిక సలహాలు: పంటల ఎంపిక, విత్తన మోతాదు, సాగు యాజమాన్య పద్ధతులు మరియు ప్రభుత్వ పథకాలపై వ్యవసాయ అధికారులు రైతులకు నేరుగా అవగాహన కల్పిస్తారు.రైతులు కోరుకున్న విత్తన రకం నిర్దిష్ట రైతు వేదికలో లేనట్లయితే, వ్యవసాయ శాఖ ద్వారా ఇతర కేంద్రాల నుంచి తెప్పించి అందించేలా ఏర్పాట్లు చేశారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని, ఈ 3 రోజుల విత్తన మేళాను జిల్లా రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు.

## సాగు తాగు నీరు ఇవ్వకుంటే నిరాహార దీక్ష చేస్తా.... మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ, జులై 26(వుదయం)**

కోదాడ మండల పరిధిలోని గణపవరం స్టేజ్ వద్ద బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించినసంక్షోభంలో వ్యవసాయం మహా ధర్నా కార్యక్రమానికి కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లంమల్లయ్య యాదవ్ పాల్గొని మాట్లాడారు. కే సి ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 24గంటలు విద్యుత్ సరఫరా జరిగిందని నేడు ఆ పరిస్థితి లేదని అన్నారు. నీటి పారుదల శాఖ మంత్రి సొంత నియోజకవర్గానికి సాగర్ నీళ్లు ఇవ్వకుండా పక్కా జిల్లాకు తరించుకుపోయారంటే ఆయనకు నియోజక వర్గ ప్రజలపై ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందని అన్నారు.లిఫ్ట్ ఇరిగేషన్ పనులు కేవలం కమిషన్ కోసమే తప్ప ప్రజల ప్రయోజనం కోసం కాదని అన్నారు. ప్రజలకు తాగు సాగునీరు వెంటనే అందించకుంటే తాను నిరాహార దీక్ష చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాపుగల్లు గ్రామసర్పంచ్ దొంతగాని అప్పారావు, గణపవరం గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు పొట్ట కిరణ్,తొగర్రాయి మాజీసర్పంచ్ దొంగలలక్ష్మీనారాయణ, రామలక్ష్మీపురం గ్రామ శాఖ అధ్యక్షులు అంజిరెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు వరదారావు,బ్రహ్మం, వేలాద్రి తదితరులు.

## డిఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో కార్డాన్ ఆపరేషన్

**- నేరాల నివారణే లక్ష్యం: ఎస్పీ నరసింహ**



**సూర్యాపేట జులై 26 వుదయం ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు నేరాల నివారణే ధ్యేయంగా పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు.ఇందులో భాగంగా ఆదివారం తెల్లవారుజామున తిరుమలగిరి పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో సూర్యాపేట డిఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో భారీ కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. డిఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో ఆపరేషన్ఈ ముమ్మర తనిఖీల్లో డిఎస్పీతో పాటు 3 మంది సిఐలు, 8 మంది ఎస్ఐలు సహా మొత్తం 80 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. కాలనీలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తుల వేలిముద్రలను బయోమెట్రిక్ పరికరాల ద్వారా పరిశీలించారు. సరైన పత్రాలు లేని 37 మోటార్ సైకిళ్లను, 3 ఆటోలను పోలీసులు సీజ్ చేశారు.డిఎస్పీ ప్రసన్న కుమార్ హెచ్చరికఈ సందర్భంగా డిఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ: "ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడం, వారిలో పోలీసుల పట్ల నమ్మకాన్ని పెంపొందించడం కోసమే ఈ కార్డాన్ సెర్చ్ నిర్వహించాం. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, డ్రగ్స్ సరఫరాను నిరోధించడంతో పాటు కొత్త వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాం" అని తెలిపారు."వాహనదారులు రోడ్డు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి. వాహనాలకు సంబంధించిన అన్ని అనుమతి పత్రాలను కలిగి ఉండాలి. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, తమ ఉజ్వల భవితవ్యం కోసం కష్టపడి పైకి రావాలి" అని పిలుపునిచ్చారు.ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డిఎస్పీ కోరారు.

## ప్రతి రేషన్ కార్డుదారులకు ఈ-కేవైసీ తప్పనిసరి

**పర్వతగిరి తహసీల్దార్ టీ. వెంకటస్వామి**



**పర్వతగిరి, జులై 26 (వుదయం ప్రతినిధి):**

పర్వతగిరి మండలం లోని 33 గ్రామాలలో జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్ ఎఫ్ ఎస్ ఏ), రాష్ట్ర ఆహార భద్రతా కార్డుల (ఎఫ్ ఎస్ సీ) లబ్ధిదారులందరూ తప్పనిసరిగా ఈ–కేవైసీ (ఈ – కె వై సీ) పూర్తి చేయాలని పర్వతగిరి తహసీల్దార్ టీ. వెంకటస్వామి ఆదేశించారు.ఈ ప్రక్రియపై తహసీల్దార్ ముఖ్యాం శాలు వెల్లడించారు.ఉచిత సేవ, లబ్ధిదారులు తమ సమీపంలోని చౌక ధరల దుకాణాన్ని (రేషన్ షాప్) సందర్శించి ఈ–కేవైసీ చేసుకోవచ్చు. దీనికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు.తీసుకెళ్లాల్సిన పత్రాలు, ఒరిజినల్ రేషన్ కార్డు, ఆధార్ కార్డులను రేషన్ షాప్‌కు తీసుకెళ్లాలి.వేలిముద్రలు తప్పనిసరి: కార్డులో పేరు నమోదైన ప్రతి కుటుంబ సభ్యుడూ వ్యక్తిగతంగాఇ–పాస్(ePoS) యంత్రంపై వేలిముద్ర వేయాల్సి ఉంటుంది. ఈ నెల 31.07.2026 లోపు ఈ–కేవైసీ పూర్తి చేయని వారి పేర్లు (యూనిట్లు) రేషన్ కార్డు నుండి తొలగించబడతాయని, అలాగే వారి ఉచిత/రాయితీ సరకుల పంపిణీ నిలిపి వేయబడుతుందని హెచ్చరించారు. రేషన్ పంపిణీలో ఎలాంటి అంతరాయం కలగకుండా ఉండటానికి పౌర సరఫరాల శాఖకు సహకరించి, గడువు లోపు ఈ–కేవైసీని పూర్తి చేయాలని మండల యంత్రాంగం ప్రజలను తహసీల్దార్ కోరారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది త్వరగా కోలుకోవాలని పాకాల రామక్క తల్లికి, ఆలయంలో పూజలు



**ఖానాపురం, జులై 26 (వుదయం ప్రతినిధి):**

నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అనారోగ్యం నుంచి త్వరగా కోలుకొని ప్రజల్లోకి వచ్చి ప్రజలకు సేవలు అందించాలని మండలంలోని కొత్తూరు గ్రామంలోని దుర్గా మల్లేశ్వర ఆలయంలోని హనుమాన్ ఆలయంలోని మాజీ సర్పంచులు జెరిపోతుల వెంకటేశ్వర్లు, పోతురాజు కట్టయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి మాజీ ఎమ్మెల్యే పెద్ది త్వరగా కోలుకోవాలని భగవంతుని కోరుకున్నట్టు వారు తెలిపారు. అలాగే పాకాల సరస్సులోకి గోదావరి జలాలు తీసుకొచ్చి పాకాల రామక్క తల్లి పాదాలను కడిగిన పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్యం నిలకడగా ఉండి త్వరగా కోలుకోవాలని పాకాల సరస్సు చుట్టుపక్క గ్రామాల యువకులు ప్రజలు నాయకులు పాకాల రామప్ప ప్రత్యేక పూజలు చేసి పెద్ది ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూస కుమారస్వామి, జేరిపోతుల కుమారస్వామి, రాకేష్, సాంబయ్యతోపాటు నియోజకవర్గ ఆయా గ్రామాల్లోని ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మాజీ ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి గుండెపోటు

**గ్రీన్ ఛానెల్ ద్వారా హైదరాబాద్ యశోదకు తరలింపు**



**హనుమకొండ, జులై 26 (వుదయం ప్రతినిధి) :**

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం ఉదయం హనుమకొండలోని ఆయన నివాసంలో ఒక్కసారిగా గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటా హుటిన స్థానిక రోహిణి ఆసుపత్రికి తరలించారు. అక్కడ అత్యవసర విభాగంలో వైద్యులు ఆయనకు సీపీఆర్ చేసి ప్రాథమిక చికిత్స అందించారు. ఆరోగ్యం నిలకడ – వదంతులు నమ్మవద్దు:సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై రోహిణి ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. సుదర్శన్ రెడ్డికి గుండెపోటుతో పాటు లంగ్స్ ఇన్ఫెక్షన్ ఉన్నట్లు గుర్తించామని, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తప్పుడు ప్రచారాలను, వదంతులను ఎవరూ నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. పరామర్శించిన కేటీఆర్, హరీశ్ రావు:సుదర్శన్ రెడ్డి అస్వస్థత వార్త తెలిసిన వెంటనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు హనుమకొండకు చేరుకున్నారు. ఆసుపత్రిలో వైద్యులతో మాట్లాడి చికిత్స వివరాలను ఆరా తీశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. గ్రీన్ ఛానెల్‌తో హైదరాబాద్ తరలింపు:మెరుగైన వైద్యం కోసం సుదర్శన్ రెడ్డిని సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ చొరవతో వరంగల్ – హైదరాబాద్ మార్గంలో ప్రత్యేక 'గ్రీన్ ఛానెల్' ఏర్పాటు చేసి, పోలీస్ ఎస్కార్ట్ వాహనాల పర్యవేక్షణలో అంబులెన్స్‌ను వేగంగా తరలించారు. నాయకులు కేటీఆర్, హరీశ్ రావు కూడా అంబులెన్స్ కాన్వాయ్ వెంట హైదరాబాద్‌కు ప్రయాణమయ్యారు. సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## భారీ కల్తీ అల్లం పేస్ట్ తయారీ కేంద్రంపై దాడి అక్రమ తయారీ యూనిట్‌పై కేసు నమోదు



**యదాద్రి భువనగిరి 26-07-2026**

యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, చౌటుప్పల్ డీఎస్పీ శ్రీ మధుసూదన్ రెడ్డి గారి పర్యవేక్షణలో రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎం. రవి, రామన్నపేట ఎస్సై శ్రీ జి. సతీష్ మరియు పోలీసు సిబ్బంది రామన్నపేట సెంటర్‌లో వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అనుమానాస్పదంగా వెళ్తున్న ఒక వ్యాన్‌ను ఆపి తనిఖీ చేయగా, ఎటువంటి చట్టబద్ధ అనుమతులు లేకుండా పెద్ద మొత్తంలో అల్లం పేస్ట్ డబ్బాలను తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహన డ్రైవర్‌ను విచారించగా, ఆ అల్లం పేస్ట్‌ను కీసర ప్రాంతంలోని ఒక తయారీ యూనిట్‌లో తయారు చేసినట్లు వెల్లడించాడు.వెంటనే పోలీసులు ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి కీసరలోని సంబంధిత తయారీ కేంద్రంలో సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో కల్తీ అల్లం పేస్ట్‌ను అక్రమంగా తయారు చేస్తున్నట్లు గుర్తించారు. అనంతరం ప్రాంగణంలో సోదాలు నిర్వహించి, కల్తీ తయారీకి ఉపయోగిస్తున్న ముడి పదార్థాలు, యంత్రాలు, తయారైన అల్లం పేస్ట్ ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే కల్తీ ఆహార పదార్థాల తయారీ, నిల్వ, రవాణా మరియు విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగిస్తుందని హెచ్చరించింది. ప్రజలు కూడా ఆహార పదార్థాల కొనుగోలులో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు లేదా ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం అందించాలని సూచించింది.ఈ చర్యను స్థానిక ప్రజలు అభినందిస్తూ, జిల్లా పోలీసు యంత్రాంగం మరియు ఫుడ్ సేఫ్టీ అధికారుల సమన్వయంతో చేపట్టిన ఈ దాడిని ప్రశంసించారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో రాష్ట్రంలో 4వ స్థానంలో పరకాల..

**కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అభినందనలు**

**పరకాలలో గ్రూపు రాజకీయాలకు తావులేదు..**

**రానున్న ఎన్నికల్లో టీం వర్క్‌తో కాంగ్రెస్ జెండా మరోసారి ఎగురవేస్తాం.**


**పరకాల జులై 26 (వుదయం పరకాల):**

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏలు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, మండల, పట్టణ, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసిన క్లస్టర్ ఇన్‌చార్జీలు, బీఎల్ఏలను నాయకులు, కార్యకర్తలను అభినందించారు. కమిటెడ్‌గా పనిచేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని పరకాల కాంగ్రెస్ శ్రేణులు నిరూపించాయని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే రెట్టింపు ఉత్సాహంతో నాయకులు, కార్యకర్తలు పనిచేశారని, పార్టీ అధిష్టానం నిర్ణయమే సుప్రీమని స్పష్టం చేశారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, పార్టీ, నామినేటెడ్ పదవుల్లో నిబద్ధతతో పనిచేసిన వారికి ప్రాధాన్యం కల్పిస్తామని తెలిపారు. నిజాయితీగా, గౌరవంగా పనిచేసేవారే తనతో ఉండాలని, డబ్బు రాజకీయాలకు ప్రాధాన్యం ఇచ్చేవారు దూరంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచేలా పరకాలలో ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు చేస్తామని, రైతు సహకార సంఘాలను బలోపేతం చేయడంతో పాటు సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. వచ్చే రెండేళ్లలో రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు, నాణ్యమైన విత్తనాలు సబ్సిడీపై అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు.



శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియలో పరకాల నాలుగో స్థానం సాధించడం గర్వకారణమన్నారు. ఈ విజయానికి కృషి చేసిన బీఎల్ఏలు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, మండల అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, పార్టీ చేసి అన్ని మండలాల్లో 100 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి చేశారని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లోనూ ఇదే ఐక్యతతో టీంగా పనిచేసి పరకాల గడ్డపై మరోసారి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.పరకాల నియోజకవర్గంలో గ్రూపు రాజకీయాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబో

## భగీరథ వాకర్స్ అసోసియేషన్ హరిత హారం కార్యక్రమం



**హసన్ పర్తి జులై26 (వుదయం ప్రతినిధి):**

భగీరథ వాకర్స్ అసోసియేషన్ హసన్ పర్తి ఆధ్వర్యంలో హరిత హారం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భగీరథ (సౌదరికుంట) కట్ట పై 25 మామిడి మొక్కలు, రెండువేల అల్లనేరేడు గింజలను, జామ గింజలను షీడ్ బాల్స్ గా తయారుచేసి కట్టకు ఇరువైపులా చల్లారు. అదేవిధంగా కట్టకు ఇరువైపులా పెరిగిన చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా వాకర్స్ అధ్యక్షుడు కందుకూరి చంద్రమోహన్ మాట్లాడుతూ భగీరథ కట్ట పై ఉదయము 96 మంది, సాయంత్రము 34 మంది వాకింగ్ చేస్తున్నారని, వాకర్స్ కు స్వచ్ఛమైన గాలితో పాటు ఆహ్లాదకరమైన వాతావరణము ఉండేలాగా చెట్లను నాటడమే కాకుండా గ్రౌండ్ ను కూడా చదను చేపించడము జరిదిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి విశ్వేశ్వర్, మండల బిక్షపతి, శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి, మోహన్, శ్రీనివాస్, ఇమ్మడి రాజేందర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**యదాద్రి భువనగిరి 26-07-2026**

ఆషాఢ మాస బోనాల ఉత్సవాల సందర్భంగా భువనగిరి పట్టణంలో కుమ్మరి కులస్థులు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన సామూహిక బోనాల మహోత్సవంలో భువనగిరి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాదూరి నర్సింహా ఆహ్వానం మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. ఇలాంటి పండుగలు సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మికత, సాంస్కృతిక విలువలను మరింత పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో భువనగిరి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ శాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కుమ్మరి సంఘం ప్రతినిధులు, మహిళలు, భక్తులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మహిళలు జీవనోపాదులను పెంపొందించుకోవాలి

**ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి**

**రెగ్యులర్ సమావేశాలతోనే పారదర్శకత సాధ్యం**

**సెర్ప్- డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య**



**పర్వతగిరి జులై 26 (వుదయం ప్రతినిధి):**

మహిళలు గ్రామైక్య సంఘాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న వివిధ రకాల పథకాలను వినియోగించుకొని జీవనోపాదులను పెంపొందించుకోవాలని సెర్ప్–డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య అన్నారు. ఆదివారం మండలంలోని చౌటపల్లి గ్రామంలో వసుంధర రుద్రమదేవి మహాత్మా గాంధీ గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వివో మహాసభలకు హాజరై మాట్లాడారు. మహిళలు క్రమం తప్పకుండా నెలసరి సమావేశాలు ఏర్పాటు చేసుకొని సమావేశంలోనే లావాదేవీలు జరుపుకొని, శిక్షణ పొందిన బుక్కు కీపర్ చేత పుస్తక నిర్వహణ జరిపినట్లయితే ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకత ఏర్పడుతుందని తెలిపారు. ప్రతిఒక్కరూ విషయపరిజ్ఞానాన్ని పెంపొందించుకొని ఆర్థిక సుస్థిరత సాధించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ నివారణకు పాటుపడుతూ ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించుటకు కృషి చేయాలని అన్నారు. ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో సంభవిస్తున్న వర్షాభా వ పరిస్థితుల్లో కనుగుణంగా ప్రతి ఒక్క రు ప్రతి నీటిచుక్కను ఒడిసి పెట్టి భూగర్భ జలాల నీటిమట్టని పెంచుట కొరకు ఇంటింటికి ఇంకుడు గుంత, వ్యవసాయ భూముల వద్ద నీటి కుంటలను, బోరు బావుల వద్ద రీఛార్జ్ ఫిట్స్ నిర్మించుకోవాలని కోరారు. అర్హత గల నిరుద్యోగ మహిళలకు సంస్కృతిక విహార హసన్పర్తి నందు బ్యూటీ పార్లర్, కుట్టు మిషన్ పై ఉచిత శిక్షణ, భోజన, వసతి సౌకర్యం ఉంటుందని తెలిపారు ఆసక్తి గల అభ్య ర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కరీంనగర్ | అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## ఘనంగా గాంధారి ఖిల్లా మైసమ్మ బోనాల జాతర...



**మంచిర్యాల/ రామకృష్ణాపూర్/ జూలై 26 (వుదయం ప్రతినిధి)**

దప్పు చప్పుళ్లతో గిరిజన సంప్రదాయాల మధ్య గాంధారి ఖిల్లా మైసమ్మ బోనాల జాతరను ఆదివాసి, గిరిజన, నాయక్ పోడ్ వంశస్థులు, ప్రజలు పెద్ద ఎత్తున అమ్మ వారికి బోనాలు సమర్పించి జాతర నిర్వహించారు. గాంధారి ఖిల్లా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. మహిళలంతా ఖిల్లా కింద బోనాలను తయారు చేసి ఖిల్లా పై కొలువై ఉన్న అమ్మవారి దగ్గరకు దప్పు చప్పుళ్లతో వెళ్ళి నైవేద్యాలు సమర్పించారు. గిరిజన, నాయక్ పోడ్ ఆరాధ్యదైవమైన మైసమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తులంతా అమ్మవారికి మొక్కులు తీర్చుకుని కోళ్లను, మేకలను బలిచ్చిన తర్వాత జాతరను ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం మైసమ్మ బోనాల జాతరను కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మైసమ్మ తల్లి పాట ను ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి, బిఆర్ఎస్ నాయకులు రాజా రమేష్, కౌన్సిలర్లు భూమన్న గౌడ్, ఆర్నె సంధ్యారాణి, బబ్బెర స్వర్ణలత, బిఆర్ఎస్ నాయకులు,ఆదివాసీ నాయకులు, గిరిజన సభ్యులు, నాయక్ పోడ్ వంశస్థులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉత్తర తెలంగాణకు గగనద్వారంగా ఆదిలాబాద్

**రూ.2,278.14 కోట్లకు గ్రీన్‌సిగ్నల్**

**2,009 ఎకరాల భూసేకరణకు జీవో**

**జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌గా అభివృద్ధి**

**ఫలించిన ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ కృషి**




**ఆదిలాబాద్ (వుదయం ప్రతినిధి) జూలై 26:**

ఉత్తర తెలంగాణ అభివృద్ధికి గేట్‌వేగా నిలిచే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు ప్రాజెక్టు కార్యరూపం దాల్చే దిశగా కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ, మౌలిక వసతుల కల్పన కోసం రూ.2,278.14కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం జీవో ఎంఎస్ నెం.36ను జారీ చేసింది.ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న ఆదిలాబాద్ విమానాశ్రయం ఇక వేగంగా ముందుకు సాగనుంది. భారత వాయుసేన (IAF), ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (AAI), పౌర విమానయాన శాఖల సమన్వయంతో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌గా ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నారు. 2,009 ఎకరాల భూసేకరణకు గ్రీన్‌సిగ్నల్ ప్రాజెక్టు కోసం మొత్తం 2,009.23 ఎకరాల భూమిని సేకరించాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. ఇందులో భారత వాయుసేన అవసరాల కోసం 1,609.23 ఎకరాలు, సివిల్ ఏవియేషన్ ఎన్‌క్లేవ్, ప్రయాణికుల సేవలు, కార్గో, ఎంఆర్‌వో (MRO), హ్యాంగర్లు తదితర అవసరాల కోసం 400 ఎకరాలు కేటాయించారు.గతంలో 700 ఎకరాలకు ఇచ్చిన భూసేకరణ ఆదేశాలను రద్దు చేసి, తాజా అవసరాలకు అనుగుణంగా విస్తృత స్థాయిలో భూసేకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అడ్డంకుల తొలగింపునకు భారీ నిధులు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అడ్డుగా ఉన్న రహదారులు, 765 కేవీ హైటెన్షన్ టవర్లు, వాగులు, కాలువలు, మిషన్ భగీరథ తాగునీటి పైపులైన్లు, విద్యుత్ స్తంభాల తరలింపుతో పాటు భూసేకరణ, నిర్మాణాల పరిహారం కోసం మొత్తం రూ.2,278.14 కోట్ల పరిపాలనా అనుమతులు ప్రభుత్వం మంజూరు చేసింది. వాయుసేన అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి వాయుసేన నిర్వహించిన సంయుక్త సర్వేలో 9 వేల అడుగుల రన్‌వే అవసరమని గుర్తించారు. దీంతో ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టును పౌర విమాన సేవలతో పాటు వాయుసేన శిక్షణ, కార్గో, ఎంఆర్‌వో సదుపాయాలతో కూడిన ఆధునిక జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌గా తీర్చిదిద్దనున్నారు. ఫలించిన ఎంపీ, ఎమ్మెల్యేల కృషి ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు ప్రాజెక్టు వేగవంతానికి ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ నిరంతరం కృషి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి ప్రాజెక్టు అవసరాన్ని తీసుకెళ్లడంతో పాటు సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ భూసేకరణ, అనుమతుల ప్రక్రియ వేగంగా పూర్తయ్యేలా చొరవ చూపారు. వారి కృషితో పాటు రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఫలితంగా ప్రాజెక్టు కీలక దశకు చేరుకుంది. 2026 చివరి నాటికి భూసేకరణ పూర్తి భూసేకరణతో పాటు అన్ని అడ్డంకుల తొలగింపు పనులను 2026 డిసెంబర్ 31లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది. ఉత్తర తెలంగాణ అభివృద్ధికి కొత్త అధ్యాయం ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణలో పరిశ్రమలు, పర్యాటకం, పెట్టుబడులు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరగనున్నాయి. ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరే దిశగా ఈ నిర్ణయం చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుంది.

## ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి రక్షణ.. ధర్మపురి పోలీసుల సమయస్ఫూర్తి

**భార్యకు వాట్సాప్ వాయిస్ మెసేజ్..**

**రంగంలోకి స్పెషల్ టీమ్.. జియో లొకేషన్ ట్రాకింగ్**

**గోదావరి తీరంలో డ్రామా.. చాకచక్యంగా ప్రాణ రక్షణ**

**ధర్మపురి పోలీసులకు జిల్లా ఎస్పీ అభినందనల జల్లు**



**ధర్మపురి జూలై 26 (వుదయం ప్రతినిధి)**

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలోనూ, అత్యవసర సమయాల్లో చాకచక్యంగా వ్యవహరించడంలోనూ ధర్మపురి పోలీసులు మరోసారి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థ వంతంగా వాడుకుని, గోదావరి ఘాట్ వద్ద ఓ వ్యక్తి ఆత్మహత్య యత్నాన్ని సకాలంలో అడ్డుకొని ప్రాణాలు కాపాడారు.ధర్మపురి మండలం జైన గ్రామానికి చెందిన ఓ వ్యక్తి, తీవ్ర మనస్తాపంతో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయిం చుకు న్నాడు. ఈ క్రమంలోనే తన భార్య వాట్సాప్‌కు నేను ఆత్మహత్య చేసు కోబోతున్నా అంటూ వాయిస్ మెసేజ్ పంపాడు. మెసేజ్ చూసి తీవ్ర ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ధర్మపురి పోలీసులను ఆశ్రయించి సమాచారం అందించారు.విషయం తెలిసిన వెంటనే ధర్మపురి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామ్ నరసింహారెడ్డి తక్షణమే స్పందించారు. ఎస్ఐ మహేష్, కానిస్టేబుల్ కిరణ్‌లతో కూడిన ప్రత్యేక బృందాన్ని రంగంలోకి దింపారు. అతడి ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిం చి, మొబైల్ ఫోన్ టవర్ లొకేషన్‌ను ట్రాక్ చేశారు. అతడు రాయపట్నం గోదావరి ఘాట్ పరిసర ప్రాంతాల్లో ఉన్నట్లు ఆధారాలు లభించాయి.సమయస్ఫూర్తితో వ్యవహరించి ఒక అమాయకుడి ప్రాణాన్ని కాపాడిన సిఐ రాం నరసింహారెడ్డి ఎస్ఐ మహేష్, కానిస్టేబుల్ కిరణ్‌లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా ప్రశంసించారు. పోలీసుల తక్షణ స్పందన, సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకున్న తీరు అభినందనీయమని కొనియాడారు.

## భక్తులతో కిటకిటలాడిన ఆలయం..

### ద్వాదశి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**నిజాంసాగర్ జులై 26 (వుదయం ప్రతినిధి):**

తొలి ఏకాదశి, ద్వాదశి పర్వదినాలను పురస్కరించుకుని ఆదివారం బాన్సువాడ మండలంలోని బైరాపూర్ గ్రామంలోని శ్రీ విఠల్–రుక్మిణి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రపు వెంకటేశం–చంద్రకళ దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకుడు దయానంద్ పాండే మహారాజ్ వేదమంత్రోచ్చారణల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు దయానంద్ పాండే మహారాజ్ మాట్లాడుతూ.. మహారాష్ట్రలోని పండరీపూర్ శ్రీ విఠల్–రుక్మిణి ఆలయం వార్కరి సంప్రదాయానికి ప్రధాన ఆధ్యాత్మిక క్షేత్రమని తెలిపారు. తొలి ఏకాదశి సందర్భంగా మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణతో పాటు పలు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు పండరీపూర్ చేరుకుని చంద్రభాగా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, మరాఠీ భజనలతో స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీ అని వివరించారు.తెలంగాణలోనూ వార్కరి సంప్రదాయాన్ని విస్తరించాలనే లక్ష్యంతో 2018లో బైరాపూర్ గ్రామంలో బాన్సువాడ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ అధ్యక్షుడు ద్రోణపల్లి సతీష్ ప్రత్యేక చొరవతో శ్రీ విఠల్–రుక్మిణి ఆలయ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ద్వాదశి సందర్భంగా ఆలయ అధ్యక్షుడు ద్రోణపల్లి సతీష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్కరి సంప్రదాయ భక్తులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

## ఎలగందులను దత్తత తీసుకుంటా

**ఎలగందుల గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం**

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్ జులై 26 (వుదయం ప్రతినిధి):**

ఎలగందుల గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తాను దత్తత తీసుకుంటానని, గ్రామాన్ని ఎవర్‌గ్రీన్‌గా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు పేర్కొన్నారు గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సంబంధిత మంత్రులతో మాట్లాడి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామంలో బీవీజీ రామ్‌జీ నిధుల ద్వారా రూ.25 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి రాజేందర్‌రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఎలగందుల బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయడానికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నానని తెలిపారు. ఇప్పటికే ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడినట్లు చెప్పారు. అవసరమైన నిధులు మంజూరు చేయించి బ్రిడ్జి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామ చెరువు సమస్యను కూడా శాశ్వతంగా పరిష్కరిస్తామని, చెరువులో పేరుకుపోయిన గ్రానైట్ డస్ట్, సిల్ట్ తొలగింపునకు చర్యలు చేపడతామని తెలిపారు. ముదిరాజ్ సోదరుల ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక దృష్టి సారించామని, ఈ విషయమై ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్, మత్స్యశాఖ అధికారులతో చర్చించినట్లు వెల్లడించారు. ఎలగందుల ముంపు గ్రామమనీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో కొంత అన్యాయం జరిగిందని, అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు ఇప్పించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించేలా కలెక్టర్‌తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకొచ్చి అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఎల్లవేళలా అండగా ఉంటానని ప్రజలకు సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఏ అవసరం ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నిమ్మల అంజన్న మాట్లాడుతూ గ్రామంలోని పేదలకు ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించేందుకు కృషి చేయాలని రాజేందర్‌రావును కోరారు. అలాగే బీవీజీ రామ్‌జీ నిధుల ద్వారా రూ.25 లక్షల సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ఆచరించాలి

**నామస్మరణ కార్యక్రమంలో నాయకుల పిలుపు**



**ధర్మపురి జూలై 26: (వుదయం ప్రతినిధి)**

అణగారిన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వానికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, చిలుముల లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్ సంగీ ఆనంద్ అన్నారు. మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు అరికిల్ల సతీష్ ఆధ్వ ర్యంలో ఆదివారం నిర్వహించిన 'అంబేద్కర్ నామస్మరణ' కార్య క్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాజ్యాంగం ద్వారా దేశ పౌరులందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛ, సామాజిక న్యాయం అందించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. కులమతాలకు అతీతంగా సోదరభావంతో జీవించాలని, యువత రాజ్యాంగ విలువలను అలవర్చుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.సమాజంలో రాజ్యాంగ విలువలు, విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకే ప్రతి ఆదివారం నామస్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు అరికిల్ల సతీష్ తెలిపారు.కార్యక్రమంలో పాల్గొ న్నవారు: అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి పారేపల్లి రాజమ ల్లయ్య, గౌరవ అధ్యక్షులు రాగుల కాంతన్న, ములుగురి రాజన్న, కార్యదర్శి సిగిరి దాసు, నేతకాని సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గం రవీందర్, సీనియర్ నాయకులు ఉప్పారపు రాజనర్సు, దూడ లక్ష్మణ్ తదితరులు.

## 'సర్' పై అప్రమత్తంగా ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



**కామారెడ్డి, జూలై 26 (వుదయం ప్రతినిధి):**

'సర్' పై పార్టీ కార్యకర్తలు, నాయకులు వచ్చేనెల 10 తేదీ వరకు అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సూచించారు. ఆదివారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో కామారెడ్డి మండల, మున్సిపాలిటీ కార్యకర్తల, నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అప్రమత్తంగా ఉంటూ అసలైన ఓటర్ల ఓటు హక్కును కాపాడాలని సూచించారు. బిఎల్ఓ లు ఇచ్చిన దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి అందజేసే విధంగా చూడాలన్నారు. మూడో తేదీ వరకు పూర్తి చేసిన దరఖాస్తులను బిఎల్ఓ అందజేయాలన్నారు. 10వ తేదీన లిస్టును పెట్టడం జరుగుతుందన్నారు. లిస్టును చెక్ చేసి అర్హులైన వారి పేర్లు ఉన్నాయా లేవా చూడాలని అన్నారు.

ఈ సమావేశంలో కౌన్సిలర్ అరికల ప్రభాకర్ యాదవ్, హాఫిజ్, లక్ష్మీనారాయణ, లక్ష్మణ్, పార్టీ నాయకులు కాసర్ల స్వామి, ప్రభాకర్ రెడ్డి, బల్వంత్ రావు, జెర్సీ నర్సింలు, హనుమాన్లు, పోలీస్ కృష్ణాజీరావు, శశికాంత్, పుల్లూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్



**కామారెడ్డి, జూలై 26 (వుదయం ప్రతినిధి):**

కామారెడ్డి పట్టణంలోని 14వ వార్డులో నిర్వహించిన బోనాల పండుగ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సమృద్ధి కలగాలని ప్రార్థించారు.అనంతరం గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించే ఇలాంటి పండుగలు మన సంస్కృతిని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ రాంశెట్టి హర్షిత, కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్లకి సేవ పంచామృతాలతో అభిషేకం ముడుపుల సమర్పణ...

### ఉచిత అమృత నిర్గుండి కషాయం వితరణ...



**జగిత్యాల జులై 26 (వుదయం ప్రతినిధి)**

ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్యనారాయణ స్వామివారికి పంచామృతాలతో అభిషేకం పల్లకి సేవ ముడుపుల సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కషాయ వితరణ చేపట్టారు ఆదివారం సూర్యభగవానుని ప్రత్యేక దినమని ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్యభగవానునికి అంకితమైన పవిత్ర రోజని ఈ రోజున సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యం ఆయుష్మాన్ భవం విజయం ధనం ప్రసిద్ధి లభిస్తాయి అనే విశ్వాసం ఉందని తదియ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సూర్యధరవంత్రి దేవాలయంలో శ్రీ సూర్య భగవానునికి ప్రత్యేక పూజల అనంతరం పల్లకి సేవ నిర్వహించి అమృత నిర్గుండి కషాయం ఉచిత వితరణ చేపట్టడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా భక్తులు సూర్యభగవానునికి ముడుపులు కట్టారు ఈ కార్యక్రమంలో ఫౌండర్ అండ్ చైర్మన్ వద్దగట్ల రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్నాల శ్రీనివాస్ డాక్టర్ ధనుంజయ్ సహాయ కోశాధికారి గోపి స్వాతి కోటగిరి శ్రీనివాస్ భారతాల రాజ సాగర్ వేముల రాజేష్ హరీష్ యంసాని శంకరయ్య కొక్కు తిరుపతి రేగొండ సత్యనారాయణ మహేందర్ సంధ్యా రాణి అర్చకులు నరేష్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చింతామణి చెరువు కట్ట మైసమ్మకు ప్రత్యేక పూజలు

**అమ్మవారి ఆశీస్సులతోనే పట్టణాభివృద్ధి**

**మున్సిపల్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి**



**ధర్మపురి జూలై 26 (వుదయం ప్రతినిధి)**

పట్టణ ప్రజల శ్రేయస్సు, ఆరోగ్యం, సుభిక్షాన్ని కాపాడాలని కోరుతూ మార్కెట్ రోడ్డులోని చింతామణి చెరువు కట్ట వద్ద వెలసిన కట్ట మైసమ్మ అమ్మవారికి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పారిశుద్ధ్య, అభివృద్ధి పనులకు ఉపయోగించే వాహనా లకు చైర్‌పర్సన్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడు తూ.. పట్టణ పరిశుభ్రత, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం సాగడం లో మున్సిపల్ వాహనాల పాత్ర కీలకమైందన్నారు. ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా సిబ్బంది పనిచే యాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ ఇందారపు రామన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గంగాధర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతిని ధులు, మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



## పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కి హృదయపూర్వక అభినందనలు

**పెద్దపల్లి జులై 25 (వుదయం ప్రతినిధి)**

పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల తరపున మరియు సబితం యువ నాయకులు కందుల అశోక్, గుమ్మడి ప్రసాద్, శ్రీరాములు సాయి, తోట శివ, గుమ్మడి మారుతి తరపున శాలువాతో సత్కరించి, పూలబొకే ఇచ్చి అభినందనలు తెలియజేయడం జరిగింది.

పెద్దపల్లి అభివృద్ధికి, ప్రజా సేవకు మీ నాయకత్వం మరింత బలాన్ని ఇస్తుందని ఆశిస్తున్నాం విజ్ఞన్న మీకు మంత్రి హోదా కాదు పెద్దపల్లి ఒక శాఖకు మంత్రి గా చూడాలి పదవి రావాలి ఓదెల మల్లన్నను కోరుకుంటున్నాము.

## రైల్వే అభివృద్ధి పనులకు అవసరమైన భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి : కలెక్టర్

**పెద్దపల్లి, జూలై-25 (వుదయం ప్రతినిధి)**

దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో చేపడుతున్న రైల్వే లైన్ల విస్తరణ, ఆధునీకరణ పనులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీరాములుతో కలిసి దక్షిణ మధ్య రైల్వే, రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలోని ఓదెల, పెద్దపల్లి, రామగుండం, అంతర్గాం మండలాల్లో ప్రతిపాదిత రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు (ROB), రోడ్డు అండర్ బ్రిడ్జిలు (RUB), ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు (FOB) నిర్మాణాలకు సంబంధించిన భూసేకరణ పురోగతిని ★జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష" సమీక్షించారు. రైల్వే లెవల్ క్రాసింగ్‌ల ప్రస్తుత పరిస్థితి, భూసేకరణలో ఎదురవుతున్న అంశాలు, నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను రైల్వే, రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,



రైల్వే అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాలికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ నేపథ్యంలో నిర్మాణ పనులు ఎలాంటి జాప్యం లేకుండా ప్రారంభించేందుకు అవసరమైన భూసేకరణను రెవెన్యూ అధికారులు ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజలకు కనీస ఇబ్బందులు కలగకుండా రైల్వే అధికారులు అలైన్‌మెంట్‌ను ఖరారు చేసి, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేయాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియలో తలెత్తే సమస్యలను పరస్పర సహకారంతో వెంటనే పరిష్కరించి ప్రాజెక్టుల అమలుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.

# మహబూబ్‌నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



## వీరశైవ సమాజం ఆధ్వర్యంలో కూడల సంగం సందర్శన

**సంగారెడ్డి వుదయం**

సంగారెడ్డి జిల్లా వీరశైవ సమాజం ఆధ్వర్యంలో సభ్యులు విహారయాత్రకు వెళ్లారు. ఈ సందర్భంగా కూడల సంగంను సందర్శించి అక్కడి ప్రకృతి అందాలను ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం జిల్లా అధ్యక్షుడు ఇప్ప పల్లి నరసింహులు, గౌరవ సలహాదారు మరే ల్లి అడివప్ప, అందోల్ మండల అధ్యక్షులు అశోక్, సదాశివపేట మండలం అధ్యక్షులు పట్లోల్ల నాగేశ్వర్ పాటిల్, సంగారెడ్డి మండల అధ్యక్షులు, పట్లో ల్ల శివ కుమార్, మహిళ జిల్లా అధ్యక్షు రాలు, పట్లోల్ల అరుణ, ఉప అధ్యక్షు రాలు శారదా, మహిళ లు తదితరులు పాల్గొన్నారు. సమాజ సభ్యులు పరస్పరం ఆత్మీయంగా కలుసుకుని ఆనందంగా గడిపారు.




## పరారైన నిందితుడిని పట్టుకున్న పోలీసులు

- **ప్రభుత్వ ఆసుపత్రి నుంచి తప్పించుకున్న నిందితుడు**
- **కామారెడ్డి రైల్వే స్టేషన్ సమీపంలో అరెస్ట్**

**వుదయం, సిద్దిపేట ప్రతినిధి:**

సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి నుంచి పోలీసుల కస్టడీ నుంచి పరారైన నిందితుడిని సిద్దిపేట పోలీసులు కేవలం 24 గంటల్లోనే అదుపులోకి తీసుకున్నారు. శనివారం సాధారణ వైద్య పరీక్షల కోసం నిందితుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చిన సమయంలో, పోలీసు వ్యాన్‌లో ఉన్న అతడు చేతులకు వేసిన సంకెళ్లను ఊడదీసుకుని అత్యవసర ద్వారం ద్వారా బయటకు దూకి, సమీపంలోని సందులోంచి పారిపోయాడు. అనంతరం కోమటిచెరువు కట్టపై ఉన్న ఓ మోటార్‌సైకిల్‌ను దొంగిలించి అక్కడి నుంచి పరారయ్యాడు. ఘటనపై వెంటనే స్పందించిన సిద్దిపేట పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, సీసీటీవీ ఫుటేజీలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఇతర ఆధారాల సహాయంతో విస్తృతంగా గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో కామారెడ్డి రైల్వే స్టేషన్ సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పరారైన నిందితుడిని చాకచక్యంగా గుర్తించి అరెస్టు చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ అభినందించారు. వారి సమయస్ఫూర్తి, సమన్వయం, విధి నిర్వహణలో చూపిన నిబద్ధతను ప్రశంసించారు.

## పోటెత్తిన కృష్ణమ్మ.. జూరాలకు భారీ జలకళ!



- **కదంతొక్కుతున్న వరద ప్రవాహం...ఎప్పుడైనా శ్రీశైలానికి గేట్లు ఎత్తేందుకు సర్వం సిద్ధం**

**ధరూర్, జూలై 26 (వుదయం బ్యూరో):**

ఎగువన కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మ ప్రశాంతత వీడి ఉగ్రరూపం దాలుస్తోంది! ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాల నుంచి దిగువకు విడుదలవుతున్న జలాలు ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును ముంచెత్తుతున్నాయి. గురువారం నుంచే ఇన్‌ఫ్లో క్రమంగా పెరుగుతుండటంతో ప్రాజెక్టు వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ప్రస్తుతం నీటి నిల్వ 5.369 టీఎంసీలకు చేరుకోగా, 4,500 క్యూసెక్కుల చొప్పున నీరు వచ్చి చేరుతోంది. వర్షాల తీవ్రత దృష్ట్యా రాత్రికి వరద ఉధృతి మరింత హెచ్చయ్యే అవకాశం ఉంది. పరిస్థితి తీవ్రతను బట్టి జూరాల గేట్లు ఎత్తి శ్రీశైలానికి నీటిని పంపేందుకు అధికారులు అన్ని ఏర్పాటూ పూర్తి చేశారు.

## ఆదరణ కరవై... ఆకలి కేకలు!



- **మంటగలుస్తున్న విశ్వకర్మ వృత్తులు... వీధిపాలవుతున్న కుటుంబాలు**
- **తీవ్ర సంక్షోభంలో విశ్వబ్రాహ్మణులు... తక్షణమే ఆదుకోవాలి**
- **ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించిన జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం**

**గద్వాల జూలై 26 (వుదయం బ్యూరో)**

కష్టాన్నే నమ్ముకుని, తమ నైపుణ్యంతో సమాజ వికాసానికి పునాదులేసిన విశ్వకర్మ వృత్తులు నేడు ఆదరణ లేక కనుమరుగ వుతున్నాయి. పాలకుల ఉదాసీనత, మారుతున్న యంత్రనాగరికత దాడికి తరతరాల సంప్రదాయ వృత్తులు మంటగలిసిపోతుంటే... వాటిపైనే ఆధారపడ్డ వేలాది విశ్వబ్రాహ్మణ కుటుంబాలు ఉపాధి కోల్పోయి వీధిపాలవుతున్నాయి. బతుకుదెరువు భారాభారమై, ఆకలి కేకలతో కాలం వెళ్లదీస్తున్న తమను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని జోగులాంబ గద్వాల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం హెచ్చరించింది. సీనియర్ న్యాయవాది జాయిని వినోదాచారి, సీనియర్ నాయకులు బ్రహ్మయ్యచారి, సర్వేషాచారి ఆధ్వర్యంలో ఈ భేటీ జరిగింది. మాటల కేటాయింపులే తప్ప... ఉపాధి ఏది? ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాల తీరుపై తీవ్ర ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. సమాజానికి సర్వాంగ సుందరమైన వస్తువులను అందించిన చేతులు నేడు ఆకలితో అలమటిస్తున్నాయని వాపోయారు. కుల వృత్తుల పునరుద్ధరణకు నామమాత్రపు హామీలు ఇవ్వడమే తప్ప, క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రోత్సాహం దక్కడం లేదని మండిపడ్డారు.సంఘం సంధించిన ప్రధాన డిమాండ్లు:

ప్రత్యేక కార్యాచరణ: అంతరించిపోతున్న సంప్రదాయ విశ్వకర్మ వృత్తుల పరిరక్షణకు తక్షణమే ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించాలి. రుణాల మంజూరు: కార్పొరేషన్ ద్వారా ఎటువంటి భద్రత లేకుండా, వడ్డీ లేని రాయితీ రుణాలను సత్వరమే మంజూరు చేయాలి. సంక్షేమంలో ప్రాధాన్యం: ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను కాగితాలకే పరిమితం చేయకుండా, అర్హులైన ప్రతి విశ్వబ్రాహ్మణ కుటుంబానికి ప్రాధాన్యతా క్రమంలో వర్తింపజేయాలి.

సమస్యల పరిష్కారానికి పోరాడతా: ఎమ్మెల్యే ప్రతినిధుల ఆవేదనపై ఎమ్మెల్యే డా. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి, కులవృత్తుల రక్షణకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. వారి సమస్యల తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు సూర్యప్రకాశ్, ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, పట్టణ అధ్యక్షుడు గాంధీ, నాయకులు నరసింహాచారి, రాజుతో పాటు జిల్లా ఉపాధ్యక్షులు బలిగెర ఉరుకుంద, ఐజ వీరయ్య, జడదొడ్డి వీరయ్య, రాజోలు శివప్రసాద్, వడ్డేపల్లి కృష్ణ, మానవపాడు రాఘవయ్య, వెంకటేశ్వరయ్య, పూడూరు వీరయ్య, మల్దకల్లు వీరేష్, వీరన్న, రాఘవేంద్ర, బ్రహ్మయ్య, తిరుమల్, బసవరాజు, విశ్వేశ్వరాచారి, సూర్యనారాయణ, రామకృష్ణ, ఈశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ముమ్మర కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



- **సోదాల్లో పత్రాలు లేని 45 వాహనాలు గుర్తింపు – 1 కారు, 3 ఆటోలు, 41 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**
- **సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై ప్రజలకు అవగాహన – అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి**

**మహబూబ్‌నగర్ జిల్లా,26జూన్ (వుదయం బ్యూరో):**

జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా భూత్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్ధాయిపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ఆదివారం ఉదయం ముమ్మర కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ ఎన్.బి.రత్నం హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో సుమారు 100 మంది పోలీసు సిబ్బంది పాల్గొని కాలనీలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో సరైన పత్రాలు లేని మొత్తం 45 వాహనాలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 1 కారు, 3 ఆటోలు, 41 ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. ఆయా వాహనాల పత్రాలను పరిశీలించి, నిబంధనల మేరకు తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.అలాగే నేరస్థులు, పాత నేరస్తులను గుర్తించేందుకు వేలిముద్రల విశ్లేషణ పరికరం ద్వారా సుమారు 100 మంది వ్యక్తులను తనిఖీ చేయగా, 7 మంది అనుమానితులను గుర్తించారు. వారి నేపథ్యంపై మరింత లోతుగా విచారణ కొనసాగుతోంది. సోదాల అనంతరం కాలనీవాసులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అపరిచితుల ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగం లేదా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలు-పోలీసుల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని, ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టడం సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామాలు, కాలనీల్లో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా అసాంఘిక కార్యకలాపాలు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా 100/112 నంబర్‌కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రమణారెడ్డి, 1టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, భూత్పూర్ ఎస్ఐ రామకృష్ణ, భూత్పూర్ సబ్ ఇన్స్పెక్టర్ నాగన్న, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాల ముందు మోదీ అహంకారం ఓడింది



- **నాగర్‌కర్నూల్‌లో సిపిఐ విజయోత్సవాలు**
- **సిపిఐ రాష్ట్ర, జిల్లా నాయకులు**

**నాగర్‌కర్నూల్, జూలై 26 (వుదయం ప్రతినిధి):**

గత నెల రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ప్రజా ఆందోళనల ముందు కేంద్రంలోని బీజేపీ మోదీ ప్రభుత్వ అహంకారం ఓడిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం. బాల నరసింహ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ఎండి ఫయాజ్ అన్నారు. ప్రజాస్వామ్యంలో పాలకులు ఎంత పెద్ద నియంతలైనా అంతిమ విజయం ప్రజలదేనని తెలిపారు. సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాస్వామిక ఉద్యమం విజయం సాధించిన సందర్భంగా ఆదివారం విజయోత్సవాలు నిర్వహించారు. ముందుగా బాణాసంచా కాల్చి, అనంతరం స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్ష పత్రాల లీక్ వ్యవహారంలో నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సామాజిక కార్యకర్త, సైంటిస్ట్ సోనం వాంగ్ చుక్ 26 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసినా కేంద్ర ప్రభుత్వం అహంకారపూరితంగా వ్యవహరించిందని మండిపడ్డారు. జులై 20న చలో పార్లమెంట్ పిలుపునిచ్చిన సందర్భంగా లక్షలాదిగా వచ్చిన దేశ యువతను ఢిల్లీ పోలీసులు అడ్డుకున్న తీరు దుర్మార్గమైనదని, ఆందోళనలో పాల్గొన్న విద్యార్థులపై చేసిన దమనకాండకు నైతిక బాధ్యత వహించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షల్లో పాల్గొని ఆత్మహత్యలకు గురైన 22 మంది విద్యార్థుల కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించాలని, దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని కోరారు. లేని పక్షంలో ఇంతకు పది రెట్లు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చవిచూడక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు హెచ్. ఆనంద్, జిల్లా సమితి సభ్యులు తుమ్మల శివుడు, ఎండి కాజా మొయినుద్దీన్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. శ్రీనివాసులు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బండి లక్ష్మీపతి, టి. కిరణ్ కుమార్, నాగర్ కర్నూల్ పట్టణ కార్యదర్శి కొత్త రామస్వామి, వంకేశ్వరం శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పర్వతాలు వాసు, దాసు సంతోష్, యాదయ్య, బాల పీర్, సంఘం కృష్ణ, కుమార్, నరసింహ, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేట చేనేత సహకార సంఘాల్లో అవకతవకలు అఖిల పక్షం నాయకులు ఆరోపణ



**నారాయణపేట, జూలై 26 (వుదయం ప్రతినిధి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని చేనేత సహకార సంఘాల్లో భారీ అవకతవకలు జరిగాయంటూ అఖిలపక్ష నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారు. నారాయణపేట అంబేద్కర్ భవన్‌లో ఆదివారం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సమర్పించిన వినతిపత్రంలోని అంశాలను మరోసారి ప్రస్తావించారు. డీసీఓ ఆడిట్ నివేదికల ప్రకారం హెచ్‌డబ్ల్యూసీఎస్, గాంధీనగర్, లక్ష్మీ సిల్క్స్, సరాఫ్ బజార్, చిన్న జట్రం చేనేత సహకార సంఘాల్లో మొత్తం రూ.51 కోట్ల మేర అక్రమ లావాదేవీలు జరిగినట్లు ఆరోపించారు. టెక్స్‌టైల్ శాఖ అధికారులు, సంబంధిత సొసైటీల అధ్యక్షులు కుమ్మక్కై అవకతవకలకు పాల్పడ్డారని విమర్శించారు. గత 20 ఏళ్లుగా చేనేత కార్మికులకు ఉపాధి కల్పించడంలో నిర్లక్ష్యం జరిగిందని, మరణించిన సభ్యుల వారసులకు సభ్యత్వం ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పవర్‌లూమ్ వస్త్రాలను కొనుగోలు చేసి స్థానిక చేనేత కార్మికుల ఉపాధికి నష్టం కలిగిస్తున్నారని ఆరోపించారు.

ఈ అంశాలపై సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు కోరినా హైకోర్టు స్టే కారణంగా సమాచారం ఇవ్వలేమని అధికారులు తెలిపారని అన్నారు. హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికీ సంబంధిత సొసైటీలకు ఎన్నికలు నిర్వహించడం సరికాదని అభిప్రాయపడ్డారు. చేనేత సహకార సంఘాల్లో జరిగినట్లు ఆరోపిస్తున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత సొసైటీల లావాదేవీలు, కార్యవర్గాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాబోయే టెక్స్‌టైల్ ఎన్నికల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న సంబంధిత సొసైటీల అధ్యక్షులకు ఓటు హక్కు కల్పించవద్దని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ పట్టణ కార్యదర్శి కెంచె నారాయణ, తెలుగుదేశం పార్లమెంటరీ మాజీ కార్యదర్శులు రాములు యాదవ్ ,రాఘవ నాయుడు ,కాంగ్రెస్ పట్టణ సీనియర్ నాయకులు తుల్జారాం, సిపిఎం పట్టణ కార్యదర్శి కే కాశప్ప ,సిపిఎం సోషల్ మీడియా పట్టణ కన్వీనర్ సోఫీ మజా హుస్సేన్, సిపిఎం నాయకులు నరహరి ,చేనేత కార్మికులు నారాయణ ,నాగేందర్, శ్రీకాంత్, వెంకటేష్, దొడ్డి లక్ష్మణ్, వీరన్నలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల్ గర్జించింది.. కరీంనగర్‌పై కన్నేసింది!



- **తాటాకు చప్పుళ్లు కావు.. తైక్వాండో పంచ్‌లు!**
- **బృందావన్ గార్డెన్స్‌లో మార్షల్ ఆర్ట్స్ 'మాస్' జాతర**
- **రింగులో విరుచుకుపడ్డ 400 మంది క్రీడాకారులు.. రాష్ట్ర పోరుకు సై!**

**గద్వాల, జూలై 26 (వుదయం బ్యూరో):**

రింగులోకి దిగారంటే ప్రత్యర్థికి చుక్కలు చూపించాల్సిందే! పంచ్ పడితే పతకం రావాల్సిందే! జోగులాంబ గద్వాల్ జిల్లాలో ఆదివారం తైక్వాండో క్రీడాకారులు సృష్టించిన సునామీ అలాంటిది. జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో బృందావన్ గార్డెన్ వేదికగా జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు న భూతో న భవిష్యత్ అన్నట్లుగా సాగాయి. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన 400 మంది యోధులు రింగులో తలపడి తమ పంజాల పదును చూపించారు.

**రింగులో హోరాహోరీ.. రక్తం కుదిపేసిన రణరంగం:**

సబ్ జూనియర్, క్యాడెట్, జూనియర్, సీనియర్ విభాగాల్లో బాలురు, బాలికలు క్యోరుగి (ఫైటింగ్), పూమ్సే (ప్రదర్శన) అంశాల్లో తలపడ్డారు. పతకమే లక్ష్యంగా క్రీడాకారులు విసిరిన కిక్స్, పంచ్‌లతో ప్రాంగణం అరుపులు, కేరింతలతో హోరెత్తింది. ప్రతి మ్యాచ్ క్లైమాక్స్ ఫైట్‌ను తలపించింది.

**ఆత్మరక్షణే కాదు.. ఆధిపత్యం: అతిథులు**

ఈ క్రీడా సమరాన్ని జిల్లా క్రీడాధికారి రామలింగేశ్వర గౌడ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం. కృష్ణయ్య, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ అయ్యప్ప రెడ్డి, స్టేడియం ఇన్‌చార్జ్ బషీర్, వెంకటేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ — తైక్వాండో అంటే కేవలం ఆట కాదని, అన్యాయాన్ని ఎదురించే ధైర్యం, ఆత్మ విశ్వాసాన్ని ఇచ్చే ఆయుధమని స్పష్టం చేశారు. ప్రతి ఇంట్లో ఒక క్రీడాకారుడు తయారవ్వాలని ఆకాంక్షించారు.

**తదుపరి లక్ష్యం.. కరీంనగర్ పీఠం!**

ఈ జిల్లా స్థాయి పోరులో అగ్రస్థానాల్లో నిలిచి బంగారు, వెండి పతకాలు సాధించిన విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు అసోసియేషన్ కార్యదర్శి మాస్టర్ కె. శ్రీహరి తెలిపారు. ఆగస్టు 8, 9, 10 తేదీల్లో కరీంనగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో జోగులాంబ గద్వాల్ జెండాను ఎగరవేసేందుకు మన క్రీడాకారులు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు శ్రీనివాస్ శెట్టి, రంగస్వామి, మమారుతి, శ్రీను, రామేశ్వరి, మల్లికార్జున్ గౌడ్, లింగేష్, విష్ణు, సుధీర్‌లతో పాటు సీనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సింగిల్ కాలమ్ / బాక్స్ న్యూస్ కోసం మరికొన్ని ఘాటైన హెడ్‌లైన్స్:

కిక్ ఇస్తే.. పతకం పడాల్సిందే! గద్వాల్‌లో తైక్వాండో రణరంగం!

గద్వాల్ మార్షల్ 'పాంచ్'.. రాష్ట్ర పోటీలపై కన్నేసిన గెలుపు గుర్రాలు!

రింగులో తొడగొట్టిన గద్వాల్ చిన్నోళ్లు.. కరీంనగర్ పోరుకు రెడీ

## కొడంగల్‌పై సీఎం 'మాస్టర్ ప్లాన్'!

- **రాష్ట్ర పటంలో కొత్త శక్తికేంద్రంగా కొడంగల్**
- **ఎడ్యుకేషన్ హబ్.. ఎత్తిపోతల పథకం.. ఇండస్ట్రియల్ హబ్.. రైల్వే లైన్.. రోడ్ల విస్తరణ**
- **తన సొంత నియోజకవర్గాన్ని 'మోడల్ నియోజకవర్గం'గా తీర్చిదిద్దే దిశగా రేవంత్ అడుగులు**
- **జూలై 21న క్షేత్రస్థాయి పర్యటన.. ప్రతి నెలా ఎడ్యుకేషన్ హబ్ పనుల పురోగతిపై తనిఖీ చేస్తానన్న సీఎం**

**వికారాబాద్, జూలై 25 (వుదయం బ్యూరో):**

ఒకప్పుడు వెనుకబడిన ప్రాంతంగా గుర్తింపు పొందిన కొడంగల్‌ను తెలంగాణలోనే ప్రత్యేక అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గాన్ని కేవలం అభివృద్ధి చేయడం కాకుండా విద్య, సాగునీరు, పరిశ్రమలు, రవాణా, వైద్యం, ఉపాధి రంగాల్లో రాష్ట్రస్థాయి గుర్తింపు తెచ్చేలా మలచాలన్నది ప్రభుత్వ ప్రణాళికగా కనిపిస్తోంది.

కొడంగల్‌కు 'ఎడ్యుకేషన్ హబ్' కిరీటం! కొడంగల్‌ను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దాలన్నది సీఎం రేవంత్‌రెడ్డి ప్రణాళికలో కీలక అంశం.

మెడికల్, ఇంజినీరింగ్, నర్సింగ్, పాలిటెక్నిక్, వ్యవసాయ, వెటర్నరీ తదితర విద్యాసంస్థలతో పాటు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్, సైనిక్ స్కూల్ వంటి సంస్థలను తీసుకురావాలనే ప్రణాళికను ప్రభుత్వం ప్రకటించింది.

**విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ**

కొడంగల్‌లో విద్యా రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా 312 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 28 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. మధ్యాహ్న భోజన సదుపాయాలను కూడా విస్తరించే ప్రణాళికను ప్రకటించింది.ఇది కేవలం భవనాల నిర్మాణానికి పరిమితం కాకుండా.. విద్యార్థుల పోషణ, విద్యా ప్రమాణాలు, ఉన్నత విద్యా అవకాశాలు అనే మూడు అంశాలపై దృష్టి పెట్టే ప్రయత్నంగా ప్రభుత్వం చెబుతోంది.

**తా2027 డెడ్‌లైన్.. మాట నిలబెట్టు-కుంటారా?**

కొడంగల్‌లోని కీలక ప్రాజెక్టులకు డిసెంబర్ 2027 నాటికి గడువు పెట్టినట్లు 2026 మేలో నివేదికలు వెల్లడించాయి.భూసేకరణ, పర్యావరణ అనుమతులు, నిధుల సమీకరణ, టెండర్లు, నిర్మాణ పనులు, శాఖల మధ్య సమన్వయం—ఇవన్నీ వేగంగా జరిగితేనే 2027 గడువు సాధ్యమవుతుంది. కొడంగల్.. సీఎం 'విజన్'కు పరీక్షా వేదిక!ఇప్పటి వరకు ప్రకటించిన ప్రణాళికలను చూస్తే.. సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌ను ఒక సాధారణ నియోజకవర్గంగా కాకుండా అభివృద్ధి ప్రయోగశాలగా తీర్చిదిద్దాలని చూస్తున్నట్లు స్పష్టమవుతోంది.

అయితే రాజకీయంగా ఆయనకు అసలు విజయం శంకుస్థాపనల సంఖ్యలో కాదు.

ప్రాజెక్టులు పూర్తయ్యాయా?

రైతులకు నీళ్లు అందాయా?

యువతకు ఉద్యోగాలు వచ్చాయా?

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందు



తోందా?రోడ్లు, తాగునీరు, వైద్యం మెరుగుపడ్డాయా?

పరిశ్రమలు వాస్తవంగా వచ్చాయా?

ఈ ప్రశ్నలకు వచ్చే సమాధానాలే కొడంగల్‌లో 'అభివృద్ధి మోడల్' నిజంగా రూపుదిద్దుకుందా లేదా అన్నది నిర్ణయించనున్నాయి.

ఫైనల్ పంచ్ కొడంగల్‌ను మార్చాలన్న రేవంత్ సంకల్పం.. ఇప్పుడు అమలు దశలో!సీఎం సొంత నియోజకవర్గం.. అందుకే ప్రత్యేక ఫోకస్

ఎడ్యుకేషన్ నుంచి ఇండస్ట్రీ వరకు.. ఇరిగేషన్ నుంచి రైల్వే వరకు భారీ ప్రణాళికలు 2027 డెడ్‌లైన్‌లోపు కీలక పనులు పూర్తి చేయడమే అసలు సవాలు

కొడంగల్‌కు ఇప్పటివరకు వచ్చిన హామీలు, శంకుస్థాపనలు, ప్రాజెక్టులు కాగితాల నుంచి క్షేత్రస్థాయికి ఎంత వేగంగా దిగుతాయన్నదే ఇప్పుడు కీలకం.అవి పూర్తయి.. విద్య, సాగునీరు, పరిశ్రమలు, ఉపాధి, రవాణా రంగాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తే మాత్రం— "కొడంగల్.. సీఎం సొంత నియోజకవర్గం" అనే గుర్తింపును దాటి.. "తెలంగాణ అభివృద్ధి మోడల్"గా నిలిచే అవకాశం ఉంది.



## యువత పోరాటాలతోనే తెలంగాణ సాధన

- **తెలంగాణ కోసం యువత ముందుండాలి: వేదాంత్ మౌర్య**

**మెదక్ జిల్లా, జులై 26 (వుదయం) ప్రతినిది:**

అల్లాదుర్గం మండల్ రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాన్సువాడ వేదాంత్ మౌర్య సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుల బర్త్ డే సంబరాలు

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో GHMC MiCCi అధ్యక్షులు జానోళ్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా బాన్సువాడ వేదాంత్ మౌర్య మాట్లాడుతూ,"తెలంగాణ పోరాటాల గడ్డ "తెలంగాణ ఉద్యమంలో యువకుల పాత్ర,పోరాటం" అలుపెరుగనీదని అన్నారు పోరాడి తెచ్చుకున్న తెలంగాణను నవ యువ తెలంగాణ నిర్మాణం కోసం యువకులు ముందు ఉండాలని విద్యార్థులతోనే ఏదైనా సాధ్యం అని "నూతన విద్యా విధానం" కొరకు ఎల్లప్పుడూ ముందు ఉంటానని అన్నారు ఈ కార్యక్రమంలో జానోళ్ల అనిల్ పోతులబోగూడ మోహన్ పిపట్పల్లి విజయ్,ఎస్ఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షుడు శ్రీశైలం,శివ,సందీప్ దళపతి,పరమేష్, సృజన్ తదితరులు పాల్గొన్నారు

## నోటీసు ఇచ్చి... సర్వేకు డుమ్మా!



- **'కలెక్టర్ ఆదేశాలే' అంటూ వెనక్కి తగ్గిన అధికారులు?**
- **హైకోర్టు ఉత్తర్వులున్నా 341 సర్వే నంబరుకు కొలతలు వేయని రెవెన్యూ యంత్రాంగం... న్యాయం చేయాలని రైతు శ్రీనివాస్ గౌడ్ వేడుకోలు**

**గద్వాల, జూలై 26 (వుదయం బ్యూరో)**

సర్వే నిర్వహిస్తామని అధికారికంగా నోటీసు జారీ చేసి, నిర్ణయించిన తేదీన అధికారులు గైర్హాజరు కావడంతో ఓ రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా జెమ్మిచేడు గ్రామానికి చెందిన రైతు శ్రీనివాస్ గౌడ్ తనకు చెందిన 341 సర్వే నంబరు భూమిని సర్వే చేయాలని రెండు నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నారు.

దీనిపై స్పందించిన అసిస్టెంట్ డైరెక్టర్ (ఈఐ) కార్యాలయం జూలై 18న నోటీసు జారీ చేసి, జూలై 25న ఉదయం సర్వే నిర్వహిస్తామని లిఖితపూర్వకంగా సమాచారం ఇచ్చింది. దీంతో రైతు కుటుంబ సభ్యులతో కలిసి ఉదయం నుంచే పొలం వద్ద వేచి చూశారు. అయితే మధ్యాహ్నానికి చేరువైనా అధికారులు రాకపోవడంతో అసిస్టెంట్ డైరెక్టర్ నూకరాజును ఫోన్‌లో సంప్రదించగా, "కలెక్టర్ సర్వే చేయొద్దని ఆదేశించారు. అందుకే రావడం లేదు" అని చెప్పినట్లు రైతు ఆరోపించారు. రైతు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, గతంలోనూ పలుమార్లు సర్వే కోసం దరఖాస్తులు చేసినా అధికారులు స్పందించలేదని, చివరకు హైకోర్టును ఆశ్రయించి ఉత్తర్వులు తీసుకొచ్చిన తర్వాతే మళ్లీ దరఖాస్తు చేసుకున్నామని తెలిపారు. అయినప్పటికీ నోటీసు ఇచ్చి కూడా సర్వే నిర్వహించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఈ విషయంపై అధికారులను ప్రశ్నించగా, 341 సర్వే నంబరుకు సంబంధించిన భూమిపై పలు కోర్టు కేసులు ఉన్నందున కలెక్టర్ సర్వే చేయవద్దని ఆదేశించినట్లు తమకు చెప్పారని రైతు పేర్కొన్నారు.అయితే, తమ 341 సర్వే నంబరు ఏ కోర్టు ఉత్తర్వుల్లోనూ లేదని, వివాదాస్పద సర్వే నంబర్లతో తమ భూమికి ఎలాంటి సంబంధం లేదని రైతు స్పష్టం చేశారు. అయినప్పటికీ సర్వే నిలిపివేయడం వెనుక కారణమేంటో తెలియడం లేదన్నారు."హైకోర్టు ఉత్తర్వులున్నా అధికారులు అమలు చేయకపోతే రైతు ఎవరిని ఆశ్రయించాలి? కలెక్టర్ మౌఖిక ఆదేశాలు న్యాయస్థాన ఉత్తర్వుల కంటే గొప్పవా?" అంటూ శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు.

ఈ వ్యవహారాన్ని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పౌరహక్కుల సంఘాన్ని కూడా ఆశ్రయించనున్నట్లు తెలిపారు. తమకు వెంటనే న్యాయం చేసి 341 సర్వే నంబరు భూమికి సర్వే నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.



## ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొనడం ప్రజా స్వామ్యానికి స్పూర్తి

- **డిప్యూటీ తహసీల్దార్ విరేశ్ బాబు**

**పూడూరు (వుదయం ప్రతినిధి ) జూలై 27:**

వికారాబాద్ జిల్లా పూడూర్ మండలంలోని మంచనపల్లి గ్రామములో ఆదివారం సైతం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో పాల్గొన్న పూడూర్ మండల డిప్యూటీ తహసీల్దార్ విరేశంబాబు ,ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయులు,ఉద్యోగులు ,యూవజన సంఘం సభ్యులు పాల్గొని సర్ కార్యక్రమంలో పాల్గొనడం శుభపరిణామామని,ప్రతి గ్రామములో ఉన్న యూవజన సంఘ సభ్యులు (బి .ల్. ఓ) లకు సహకరించాలని,బిల్ ఓ లు బ్లాక్ లేవల్ ఏజెంట్స్ తో (బి. ల్ .ఏ) లతో ,ఉద్యోగులతో యూవజన సంఘాలనాయకులతో ,ప్రజా ప్రతినిధులతో,మాజీ ప్రజా ప్రతినిధులతో,ఈ కార్యక్రమంలో జిపివో గోపాల్, ఉపాధ్యాయులు అంబేద్కర్ విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి మంచనపల్లి శ్రీనివాస్, వై.శ్రీనివాస్, ఆర్ టి.సి ఉద్యోగులు రాములు, కానిస్టేబుల్ శివ, మంచనపల్లి బి .ల్. ఓ. లు గోపాల్, శ్రీకాంత్ రెడ్డ్, శ్రీనివాస్ ,మరియు వివిధ పార్టీల నాయకులు, లకం సత్యనారాయన, వార్డ్ మెంబర్ బోడగాళ్ల నరేష్, రామాంజనేయులు, హరికృష్ణ, రాజు, శివకుమార్, అరుణ్, రాజశేఖర్, సందీప్, వెంకటేష్, గోపాల్, యాదగిరి మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దిష్టిబొమ్మలా విద్యుత్ స్తంభాలు

- **తీగలు మార్చకపోతే ఆందోళన**
- **కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ**

**నారాయణపేట టౌన్ జులై 26(వుదయం ప్రతినిధి)**



నారాయణపేట మున్సిపాలిటీ 3వ వార్డులో గత పాలకవర్గం ఎన్నికల సందర్భంగా విద్యుత్ స్తంభాలు పాతి దిష్టి బొమ్మల్లా వదిలేశారని వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ అన్నారు.స్తంభాలకు వైర్లు బిగించాలని గత కొంతకాలంగా విద్యుత్ అధికారులతో పాటు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్క రిస్తామని ఉద్దేశంతో ప్రజలు తమను గెలిపించారని దీంతో కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకువెళ్లిన సమస్యను పరిష్కరిస్తామ ని హామీలు ఇస్తున్నారు కానీ ఆచరణలో మాత్రం అధికారులు చూపడం లేదని ఆరోపించారు. గత మున్సిపల్ కౌన్సిల్ సమా వేశంలో తమ వార్డులో సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకువచ్చిన వారు పరిష్కరిస్తామని చెప్పి ఇంతవరకు ఆ సమ స్యలపై అధికారులు ఎందు కు దృష్టి సారించలేదని అన్నారు. అంతేకాకుండా విద్యుత్ అధికారులకు కూడా స్తంభాలకు వైర్లను బిగించాలని విన్నవించిన అధికారులు మాత్రం నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారన్నారు. కాలనీలోని విద్యుత్ స్తంభాలకు వైర్లను బిగించి లైట్లు వేస్తే ప్రజలు రాత్రి సమయాల్లో తమ తమ ఇళ్లకు చాలా సౌకర్యంగా ఉంటుందన్నారు.

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కాలనీలో నెలకొ న్న సమస్యలపై పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో పాటు అధికారులతో కలిసి వాటి లోని సమస్యలను వారి కళ్లకు చూపించిన కూడా ఇంతవరకు అధికారులు సమస్యలను పరిష్కరించ డంలో నిర్లక్ష్యం వహించడం ఇది ఎంతవరకు సమంజస మని ఆమె ప్రశ్నించారు.

స్తంభాలకు వైర్లు వేయడం లో నిర్లక్ష్యం చేస్తూ ప్రజలు రాత్రి సమయాల్లో విష పురుగుల దాడి నుండి తమ ఇంటి నుండే రావ డానికి ప్రజలు భయపడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్ స్తంభా లకు వైర్లు బిగించాలని లేనిపక్షంలో కాలనీవాసుల ప్రజలతో కలిసి విద్యుత్ జిల్లా కార్యాలయం ముందు ధర్నా చేస్తామని ఆమె హెచ్చరించారు. దీంతోపాటు మూడో వార్డులో ప్రధాన రోడ్ల గుండా పిచ్చి మొక్కలను తొలగించాలని మున్సిపల్ అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయింద ని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వార్డులో చెత్తాచె దారాన్ని వెంటనే తొలగిం చాలనికోరారు.అంతేకాకుండా వార్డులో పిచ్చికు క్కలను కూడా నివారించేందుకు తగు చర్యలు తీసుకో వాలని ఆమె మున్సిపల్ అధికారులను కోరారు.

# జూలై 30న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు

- **ఎల్‌నినో ప్రభావంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశం**
- **జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**

**నాగర్‌కర్నూల్, జులై 26 (వుదయం ప్రతినిధి) :**



రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా నాగర్ కర్నూల్ జిల్లాలోనూ వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో గ్రామీణ ప్రజలు, రైతులను అప్రమత్తం చేయడంతో పాటు ముందస్తు చర్యలపై విస్తృత అవగాహన కల్పించేందుకు జూలై 30న జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి అధికారులకు, మండల స్థాయి అధికారులకు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు ఈ మేరకు జిల్లా కలెక్టర్ స్పష్టమైన సూచనలు జారీ చేశారు.ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, ఇప్పటికే చెరువులు, రిజర్వాయర్లు, భూగర్భ జలాల నీటిమట్టాలు తగ్గుముఖం పట్టే పరిస్థితులు నెలకొనే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

**గ్రామసభల్లో చర్చించాల్సిన అంశాలు:**

1. ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక కాంటింజెన్సీ ప్లాన్
2. తాగునీటి నిర్వహణ నీటి సంరక్షణ చర్యలు
3. ఇంకుడు గుంతలు వ్యక్తిగత, సామూహిక ఇంకుడు గుంతల నిర్మాణం
4. జల సంరక్షణ ఫార్మ్ పాండ్లు, పర్కొలేషన్ ట్యాంకులు, బోర్‌వెల్ రీచార్జ్

జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో జూలై 30న గ్రామసభలను తప్పనిసరిగా నిర్వహించి, రైతులు, మహిళా సంఘాలు, యువత, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.అలాగే ఎంపీవోలు, ఎంపీడీవోలు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు గ్రామసభల నిర్వహణను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామసభలు అనంతరం సంబంధిత వివరాలతో కూడిన సమగ్ర నివేదికలను జిల్లా పంచాయతీ కార్యాలయానికి వెంటనే పంపించాలని ఆదేశించారు.



# వాగు దాటే గండం గడిచింది

- **స్వగ్రామంలోనే హక్కుగా పింఛన్!**
- **అమరవాయి (మానవపాడు)**

**మానవపాడు జులై 26 వుదయం బ్యూరో**

నెల తిరిగితే చాలు.. ఆ ఊరి వృద్ధులు, దివ్యాంగుల గుండెల్లో కలవరం మొదలయ్యేది. కాలినడకన మైళ్ల దూరం ప్రయాణం, ఉప్పొంగే వాగు దాటే గండం, పోస్టాఫీసు వద్ద సుదీర్ఘ నిరీక్షణ.. ఇవీ అమరవాయి గ్రామానికి చెందిన పింఛనుదారుల నిత్య వేదనలు. అయితే స్థానిక సర్పంచ్ ప్రత్యేక శ్రద్ధ, అధికారుల సానుకూల స్పందనతో ఆ గ్రామంలో ఏళ్ల తరబడి వేధిస్తున్న ప్రయాణ కష్టాలకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది.

**నరకయాతనకు శాశ్వత ముగింపు**

జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం అమరవాయి గ్రామంలో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు గ్రామ స్థాయిలోనే పింఛన్ల పంపిణీ ప్రక్రియ సుగమమైంది. గతంలో ప్రతినెలా పింఛను సొమ్ము అందుకోవడానికి లబ్ధిదారులు తీవ్ర శ్రమకోర్చి మండల కేంద్రమైన మానవపాడులోని పోస్టాఫీసుకు వెళ్లాల్సి వచ్చేది. రెండు గ్రామాల లబ్ధిదారులందరికీ ఒకే చోట పింఛన్లు అందజేయడంతో పోస్టల్ సిబ్బందిపైనా పనిభారం పడేది. ముఖ్యంగా వర్షాకాలంలో అమరవాయిమానవపాడు మార్గంలోని వాగు పొంగిపొర్లితే రాకపోకలు స్తంభించి, లబ్ధిదారులు అవస్థలు పడక తప్పేది కాదు.

**సర్పంచ్ చొరవ.. అధికారుల సానుకూలత**


గ్రామస్తుల ఈ సుదీర్ఘ ఇబ్బందిని గుర్తించిన స్థానిక సర్పంచ్ పి. హుస్సేన్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు.శ్రమ లేకుండా ఊరిలోనే పింఛన్ అందుతుండడంతో లబ్ధిదారులు పోస్టల్ శాఖ అధికారులకు, సర్పంచ్ హుస్సేన్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సిరాజ్, సర్పంచ్ పి. హుస్సేన్, ఉపసర్పంచ్ బుచ్చన్నతో పాటు పలువురు వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున పింఛను లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భారతీయ సినీ పరిశ్రమకు బల్గేరియా రెడ్ కార్పెట్!

- **యూరప్‌లో కొత్త ప్రొడక్షన్ హబ్‌గా బల్గేరియా**
- **భారతీయ చిత్ర నిర్మాతలకు సువర్ణవకాశం**
- **'ఆర్ఆర్ఆర్' బల్గేరియా నిర్మాత టోడర్ లాజరోవ్ జుజి ఆహ్వానం**

**హైదరాబాద్:**







భారతీయ సినిమా ప్రపంచవ్యాప్తంగా తన మార్కెట్‌ను విస్తరించుకుంటున్న వేళ.. యూరప్‌లోని బల్గేరియా దేశం భారతీయ సినీ పరిశ్రమకు కొత్త ప్రొడక్షన్ హబ్‌గా అవతరించేందుకు సిద్ధమవుతోంది. తక్కువ నిర్మాణ వ్యయం, ఆకర్షణీయమైన ఆర్థిక ప్రోత్సాహకాలు, అత్యాధునిక చిత్రీకరణ సదుపాయాలు, అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులు, విభిన్న సహజచారిత్రక లొకేషన్లతో బల్గేరియా భారతీయ చిత్ర నిర్మాతలను ఆహ్వానిస్తోంది.ఈ కార్యక్రమానికి ముందుండి నాయకత్వం వహిస్తున్న టీఎల్ ప్రొడక్షన్ వ్యవస్థాపకుడు, 'ఆర్ఆర్ఆర్' సినిమా బల్గేరియా షెడ్యూల్ నిర్మాత, లైన్ ప్రొడ్యూసర్ టోడర్ లాజరోవ్ జుజి భారతీయ చిత్ర పరిశ్రమతో దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని ఏర్పరచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ సందర్భంగా జుజి మాట్లాడుతూ.. "బల్గేరియా కేవలం ఒక అందమైన షూటింగ్ లొకేషన్ మాత్రమే కాదు. ప్రీప్రొడక్షన్ నుంచి పోస్ట్‌ప్రొడక్షన్ వరకు పూర్తి స్థాయి సేవలను అందించగల సమగ్ర సినీ నిర్మాణ భాగస్వామి. భారతీయ నిర్మాతలకు యూరప్‌లో చిత్రీకరణను మరింత సులభం, వేగవంతం, పోటీ సామర్థ్యంతో కూడినదిగా మార్చడమే మా లక్ష్యం" అని తెలిపారు.

**భారత్‌తో మరింత బలమైన సినీ బంధం**

"యూరప్‌లో సినిమా తీయాలనుకున్న ప్రతి భారతీయ నిర్మాతకు మొదట గుర్తుకు వచ్చే దేశాల్లో బల్గేరియా ఉండాలని నేను కోరుకుంటున్నాను. ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులు, అద్భుతమైన లొకేషన్లు, పోటీ ప్రోత్సాహకాలు, అంతర్జాతీయ స్థాయి నిర్మాణ అనుభవంతో మేము సిద్ధంగా ఉన్నాం" అని జుజి అన్నారు.'ఆర్ఆర్ఆర్' చిత్రం బల్గేరియా షెడ్యూల్‌లో పనిచేసిన సందర్భంగా భారతీయ సినీ పరిశ్రమతో ఆయనకు ఏర్పడిన అనుబంధం మరింత బలపడింది. ప్రస్తుతం భారతీయ చిత్రాలతో మరిన్ని సంయుక్త ప్రాజెక్టులను చేపట్టేందుకు ఆయన కృషి చేస్తున్నారు.

**భారత్‌లో 'టాడ్ యాష్ చాప్టర్‌హౌస్'**

భారతీయ సంస్కృతిపై ఉన్న అభిమానంతో అశిష్ గణేశన్‌తో కలిసి 'టాడ్ యాష్ చాప్టర్‌హౌస్' అనే నిర్మాణ, క్రియేటివ్ సంస్థను భారతదేశంలో ప్రారంభించినట్లు జుజి వెల్లడించారు."నా సినీ ప్రయాణం బల్గేరియాలో ప్రారంభమైనా.. నా మనసు మాత్రం భారతదేశంతో మమేకమై ఉంది. భారతీయ సంస్కృతి నన్ను ఎంతో ప్రభావితం చేసింది. గొప్ప కథలకు సరిహద్దులు ఉండవని నేను నమ్ముతాను. అశిష్ గణేశన్‌తో కలిసి రూపొందిస్తున్న సూపర్ హీరో చిత్రానికి నిర్మాతగా, దర్శకుడిగా పనిచేయడం నాకు గర్వకారణం. ఆ చిత్రంలోని కీలక భాగాన్ని బల్గేరియాలో చిత్రీకరిస్తున్నాం. బల్గేరియాలో పనిచేస్తున్న ఓ భారతీయుడిలా నేను భావిస్తున్నాను. భారతీయ ప్రతిభతో కలిసి పనిచేసే అవకాశం దక్కడం నా అదృష్టం" అని జుజి అన్నారు.

**యూరప్‌కు భారతీయ సినిమాకు గేట్‌వే**

టీఎల్ ప్రొడక్షన్ ద్వారా భారతీయ చిత్రాలకు లొకేషన్లు, సాంకేతిక బృందాలు, లాజిస్టిక్స్, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, చిత్రీకరణ నిర్వహణ తదితర అన్ని అంశాల్లో సమగ్ర సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని జుజి తెలిపారు.అత్యాధునిక మౌలిక వసతులు, అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులు, ప్రకృతి సోయగాలు, నిర్మాణానికి అనుకూలమైన ఆర్థిక విధానాలతో బల్గేరియా.. భారతీయ సినిమాలకు యూరప్‌లో కొత్త నిలయంగా మారేందుకు సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు

# దివ్యాంగుల సాధికారతకు మరో ముందడుగు

- **నియో ఫ్లై బోల్ట్ పవర్ వీల్‌చైర్ల పంపిణీకి శ్రీకారం..**
- **సమాజంలో ప్రతి ఒక్కరూ దివ్యాంగులను సానుభూతితో కాకుండా సమానత్వ దృక్పథంతో చూడాలి..**
- **జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే**



దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్‌గూడ మహమూద్ ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో, నేడు హ్యుందాయ్ మొబిస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన (యాక్సెసిబిలిటీ అండ్ ఫ్రీడమ్) కార్యక్రమంలో భాగంగా.. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, దివ్యాంగులు, వృద్ధులు & ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు ముఖ్య అతిథిగా, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే శ్రీ వి. నవీన్ యాదవ్ గారు ప్రత్యేక అతిథిగా పాల్గొని, తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 90 మంది దివ్యాంగులకు నియో ఫ్లై బోల్ట్ పవర్ వీల్‌చైర్లను పంపిణీ చేశారు..

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,** దివ్యాంగుల సంక్షేమం, సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది అన్నారు..ప్రభుత్వంతో పాటు కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు..

ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ చిన్న శ్రీశైలం యాదవ్ గారు.. జాతీయ దివ్యాంగుల హక్కుల సంఘం అధ్యక్షులు తుడుం రాజేందర్ గారు, దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షఫీ అహ్మద్ ఖాన్ గారు..ప్రభాంజాన గారు,CSR జయశ్రీ గారు,దివ్యాంగులు.. తదితరులు పాల్గొన్నారు..

# అట్టహాసంగా 'ట్రెస్మా' ప్రమాణ స్వీకారోత్సవం

- **అధ్యక్షుడిగా మురళీకృష్ణ గౌడ్ ప్రమాణం!**
- **తాండూర్ 'దుర్గా గ్రాండ్'లో పండుగలా 'ట్రెస్మా' వేడుకలు..**
- **పాల్గొన్న ప్రముఖులు బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి!**
- **ప్రైవేట్ పాఠశాలల సంక్షేమానికి నిరంతర కృషి.. తాండూర్ 'టీఆర్ఎస్ఎంఏ' నూతన రథసారథిగా మురళీకృష్ణ గౌడ్!**

**తాండూర్ జులై 25 వుదయం ప్రదినిధి :-**



తాండూర్ పట్టణంలో ప్రైవేట్ విద్యా రంగంలో సరికొత్త అధ్యాయం ఆరంభమైంది! తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం (టీఆర్ఎస్ఎంఏ) తాండూర్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శనివారం స్థానిక దుర్గా గ్రాండ్ హోటల్ ప్రాంగణంలో అత్యంత వైభవంగా, కోలాహలంగా నిర్వహించారు.ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా 'టీఆర్ఎస్ఎంఏ' తాండూర్ నూతన అధ్యక్షుడిగా మురళీకృష్ణ గౌడ్ ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు నూతన కార్యవర్గ సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ "సమాజ నిర్మాణంలో, పిల్లల్లో క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంలో ప్రైవేట్ పాఠశాలల పాత్ర ఎంతో ప్రశంసనీయం. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నడుస్తూనే విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయాలి. నూతన పాలకవర్గం యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు అండగా ఉంటూ విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలి" అని ఆకాంక్షించారు.

బాధ్యతగా వ్యవహరిస్తాం.. సమస్యలపై పోరాడతాం: మురళీకృష్ణ గౌడ్

అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మురళీకృష్ణ గౌడ్ మాట్లాడుతూ—— "నాపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన ట్రెస్మా నాయకులకు, సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు. తాండూర్ ప్రాంతంలోని ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సాంకేతిక, పరిపాలనా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి శ్రమిస్తాను. యాజమాన్యాల హక్కుల పరిరక్షణతో పాటు విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతాం" అని స్పష్టం చేశారు.


ఈ వేడుకలో వివిధ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, వివిధ విద్యా సంస్థల ప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని, నూతన అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, కార్యవర్గాన్ని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రాంగణమంతా ఉత్సాహపూరిత వాతావరణంలో పండుగ వాతావరణాన్ని తలపించింది ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ఎంఏ అధ్యక్షులు ఎస్. ఎన్. రెడ్డి జి అనిల్ కుమార్, గౌరవ అధ్యక్షులు కీర్తి శర్మ,శ్రీకాంత్ రెడ్డి, ఎం నాగయ్య, ముజీబ్ రహిమాన్, బసవ రాజ్ గౌడ్, నగేష్ రాజు, రవీందర్ రెడ్డి ,ఇందిర్ రాములు, సోహెల్,వెంకటేష్, సునీత, రమేష్ గౌడ్, అబ్దుల్ వాహీద్, పాల్గొన్నారు

# 29న గురు పౌర్ణమి వేడుకలు

- **శ్రీ గురి పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్.....**

**వుదయం న్యూస్ శివ్వంపేట జులై 26....**

స్వస్తి శ్రీ పరాభవ నామ సంవత్సర ఆషాడ శుద్ధ పూర్ణిమ బుధవారం 29వ తారీకు గురు పౌర్ణమి పురస్కరించుకొని బ్రహ్మశ్రీ శ్రీ శాస్త్రుల వామన శర్మ గారు ప్రముఖ వేద పండితులు తదితర వేద పండితులతో శ్రీ గురు పీఠంలో మహా రుద్రాభిషేకము శ్రీ దత్తాత్రేయ స్వామి మహా పూజ, శతనామార్చిన, హారతి తరినంతరం, గురు సుదల పఠనం, శ్రీ గురు చరిత్ర పారాయణం,శ్రీ దత్తాత్రేయస్వామి మూలమంత్రముతో హోమముపూర్ణాహుతి, ఉంటుంది.శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో ఉదయం 6 గంటలకు కాకడ హారతిఉదయం 7 గంటలకు మంగళ స్నానం7. 30 నిమిషములకు అర్చన, మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి,మధ్యాహ్నం రెండు గంటలకు అన్న ప్రసాద వితరణ.సాయంత్రం 6 గంటలకు సంధ్యా హారతి.రాతి 9 గంటలకు సేజ్ ఆరతి ఉంటుందని భక్త మహాశయులందరికీ తెలియజేస్తున్నాం భక్తులందరూ పై తెలిపిన సమయానికి విచ్చేసి, పరమ పవిత్రమైన గురు పూర్ణిమ పూజా కార్యక్రమంలో పాల్గొని గురువు లందరి ఆశీస్సులు పొంది తరించాలని మీకందరికీ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు కలగాలని శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ప్రార్థిస్తున్నారు.



ఇట్లు శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు.

# కాంగ్రెస్‌లో కుల చిచ్చు!

- **"దళిత ఎమ్మెల్యేలను అణిచేస్తున్నారు.. ఇక ఊరుకునేది లేదు"**
- **అగ్రకుల నేతల తీరుపై మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు**
- **"ఒక్క మందుల సామేల్‌కే కాదు.. మా దళిత ఎమ్మెల్యేలందరికీ ఇదే పరిస్థితి" — భట్టి విక్రమార్కకు సమస్యలన్నీ వివరించాం.. పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్న ఎమ్మెల్యే**

**వికారాబాద్, జులై 26 (ఉదయం బ్యూరో):**





అధికార కాంగ్రెస్‌లో అంతర్గతంగా ఉన్న సామాజిక, రాజకీయ అసంతృప్తి మరోసారి బహిర్గతమైంది. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేసిన తాజా వ్యాఖ్యలు పార్టీలో కొత్త రాజకీయ చర్చకు తెరలేపాయి. కాంగ్రెస్‌లోని అగ్రకుల నేతల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, దళిత ఎమ్మెల్యేలు అణిచివేతకు గురవుతున్నారని, వారి నియోజకవర్గాలకు కూడా అదే పరిస్థితి ఎదురవుతోందని ఆరోపించారు."ఒక్క మందుల సామేల్‌కే కాదు.. మా దళిత ఎమ్మెల్యేలు అందరికీ ఇలానే జరుగుతుంది" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో కలకలం రేపుతున్నాయి.

**'ఇకపై ఊరుకునే ప్రసక్తే లేదు'**

దళిత ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు నిధులు, అభివృద్ధి పనుల కేటాయింపుల్లో అన్యాయం జరుగుతోందన్న భావన తమలో ఉందని కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. "దళిత ఎమ్మెల్యేలు అణిచివేతకు గురవుతున్నారు.. మా నియోజకవర్గాలు అణిచివేతకు గురవుతున్నాయి. ఇకపై ఊరుకునే ప్రసక్తే లేదు" అని ఆయన స్పష్టం చేశారు.

ఈ వ్యాఖ్యలు కేవలం ఒక నియోజకవర్గానికి సంబంధించిన సమస్యగా కాకుండా, కాంగ్రెస్‌లోని దళిత ఎమ్మెల్యేల ప్రాతినిధ్యం, నిధుల కేటాయింపు, ప్రభుత్వ నిర్ణయాల్లో వారికి దక్కుతున్న ప్రాధాన్యంపై పెద్ద చర్చకు దారితీసే అవకాశం కనిపిస్తోంది.

**భట్టికి ఫిర్యాదుల పర్వం..**

తమ సమస్యలన్నింటినీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లినట్లు కవ్వంపల్లి తెలిపారు. దళిత ఎమ్మెల్యేలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించామని, వాటిని పరిష్కరిస్తానని భట్టి హామీ ఇచ్చారని వెల్లడించారు.

దళిత ఎమ్మెల్యేల అసంతృప్తిని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని, తమ నియోజకవర్గాల అభివృద్ధికి అవసరమైన నిధులు, సంక్షేమ పథకాల కేటాయింపుల్లో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరినట్లు ఆయన చెప్పారు.

**ఎస్సీ ఎమ్మెల్యేలకు ప్రత్యేక నిధులు ఇవ్వాలి**

దళిత ఎమ్మెల్యేలను అణిచివేస్తున్నారు" అన్న ఆరోపణలు మరింత బలపడి, కాంగ్రెస్‌లో అంతర్గత రాజకీయాలను కొత్త మలుపు తిప్పే ప్రమాదం లేకపోలేదు.

కాంగ్రెస్‌లో కుల చిచ్చు రగిలిందా? లేక ఇది నిధులు-అభివృద్ధిపై ఎమ్మెల్యేల అసంతృప్తి మాత్రమేనా? రాబోయే రోజుల్లో కాంగ్రెస్ అధిష్ఠానం, ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలే దీనికి సమాధానం చెప్పనున్నాయి.

# తెలంగాణ రాష్ట్ర BC సంఘర్షణ సమితి ప్రధాన కార్యదర్శి గా టి.బాలరాజు

**ఊర్కొండ న్యూస్ 26 వుదయం ప్రతినిధి**



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామానికి చెందిన టీ తీరువని బాలరాజ్ గౌడ్ ని BC సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షుడు నారగొని తెలంగాణ రాష్ట్ర BC సంఘర్షణ సమితి ప్రధాన కార్యదర్శి గా T Balraj నియమించడం జరిగింది. తన ఆపైన ఉంచుకున్న నమ్మకాన్ని వృధా చేయనని బీసీ సంఘర్షణ సమితి కోసం పోరాడుతానని మీడియా ద్వారా తెలిపారు

# హామీలన్నీ అమలు చేస్తాం

- **ఉద్యమకారులకు సంపత్ భరోసా**
- **త్యాగాలకు తగిన ప్రతిఫలం దక్కేలా కృషి**
- **అలంపూర్ ఫోరం ప్రతినిధులతో సుదీర్ఘ చర్చలు**

**వడ్డేపల్లి జులై 26 (వుదయం ప్రతినిధి)**



కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలన్నింటినీ పూర్తిస్థాయిలో అమలు చేయడానికి నిరంతరం శ్రమిస్తానని ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ డా. ఎస్.ఏ. సంపత్ కుమార్ తెలిపారు. వడ్డేపల్లిలోని ఆయన నివాసంలో అలంపూర్ తాలూకా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రతినిధులు ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ... ఉద్యమంలో విశేష సేవలందించిన ప్రతి ఒక్కరి సమస్యలను ప్రభుత్వం వద్దకు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తమ సంక్షేమం పట్ల ఆయన చూపిన చిత్తశుద్ధికి ఫోరం నాయకులు రేపల్లె సూరిబాబు, లాజర్, గార్లపాడు భూషణం, దగ్గుపాటి బాబు, దేవేంద్ర తదితరులు అభినందనలు తెలిపారు.

# తాండూర్ ఎక్సైజ్ స్టేషన్‌లో నేడు ద్విచక్ర వాహనాల బహిరంగ వేలం

**తాండూర్ జులై 26 వుదయం ప్రతినిధి :-**

తాండూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలకు సోమవారం (27072026) మధ్యాహ్నం 3:00 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ ఇన్‌చార్జ్ సీఐ రాణి ఒక ప్రకటనలో తెలిపారు.తాండూర్ ఎక్సైజ్ స్టేషన్ ప్రాంగణంలో జరిగే ఈ వేలం పాటలో రెండు ద్విచక్ర వాహనాలను ఉంచనున్నట్లు పేర్కొన్నారు. వేలంలో ఉంచే వాహనాల వివరాలు:

టీవీఎస్ స్టార్ సిటీ బైక్,ప్యాషన్ ప్లస్ బైక్ ఆసక్తి ఉన్న ప్రజలు, కొనుగోలుదారులు పెద్ద ఎత్తున వేలం పాటలో పాల్గొని నిబంధనల ప్రకారం వాహనాలను సొంతం చేసుకోవాలని తాండూరు ప్రజలకు ఒక ప్రక్కనచేశారు.

# నేడు విద్యుత్ నిలిపివేత

- **33 కేవీ ఫీడర్ ఆవరణలో అత్యవసర మరమ్మతులు**
- **11 గ్రామాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంట్ కోత**

**గద్వాల జులై 26 (వుదయం బ్యూరో)**



మల్దకల్ మండల పరిధిలోని 11 గ్రామాల్లో సోమవారం రెండు గంటల పాటు విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. గద్వాల్ 132 కేవీ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని 33 కేవీ మల్దకల్ ఫీడర్ ఆవరణలో అత్యవసర సాంకేతిక మరమ్మతులు చేపడుతుండడమే కాకుండా, విద్యుత్ మార్గంలో వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే పనులు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు విద్యుత్ కోత అమలులో ఉంటుందని స్పష్టం చేశారు.ప్రభావితమయ్యే గ్రామాలు:మల్దకల్, పెద్దదొడ్డి, శేషంపల్లి, చెర్లగార్లపాడు, కుర్తిరావుల చెరువు, ఎదులాగూడెం, మల్లెందొడ్డి, విటలాపురం, ఎల్కూర్, నీలిపల్లి మరియు చిప్పదొడ్డి. నిర్దేశిత సమయానికి పనులు పూర్తి చేసి, తక్షణమే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. సంబంధిత గ్రామాల వినియోగదారులు ముందస్తుగా మంచినీటి నిల్వలతో పాటు ఇతర అవసరమైన పనులను పూర్తి చేసుకుని, సంస్థ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# పేద ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తున్న కోహెన్ సేవలు అభినందనీయం



- **జిల్లా ఎస్పీ నరసింహ**

**సూర్యాపేట, జులై 26 : వుదయం ప్రతినిధి**

కోహెన్స్ లైఫ్ సెన్సెస్ మరియు శ్రీహాన్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

జిల్లా ఎస్పీ నరసింహ మరియు జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ తో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు.

పేదలకు నాణ్యమైన వైద్యం లక్ష్యం

ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ "పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నాం" అన్నారు. "ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లలేని ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరం. పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించేందుకు కోహెన్ చేస్తున్న సేవలు అభినందనీయం" అని కొనియాడారు.

ఉచితంగా పరీక్షలు, మందులు

శిబిరంలో బీపీ, షుగర్, గుండె సంబంధిత పరీక్షలు, మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు తో పాటు ఇతర ఆరోగ్య సమస్యలకు అవసరమైన పరీక్షలు నిర్వహించారు. వైద్యుల సూచనల మేరకు ఉచితంగా మందులు కూడా అందించారు.

"అవసరమైతే మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆస్పత్రులకు రిఫర్ చేసే సౌకర్యం కూడా కల్పిస్తున్నాం" అని ఎస్పీ తెలిపారు.

**ఆరోగ్యంపై అవగాహన**

"ఆరోగ్యమే మహాభాగ్యం.ఎంత సంపద ఉన్నా ఆరోగ్యం లేకపోతే జీవితం ఆనందంగా ఉండదు" అని పేర్కొన్న ఎస్పీ, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని కోరారు.

పాల్గొన్న వారుఈ కార్యక్రమంలో ఏఎస్పీ రవీందర్ రెడ్డి, భరోసా సెంటర్ ఎస్ఐ మౌనిక, షీ టీం ఎస్ఐ నీలిమ, ఏఎస్ఐ సైదాబీ, మున్సిపల్ కౌన్సిలర్ విజయ నాయక్, శ్రీహాన్ హాస్పిటల్ డాక్టర్ గిరిధర్ రెడ్డి, విజిత రెడ్డి, ఆర్థో వెంకటేష్, కోహెన్ యూనిట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## చిటపట చినుకుల్లో నడక.. మంచిదేనట!



'బయట వర్షం పడుతోంది.. ఇవాళ వాకింగ్, జాగింగ్ డుమ్మా..' అంటూ కొందరు రిలాక్సైతే.. మరికొందరు ఇవి చేయలేకపోతున్నామే అని బాధపడుతుంటారు. ఇంకొందరు ఇంట్లో, జిమ్‌లో ఉన్న ట్రెడ్‌మిల్‌ను ఆశ్రయిస్తుంటారు. ఏదేమైనా వర్షం కారణంగా ఈ వ్యాయామాల్ని మానుకోవాల్సిన అవసరం లేదంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఓ మోస్తరు చినుకుల్లో నడిస్తే పలు ఆరోగ్య ప్రయోజనాల్నీ సొంతం చేసుకోవచ్చని చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం రండి.. వర్షపు చినుకులు భూమిపై పడినప్పుడు గాల్లోకి నెగెటివ్ అయాన్లను విడుదల చేస్తాయట. ఈ గాలిని పీల్చడం వల్ల మెదడులో హ్యాపీ హార్మోన్ అయిన సెరటోనిన్ ఎక్కువగా ఉత్పత్తవుతుందట. ఇది ఒత్తిడి, ఆందోళనల్ని దూరం చేసి మానసిక ప్రశాంతతను పెంచుతుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి వానలో నడక

మంచిదే అంటున్నారు. వర్షం వల్ల గాలి శుద్ధవుతుంది.. అలాగే మట్టి వాసన కూడా వస్తుంది. ఇలాంటి పరిశుభ్రమైన గాలిని, సువాసనను పీల్చడం వల్ల మనసుకు ఒక రకమైన అనుభూతి కలుగుతుందని.. ఇది పరోక్షంగా మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. సాయంత్రం పూట వర్షంలో వాకింగ్ చేయడం వల్ల రాత్రి సుఖంగా నిద్ర పడుతుందంటున్నారు నిపుణులు. అదెలాగంటే.. సాధారణంగా వర్షం వచ్చినప్పుడు ఆకాశం మేఘావృతమై ఉంటుంది. ఈ వాతావరణం కారణంగా మెదడులో నిద్రను ప్రేరేపించే మెలటోనిన్

హార్మోన్ ఉత్పత్తి స్థాయిలు పెరుగుతాయంటున్నారు. అలాగే చల్లటి వాతావరణం వల్ల శరీర ఉష్ణోగ్రత కూడా తగ్గి.. విశ్రాంతి తీసుకోవాలన్న సందేశం మెదడుకు చేరుతుందట. తద్వారా హాయిగా నిద్ర పడుతుందని.. మానసికోల్లాసాన్నీ సొంతం చేసుకోవచ్చంటున్నారు. వర్షంలో తడవడం వల్ల మానసికోల్లాసం కలుగుతుంది.. నడక వల్ల గుండె కొట్టుకునే వేగం పెరిగి శరీరానికి ఆక్సిజన్ అందుతుంది. ఈ రెండింటినీ కలిపి చేయడం వల్ల అంటే వర్షంలో నడక సాగిస్తే.. ఆయా శరీర భాగాల్లో వాపు తగ్గుముఖం పడుతుందంటున్నారు నిపుణులు. వర్షంలో నడక ఆరోగ్యానికి మేలు చేయాలంటే.. ఈ క్రమంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం కూడా తప్పనిసరి అంటున్నారు నిపుణులు. చినుకుల్లో వాకింగ్‌కి వెళ్లే వారు గొడుగుకు బదులుగా తల నుంచి పాదాల దాకా కవరయ్యేలా రెయిన్‌కోట్ వేసుకొని వెళ్లడం మేలు. తద్వారా తడవకుండా జాగ్రత్తపడుతూనే నడక సాగించచ్చు. అలాగే పాదాలు తడవకుండా, రోడ్లపై జారిపడకుండా.. అడుగున గ్రిప్ ఉన్న షూస్‌ని ఎంచుకోవాలి. వేగంగా కాకుండా.. నెమ్మదిగా నడిస్తే జారిపడకుండా, బురద పైన పడకుండా జాగ్రత్తపడచ్చు. ఈ కాలంలో కాటన్‌కి బదులుగా.. తడిసినా త్వరగా ఆరిపోయే సింథటిక్, వాటర్‌ప్రూఫ్ దుస్తుల్ని ఎంచుకుంటే మంచిది. తద్వారా దుస్తులు ఎక్కువసేపు తడిగా ఉండకుండా.. తద్వారా జలుబు చేయకుండా జాగ్రత్తపడచ్చు. మరీ ఎక్కువ వర్షంలో కాకుండా ఓ మోస్తరు చినుకుల్లో వాకింగ్ చేసేలా చూసుకోవాలి. ఇందుకోసం మట్టి రోడ్ల కంటే వాకింగ్ ట్రాక్స్, పార్కుల్లో సాధన చేయడం

మంచిది. అలాగే గుంతలు, రాళ్లు లేని ప్రదేశాన్ని ఎంచుకోవడం ఉత్తమం. వర్షంలో వాకింగ్ చేసేటప్పుడు హెడ్‌ఫోన్స్/ఇయర్‌ఫోన్స్ వాడకపోవడమే మంచిది. వర్షంలో కొత్తగా నడక ప్రారంభించే వారు మొదట పది నిమిషాలతో ప్రారంభించి క్రమంగా సమయాన్ని పెంచుతూ పోవాలి.

## నోటి పూతలు అసలు ఎందుకు వస్తాయి..



నోటి పూతలు (మౌత్ అల్సర్లు) జీవితంలో ఏదో ఒక సమయంలో చాలా మందికి వచ్చే సాధారణ సమస్య. చెంపల లోపలి భాగం, పెదవులు, చిగుళ్లు లేదా నాలుకపై చిన్న చిన్న పుండ్లుగా కనిపించే ఇవి.. తినడం, తాగడం, మాట్లాడడం వంటి రోజువారీ పనులను కూడా ఇబ్బందిగా మారుస్తాయి. అప్పుడప్పుడు వచ్చే నోటి పూతలు సాధారణంగా వారం లేదా రెండు వారాల్లో తగ్గిపోతాయి. అయితే తరచూ వస్తుంటే అది శరీరంలో ఏదైనా అంతర్లీన ఆరోగ్య సమస్యకు సంకేతం అయ్యే అవకాశాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తరచూ నోటి పూతలు రావడానికి ప్రధాన కారణాల్లో పోషకాహార లోపం ఒకటి. ముఖ్యంగా ఐరన్, విటమిన్ బి12, ఫోలిక్ యాసిడ్, జింక్ వంటి పోషకాల కొరత వల్ల నోటి లోపలి పొర బలహీనపడి పూతలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. రక్త పరీక్షల ద్వారా ఈ లోపాలను గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే సమస్యను నియంత్రించవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. మానసిక ఒత్తిడి, తగినంత నిద్ర లేకపోవడం కూడా నోటి పూతలకు కారణమవుతాయి. దీర్ఘకాలిక ఒత్తిడి, ఆందోళన, ఉద్యోగ ఒత్తిడి లేదా నిద్రలేమి వల్ల శరీర రోగనిరోధక శక్తి తగ్గి నోటి కణజాలం సులభంగా దెబ్బతినే అవకాశం ఉంటుంది. దీంతో తరచూ నోటి పూతలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. కొన్నిసార్లు నోటి లోపలి భాగాన్ని అనుకోకుండా కొరుక్కోవడం, పదునైన దంతాల అంచులు, సరిగా సరిపోని డెంటర్లు లేదా గట్టిగా బ్రష్ చేయడం వల్ల కూడా నోటి లోపలి సున్నితమైన కణజాలం దెబ్బతిని పూతలు ఏర్పడతాయి. ఇప్పటికే ఈ సమస్యకు గురయ్యే స్వభావం ఉన్నవారిలో ఇటువంటి చిన్న గాయాలే పెద్ద ఇబ్బందికి దారితీస్తాయి. కొన్ని ఆహార పదార్థాలు కూడా నోటి పూతలను ప్రేరేపించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా నిమ్మజాతి పండ్లు, టమాటాలు, కాఫీ, ఎక్కువ కారం ఉన్న ఆహారం, చాలా వేడిగా ఉన్న ఆహారం లేదా పానీయాలు కొందరిలో ఈ సమస్యను పెంచుతాయి. ఒకే రకమైన ఆహారం తీసుకున్న తర్వాత ప్రతిసారి పూతలు వస్తుంటే అలాంటి పదార్థాలను తగ్గించడం మంచిది. హార్మోన్లలో వచ్చే మార్పులు కూడా నోటి పూతలపై ప్రభావం చూపుతాయి. ముఖ్యంగా మహిళల్లో నెలసరి చక్రంలోని కొన్ని దశల్లో హార్మోన్ల మార్పుల కారణంగా నోటి పూతలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో తరచూ వచ్చే నోటి పూతలు సీలియాక్ వ్యాధి, క్రోన్స్ వ్యాధి, రోగ నిరోధక వ్యవస్థకు సంబంధించిన సమస్యలు లేదా ఓరల్ లైకెన్ ప్లానస్ వంటి వ్యాధులతో కూడా సంబంధం కలిగి ఉంటుంది. ఇలాంటి ఆరోగ్య సమస్యలకు సరైన చికిత్స తీసుకుంటే నోటి పూతల తీవ్రత, సంఖ్య తగ్గే అవకాశం ఉంటుంది. కొన్ని రకాల మందులు కూడా నోటి పూతలకు కారణమవుతాయి. ముఖ్యంగా కొన్ని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మందులు, గుండె సంబంధిత

వ్యాధులకు ఉపయోగించే కొన్ని మందులు ఈ సమస్యను పెంచే అవకాశం ఉంటుంది. కొత్త మందు ప్రారంభించిన తర్వాత నోటి పూతలు కనిపిస్తే తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి. నోటి పూతలను పూర్తిగా నివారించడం ఎల్లప్పుడూ సాధ్యం కాకపోయినా కొన్ని అలవాట్లను పాటించడం ద్వారా వాటి ప్రమాదాన్ని తగ్గించవచ్చు. ఐరన్, విటమిన్ బి12, ఫోలిక్ యాసిడ్, జింక్ అధికంగా ఉండే సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం, ఒత్తిడిని వ్యాయామం లేదా ధ్యానం ద్వారా నియంత్రించడం, మృదువైన బ్రష్‌తో సున్నితంగా దంతాలను తోముకోవడం, పూతలను ప్రేరేపించే ఆహారాలను తగ్గించడం, నోటి పరిశుభ్రత పాటించడం, దంతవైద్యుడిని క్రమం తప్పకుండా సంప్రదించడం, ప్రతిరోజూ 7 నుంచి 9 గంటల నాణ్యమైన నిద్ర పోవడం వంటి అలవాట్లు ఉపయోగపడతాయి.

## రాత్రి భోజనం తరువాత పండ్లను తినవచ్చా..

పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అందరికీ తెలిసిందే. అయితే వాటిని ఎప్పుడు తింటున్నామనేదీ అంతే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రి భోజనం చేసిన వెంటనే పండ్లు తినే అలవాటు కొందరిలో జీర్ణ సమస్యలకు దారితీస్తుందని సూచిస్తున్నారు. ఇది ప్రతి ఒక్కరిలో ఒకేలా ఉండకపోయినా, సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారు ఈ విషయాన్ని తప్పకుండా గమనించాలని నిపుణులు పేర్కొంటున్నారు. రాత్రి భోజనం చేసిన వెంటనే పండ్లు తినడం వల్ల కడుపులో వెంటనే పులియడం (ఫెర్మెంటేషన్) జరుగుతుందనే అభిప్రాయం చాలామందిలో ఉంది. అయితే వాస్తవానికి కడుపులో ఉండే అధిక ఆమ్లత్వం నిజమైన ఫెర్మెంటేషన్‌ను అడ్డుకుంటుంది. అయినప్పటికీ భారీ



భోజనం తర్వాత పండ్లు తీసుకుంటే జీర్ణక్రియ ఆలస్యం కావడం వల్ల గ్యాస్, ఉబ్బరం, అసౌకర్యం వంటి సమస్యలు కనిపిస్తాయి. వ్యక్తి జీర్ణశక్తి, పేగుల్లో ఉండే మంచి బ్యాక్టీరియా (గట్ మైక్రోబయోటా), మొత్తం జీర్ణవ్యవస్థ ఆరోగ్యం వంటి అంశాలపై ఈ ప్రభావం ఆధారపడి ఉంటుందిభారీగా భోజనం చేసిన తర్వాత జీర్ణాశయం ఆ ఆహారాన్ని జీర్ణం చేయడానికి ఎక్కువ సమయం తీసుకుంటుంది. ఈ సమయంలో పండ్లు కూడా కడుపులో ఎక్కువసేపు ఉండటంతో కొందరిలో ఉబ్బరం, భారంగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. దీనిని చాలామంది పొరపాటున పండ్లు కడుపులో పులిశాయని భావిస్తారు. పండ్లలో ఉండే సహజ చక్కెరలు సాధారణంగా త్వరగా జీర్ణమవుతాయి. కానీ అవి భారీ భోజనం తర్వాత తీసుకుంటే, ఇప్పటికే జీర్ణక్రియలో నిమగ్నమైన జీర్ణాశయంపై అదనపు భారం పడుతుంది. దీంతో గ్యాస్ ఏర్పడటం, కడుపు నిండిపోయిన భావన, అసౌకర్యం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. రాత్రి భోజనంలో అన్నం, రొట్టెలు, ప్రోటీన్లు, కొవ్వులు వంటి విభిన్న ఆహార పదార్థాలు కలిపి తీసుకున్నప్పుడు వాటి జీర్ణ సమయం కూడా వేర్వేరుగా ఉంటుంది. ఈ నేపథ్యంలో వెంటనే పండ్లు తింటే కొందరిలో జీర్ణక్రియ మందగించి ఉబ్బరం లేదా గ్యాస్ సమస్యలు కనిపిస్తాయి. అయితే ఇది ప్రతి ఒక్కరిలో ఒకే విధంగా ఉండదు.

## తల్లిదండ్రులు అధికంగా బరువు ఉంటే పిల్లలు కూడా బరువు పెరుగుతారా..?

అధిక బరువు లేదా ఊబకాయం తల్లిదండ్రుల నుంచి పిల్లలకు ఎందుకు వస్తుందనే అంశంపై చాలాకాలంగా పరిశోధనలు జరుగుతున్నాయి. తాజాగా నిర్వహించిన ఓ అధ్యయనం ప్రకారం, చిన్నారుల్లో అధిక బరువుకు గర్భధారణ సమయంలో తల్లిదండ్రుల బరువు కంటే జన్యుపరమైన (జెనెటిక్) కారణాలే ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉంటుందని పరిశోధకులు వెల్లడించారు. అయితే దీనర్థం తల్లిదండ్రులు అధిక బరువుతో ఉంటే పిల్లలకు తప్పనిసరిగా ఊబకాయం వస్తుందనేది కాదని కూడా వారు స్పష్టం చేశారు. నార్వేకు చెందిన సుమారు 86 వేల మంది పిల్లలపై నిర్వహించిన ఈ అధ్యయనంలో, ఎనిమిదేళ్ల వయసులో పిల్లల బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ)తో తల్లి బీఎంఐకి ఉన్న సంబంధంలో దాదాపు 79 శాతం వరకు జన్యుపరమైన ప్రభావమే కారణమని గుర్తించారు. తండ్రి బీఎంఐ విషయంలో ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉండి, దాదాపు 94 శాతం వరకు జన్యుపరమైన కారణాలతోనే సంబంధం ఉందని అధ్యయనం వెల్లడించింది. తల్లిదండ్రుల బీఎంఐ ఎక్కువగా ఉన్నప్పుడు పిల్లల్లో ఆహారం పట్ల అధిక ఆకర్షణ, భావోద్వేగాల కారణంగా




ఎక్కువగా తినడం వంటి ఊబకాయానికి సంబంధించిన ఆహారపు అలవాట్లు కూడా ఎక్కువగా కనిపించాయని పరిశోధకులు గుర్తించారు. అయితే ఈ ప్రవర్తనల్లో జన్యుపరమైన ప్రభావం ఎంతవరకు ఉందో మాత్రం ఈ అధ్యయనం స్పష్టంగా నిర్ధారించలేకపోయింది. ఈ పరిశోధనలో భాగంగా 1999 నుంచి 2009 మధ్య జన్మించిన పిల్లల వివరాలతో రూపొందించిన నార్వేజియన్ మదర్, ఫాదర్ అండ్ చైల్డ్ కోహార్ట్ స్టడీలోని సమాచారాన్ని విశ్లేషించారు. ఇందులో పిల్లల పుట్టినప్పటి బరువు, ఆరు నెలల వయస్సు నుంచి ఎనిమిదేళ్ల వయస్సు వరకు బీఎంఐ మార్పులు, అలాగే ఎనిమిదేళ్ల వయస్సులో వారి ఆకలి, ఆహారపు అలవాట్లను పరిశీలించారు. పరిశోధకులు కవలలు, తోబుట్టువులు, సవతి తోబుట్టువులు వంటి బంధుత్వాల ఆధారంగా తరతరాల సమాచారాన్ని విశ్లేషించి, తల్లిదండ్రులు–పిల్లల బీఎంఐ మధ్య ఉన్న సంబంధంలో జన్యుపరమైన ప్రభావం ఎంత ఉందో అంచనా వేశారు. పిల్లలు పుట్టే సమయంలో వారి బరువుపై తల్లి బీఎంఐ ప్రభావం, తండ్రి బీఎంఐతో పోలిస్తే ఎక్కువగా కనిపించింది. గర్భంలో శిశువు పెరుగుదల సమయంలో తల్లి ఆరోగ్యం, శరీర బరువు ప్రభావం ఉండే అవకాశాలు ఉన్నాయని ఇది సూచిస్తోంది. అయితే పిల్లలు పుట్టిన తర్వాత రెండేళ్ల నుంచి ఎనిమిదేళ్ల వయస్సు వరకు తల్లి, తండ్రి బీఎంఐలు పిల్లల బీఎంఐతో దాదాపు ఒకే స్థాయిలో సంబంధం కలిగి ఉన్నట్లు అధ్యయనంలో తేలింది. చిన్ననాటి ఊబకాయం విషయంలో గర్భధారణ సమయంలో తల్లిదండ్రుల బరువు నేరుగా ప్రభావం చూపడం కంటే, వారసత్వంగా సంక్రమించే జన్యువుల ప్రభావమే ప్రధానంగా ఉంటుందని పరిశోధకులు పేర్కొన్నారు. ఇప్పటివరకు తల్లిదండ్రుల బీఎంఐ ఎక్కువగా ఉంటే పిల్లల్లో కూడా బీఎంఐ ఎక్కువగా ఉంటుందని తెలిసినా, ఇందులో జన్యువుల పాత్ర ఎంత, గర్భధారణ సమయంలో తల్లి బరువు ప్రభావం ఎంత అనే విషయాన్ని వేరు చేయడం శాస్త్రవేత్తలకు కష్టంగా ఉండేదని తెలిపారు.

## శరీరంలో వేడి అధికంగా ఉన్నవారు తాగాల్సిన రెండు అద్భుతమైన పానీయాలు ఇవే..

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, గాలుల కారణంగా హీట్ స్ట్రెస్ సమస్యలు అధికమవుతున్నాయి. దీంతో శరీరాన్ని చల్లగా ఉంచేందుకు చాలా మంది సంప్రదాయ పానీయాలైన ఖస్ షర్బత్ (వెటివర్ షర్బత్), గులాబ్ షర్బత్‌ను ఆశ్రయిస్తున్నారు. ఈ రెండు పానీయాలను మితంగా తీసుకుంటే శరీరానికి చల్లదనాన్ని అందించడమే కాకుండా హీట్ స్ట్రెస్ ప్రభావాన్ని తగ్గించడంలో కూడా ఉపయోగపడతాయని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే ప్రతి ఒక్కరికీ ఇవి ఒకే విధంగా పనిచేయవని, ఆరోగ్య పరిస్థితిని బట్టి తీసుకోవాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఖస్ షర్బత్‌ను వెటివర్ (ఖస్) వేర్లతో తయారు చేస్తారు. ఆయుర్వేదంలో దీనిని సహజ శీతల కారకంగా పేర్కొంటారు. తక్కువ చక్కెరతో ఇంట్లో తాజాగా తయారుచేసిన ఖస్ షర్బత్ శరీరానికి అనేక ప్రయోజనాలు అందిస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. ఖస్ షర్బత్‌ను మితంగా తీసుకుంటే బయట ఉష్ణోగ్రతల వల్ల పెరిగే శరీర ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచి డీహైడ్రేషన్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అలాగే వేడి కారణంగా వచ్చే అలసట, నీరసం తగ్గించడంలో కూడా తోడ్పడే అవకాశం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. గులాబ్ షర్బత్‌ను తినదగిన గులాబీ రేకుల సారంతో తయారు చేస్తారు. ఇది ఖస్‌తో పోలిస్తే తేలికపాటి శీతల ప్రభావాన్ని కలిగి ఉంటుంది. శరీరాన్ని చల్లబరచడంతోపాటు జీర్ణవ్యవస్థకు ఉపశమనం కలిగించడంలో కూడా సహాయపడుతుంది. పాలను కలిపి లేదా తగిన మోతాదులో తీసుకుంటే గులాబ్ షర్బత్ శరీరానికి తేమను అందించడంలో ఉపయోగపడుతుంది. వేడి కారణంగా మందగించే జీర్ణక్రియకు తోడ్పడటంతో పాటు శరీరానికి, మనసుకు ప్రశాంతతను కలిగిస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇందులో ఉండే సహజ చక్కెరలు తక్షణ శక్తిని అందించి హీట్ స్ట్రెస్ నుంచి కోలుకోవడంలో సహాయపడతాయని వెల్లడైంది. ఈ రెండు షర్బత్‌ల మధ్య కొన్ని ముఖ్యమైన తేడాలు ఉన్నాయి. ఖస్ షర్బత్ శరీరాన్ని బలంగా చల్లబరచే గుణం కలిగి ఉండి, హైడ్రేషన్‌ను మెరుగుపరుస్తుంది. దీనికి మట్టి వాసనతో కూడిన ప్రత్యేక రుచి ఉంటుంది. గులాబ్ షర్బత్ మాత్రం తేలికపాటి శీతల ప్రభావంతో పాటు తీపి, పూల సువాసన కలిగిన రుచిని అందిస్తుంది. హైడ్రేషన్ పరంగా ఇది మోస్తరు స్థాయిలో ఉపయోగపడుతుంది. తీవ్రమైన ఎండలు, హీట్ ఎగ్జాషన్ వంటి పరిస్థితుల్లో ఖస్ షర్బత్ మరింత అనుకూలంగా ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. సాధారణ వేసవి వేడి, జీర్ణవ్యవస్థకు ఉపశమనం, రోజువారీ హైడ్రేషన్ కోసం గులాబ్ షర్బత్ మంచి ఎంపికగా చెబుతున్నారు. అయితే ఈ రెండు షర్బత్‌లను కూడా పరిమిత మోతాదులో మాత్రమే తీసుకోవాలి. మార్కెట్లో లభించే షర్బత్‌లలో చక్కెర అధికంగా ఉండే అవకాశం ఉంటుంది. మధుమేహంతో బాధపడే వారు వీటిని తీసుకునే ముందు జాగ్రత్త వహించాలి. అధికంగా తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడంతోపాటు జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంటుంది. గరిష్ఠ ఆరోగ్య ప్రయోజనాలు పొందాలంటే ఇంట్లోనే నాణ్యమైన పదార్థాలతో షర్బత్ తయారు చేసుకోవడం మంచిది. ఉదయం మధ్య సమయంలో లేదా మధ్యాహ్నం తీసుకుంటే శరీరానికి ఎక్కువ ఉపయోగం ఉంటుంది. అధిక చక్కెర కలిగిన షర్బత్‌లకు బదులుగా తక్కువ చక్కెరతో తయారుచేసిన వాటినే ఎంచుకోవడం ఉత్తమం. నిపుణుల అభిప్రాయం ప్రకారం ఖస్ షర్బత్ లేదా గులాబ్ షర్బత్ ఎంపిక వ్యక్తిగత అవసరాలు, ఎండ తీవ్రత, ఆరోగ్య పరిస్థితిపై ఆధారపడి ఉంటుంది.



## కొలెస్ట్రాల్‌ను తగ్గించే స్టాటిన్స్ మందులను వాడేవారిలో కండరాల సమస్యలు..



ప్రపంచవ్యాప్తంగా గుండె జబ్బులు, గుండెపోటు, పక్షవాతం వంటి తీవ్రమైన సమస్యల ప్రమాదాన్ని తగ్గించడానికి స్టాటిన్స్ అనే మందులను విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. ఇవి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో అత్యంత ప్రభావవంతమైనవిగా గుర్తింపు పొందాయి. అయితే కొంతమందిలో ఈ మందుల వాడకం వల్ల కండరాల నొప్పి, బలహీనత, తిమ్మిర్లు, అలసట వంటి దుష్ప్రభావాలు కనిపిస్తుంటాయి. తాజాగా నిర్వహించిన ఒక అధ్యయనం ఈ సమస్యలకు గల కారణంపై కొత్త విషయాలను వెలుగులోకి తీసుకొచ్చింది. స్టాటిన్స్ తీసుకునే కొంతమందిలో కండరాలకు సంబంధించిన సమస్యలు ఎందుకు వస్తాయనే అంశంపై శాస్త్రవేత్తలు చాలాకాలంగా పరిశోధనలు చేస్తున్నారు. సాధారణంగా కండరాలు దెబ్బతిన్నప్పుడు రక్త పరీక్షల్లో కనిపించే మార్పులు ఈ రోగుల్లో ఎక్కువగా కనిపించకపోవడం వల్ల అసలు కారణాన్ని గుర్తించడం కష్టమైంది. అయితే తాజాగా ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, స్టాటిన్స్ కండర కణాల్లో వాపును ప్రేరేపించే డేంజర్ సిగ్నల్స్ ను యాక్టివేట్ చేసి కండరాల బలహీనత, కండరాల క్షీణతకు దారితీసే అవకాశాలు ఉన్నాయని పరిశోధకులు గుర్తించారు. పరిశోధనలో స్టాటిన్స్ కేవలం కొలెస్ట్రాల్ ఉత్పత్తిని మాత్రమే కాకుండా, శరీరానికి అవసరమైన ఐసోప్రెనాయిడ్స్ అనే ముఖ్యమైన సమ్మేళనాల ఉత్పత్తిని కూడా తగ్గిస్తున్నట్లు తేలింది. ఈ సమ్మేళనాలు కండర కణాల సాధారణ పనితీరుకు కీలకంగా పనిచేస్తాయి. వీటి స్థాయిలు తగ్గిపోతే కండర కణాల్లోని కొన్ని ప్రోటీన్లు సరిగా పనిచేయలేక కణాల్లో ఒత్తిడి ఏర్పడుతుంది. ఈ పరిస్థితిని శరీరం ప్రమాద సంకేతంగా గుర్తించి వాపును ప్రేరేపించే ప్రక్రియను ప్రారంభిస్తుందని పరిశోధకులు వివరించారు. ఈ వాపుకు కారణమయ్యే ప్రధాన వ్యవస్థను ఎన్‌ఎల్‌ఆర్‌పీ3 ఇన్‌ఫ్లమసోమ్ అంటారు. సాధారణంగా ఇది శరీరంలో హానికర పదార్థాలు లేదా కణ నష్టాన్ని గుర్తించి రోగనిరోధక వ్యవస్థను అప్రమత్తం చేస్తుంది. అయితే ఇది అధికంగా యాక్టివేట్ అయితే అవసరానికి మించిన వాపు ఏర్పడి కండర కణాలు దెబ్బతినే అవకాశం ఉంటుందని అధ్యయనం వెల్లడించింది. ఈ ప్రక్రియలో క్యాస్పేస్–1 (Caspase–1) వంటి ఎంజైమ్‌లు యాక్టివేట్ అయి కండరాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొంది. అలాగే కండరాల క్షీణతకు సంబంధించిన అట్రోజిన్–1 అనే ప్రోటీన్ స్థాయిలు కూడా పెరిగినట్లు పరిశోధకులు గుర్తించారు. ఈ ప్రోటీన్ అధికంగా ఉత్పత్తి కావడం వల్ల కాలక్రమేణా కండరాలు చిన్నవిగా మారి వాటి బలం తగ్గే అవకాశం ఉంటుంది. ఈ అధ్యయనంలో మరో ముఖ్యమైన విషయం.. స్టాటిన్స్ వల్ల వచ్చే కండరాల సమస్యలు ప్రతి ఒక్కరిలో ఒకేలా ఉండవు.

## ఉదయం ఎలాంటి ఆహారాన్ని తీసుకోవాలంటే..

రోజును ఎలా ప్రారంభిస్తామనే విషయం మన ఆరోగ్యంపై దీర్ఘకాలిక ప్రభావాన్ని చూపుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఉదయం తీసుకునే ఆహారంలో చిన్నచిన్న ఆరోగ్యకరమైన మార్పులు చేస్తే శరీరానికి అవసరమైన పోషకాలు అందడంతోపాటు, రోజంతా ఉత్సాహంగా ఉండేందుకు కూడా సహాయపడతాయని వారు సూచిస్తున్నారు. క్లిష్టమైన డైట్‌ల కంటే సులభంగా పాటించగలిగే మంచి అలవాట్లే దీర్ఘకాలంలో ఎక్కువ ప్రయోజనం ఇస్తాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలంటే పెద్ద మార్పులు అవసరం లేదని, ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాటించగలిగే చిన్న అలవాట్లే మంచి ఫలితాలను ఇస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. సమతుల్యమైన అల్పాహారంలో బాదం పప్పు వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలను చేర్చడం లేదా ఉదయం స్నాక్‌గా తీసుకోవడం ద్వారా ఆరోగ్య లక్ష్యాలను చేరుకోవడం సులభమవుతుందని వారు పేర్కొంటున్నారు. రోజులో తీసుకునే మొదటి భోజనం శరీర జీవక్రియ (మెటబాలిజం)ను చురుకుగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే రోజంతా శక్తి స్థాయిలను నిలబెట్టడం, ఏకాగ్రతను పెంచడం, మొత్తం ఆహార నాణ్యతను మెరుగుపరచడంలో అల్పాహారం ముఖ్యమైనదని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం నగర జీవనశైలిలో సమయం లేకపోవడం వల్ల చాలామంది అల్పాహారాన్ని పూర్తిగా మానేస్తున్నారు. మరికొందరు త్వరగా సిద్ధమయ్యే, పోషకాలు తక్కువగా ఉండే ఆహారాలను ఎంచుకుంటున్నారు. ఈ అలవాట్లు శరీరానికి అవసరమైన పోషకాలు తగ్గేలా చేసి, కాలక్రమంలో ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉదయం తీసుకునే ఆహారంలో ప్రోటీన్ ఎక్కువగా ఉండే పదార్థాలు, తృణధాన్యాలు (హోల్ గ్రెయిన్స్), తాజా పండ్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే ఆహారాలను చేర్చాలని సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల రోజంతా సరైన ఆహార ఎంపికలు చేసుకునే అవకాశం పెరగడంతోపాటు శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని నిపుణులు చెబుతున్నారు. ఫ్యాడ్ డైట్‌లు లేదా కఠినమైన ఆహార నియమాల కంటే ప్రతిరోజూ ఒకే సమయానికి నాణ్యమైన ఆహారం తీసుకోవడం మరింత ముఖ్యమని వారు పేర్కొంటున్నారు. భోజనం చేసే సమయాల్లో క్రమబద్ధత పాటించడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వివరించారు. పెరుగుతున్న నగర జీవనశైలి, పనిభారం, ప్యాక్ చేసిన ఆహారాలపై ఆధారపడటం వంటి కారణాలతో చాలామంది ఉదయపు అల్పాహారాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఉదయం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల అవసరం గతంతో పోలిస్తే ఇప్పుడు మరింత పెరిగిందని తెలిపారు.



## ఫోన్‌పే ఆదాయం రూ.7,920 కోట్లు

గత ఆర్థిక సంవత్సరంలో (2025–26) ఫోన్‌పే ఏకీకృత ఆదాయం రూ.7,920 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో నమోదైన రూ.7,105 కోట్ల ఆదాయంతో పోలిస్తే ఇది 11.47శాతం ఎక్కువ. అయితే 2025–26కు యూపీఐ డిజిటల్ ఇన్సెంటివ్ (డీఐ) ఫండ్‌ను ప్రభుత్వం ఇంకా విడుదల చేయనుందున దీనికి సంబంధించిన ఆదాయం పై గణాంకాల్లో కలవలేదు. దీనిని 2026–27 ఆదాయ గణాంకాలతో కలిపి ప్రకటించే అవకాశం ఉంది. 2025–26లో ఫోన్‌పే నికర నష్టం రూ.1,377 కోట్లు కాగా.. మొత్తం ఏకీకృత నికర నష్టం రూ.2,792 కోట్లుగా నమోదైంది.

# అందువల్లే భారత్‌పై తక్కువ సుంకం



కార్మికులతో వెట్టి చాకిరీ చేయించి ఉత్పత్తులను తయారు చేస్తున్నారనే ఆరోపణల మధ్య 60 దేశాలపై అమెరికా చేపట్టిన చర్యల్లో.. తక్కువ స్థాయి సుంకం శ్రేణి అయిన 10 శాతాన్నే భారత్‌పై విధించిందని శనివారం భారత ప్రభుత్వం వెల్లడించింది. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా ఖరారు చేసేందుకు ఆ దేశంతో కలిసి పనిచేసేందుకు కట్టుబడి ఉన్నామని కూడా పునరుద్ఘాటించింది. వెట్టిచాకిరీ ద్వారా తయారైన వస్తువుల దిగుమతిపై నిషేధాల అమలుకు సంబంధించి భారత్‌తో పాటు 16 దేశాలపై 10 శాతం సుంకం విధించగా.. చైనాతో పాటు మరో 43 దేశాలకు 12.5 శాతం సుంకాన్ని అమెరికా వర్తింపజేసింది. అమెరికా నిర్ణయంపై వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పందిస్తూ.. విచారణ సమయంలో వివరణాత్మక లిఖిత పూర్వక సమర్పణలు, ప్రత్యక్ష చర్చలు, బహిరంగ విచారణల్లో పాల్గొనడం ద్వారా యూఎస్‌టీఆర్ (యునైటెడ్ స్టేట్స్ ట్రేడ్ రెప్రజెంటేటివ్)తో భారత్ నిరంతరం సంప్రదింపులు జరిపిందని పేర్కొంది. ఈ నిరంతర ప్రయత్నాల ఫలితంగా తుది చర్యల కింద భారత్‌ను తక్కువ స్థాయి అదనపు సుంకం శ్రేణిలో ఉంచారని పేర్కొంది.

ప్రస్తుతం ఎటువంటి అదనపు సుంకాలు లేని భారత ఎగుమతుల్లో (2025–26లో 87.31 బిలియన్ డాలర్లు) గణనీయమైన వాటా కలిగిన జనరిక్ ఔషధాలు, స్మార్ట్‌ఫోన్లు, ఇతర నిర్దిష్ట ఉత్పత్తులు ఈ కొత్త 10% అదనపు సుంకం పరిధిలోకి రాకుండా అలాగే కొనసాగుతాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. సెక్షన్ 232 చర్యల పరిధిలోకి వచ్చే ఉక్కు, అల్యూమినియం, వాహన విడిభాగాలు లాంటి ఉత్పత్తులకు కూడా 10% అదనపు సుంకం వర్తించదు.

## బిజినెస్

### భారత్‌లో తగ్గిన టెమాసెక్ పెట్టుబడుల విలువ



సింగపూర్ పెట్టుబడుల సంస్థ టెమాసెక్‌కు భారత్‌లో ఉన్న పెట్టుబడుల విలువ గత ఆర్థిక సంవత్సరం (2025–26) చివరకు 42 బిలియన్ డాలర్ల (సుమారు రూ.4 లక్షల కోట్ల)కు తగ్గింది. 2024–25లో ఈ విలువ 50 బిలియన్ డాలర్లు (సుమారు రూ.4.75 లక్షల కోట్లు)గా ఉంది. 2025 ఆగస్టులో ష్నెడర్ ఎలక్ట్రిక్ నుంచి 6.4 బిలియన్ డాలర్ల పెట్టుబడిని టెమాసెక్ ఉపసంహరించుకుంది. పెట్టుబడుల పరంగా భారత్ తమకు కీలక గమ్యస్థానంగా కొనసాగుతుందని సంస్థ పేర్కొంది. టెమాసెక్ మొత్తం పెట్టుబడుల పోర్ట్‌ఫోలియోలో భారత్ వాటా 9% నుంచి 7 శాతానికి దిగివచ్చింది. ప్రపంచ జీడీపీలో భారత్ వాటాతో (4%) పోలిస్తే... భారత్‌కు టెమాసెక్ పెట్టుబడుల కేటాయింపుల వాటా ఇప్పటికీ ఎక్కువగానే ఉందని టెమాసెక్ ఇండియా ఎండీ విశేష్ శ్రీవాస్తవ్ తెలిపారు. గత పదేళ్లలో భారత్‌లో తమ పెట్టుబడుల విలువ నాలుగు రెట్లు పెరిగిందని వెల్లడించారు. 'స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ నిధులు వెనక్కి వెళ్తున్నప్పటికీ... టెమాసెక్ నికర లాభాలను ఆర్జించింది. షేర్ల విలువలు తగ్గినప్పుడు తమ బృందాలు ఆకర్షణీయ కంపెనీల్లో తదుపరి పెట్టుబడులు పెట్టడం కలిసివచ్చింది. 2026లో అధిక పెట్టుబడులను పునరుత్పాదక ఇంధన రంగంలో, క్లీన్‌మ్యాక్స్ వంటి కొత్త సంస్థల్లో పెట్టినట్లు' వివరించారు.

# ప్రీమియం పెట్రోల్‌లో ఇథనాల్ ఉండదు



ప్రభుత్వ రంగ చమురు రిటెయిలర్ సంస్థలు విక్రయించే పెట్రోలు ప్రీమియం గ్రేడ్లను ఇథనాల్ బ్లెండింగ్ లేకుండానే సరఫరా చేస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే పెట్రోలు 20 శాతానికి మించి ఇథనాల్‌ను కలపడంపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదనీ తెలిపింది. ఇ0 లేదా ఇ10 పెట్రోలు సరఫరా పునరుద్ధరణ ప్రతిపాదనా లేదని వివరించింది.
ఇండియన్ ఆయిల్ కార్ప్ (ఐఓసీఎల్)నకు చెందిన ఎక్స్‌పీ100, హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీసీఎల్)కు చెందిన పవర్100, భారత్ పెట్రోలియం (బీపీసీఎల్)కు చెందిన స్పీడ్100 ప్రీమియం పెట్రోలు గ్రేడ్లలో ఇథనాల్‌ను కలపడం లేదని లోక్‌సభకిచ్చిన సమాధానాల్లో భాగంగా పెట్రోలియం, సహజ వాయువు మంత్రి సురేశ్ గోపి తెలిపారు. ఇవి మొత్తం పెట్రోలు విక్రయాల్లో 0.5 శాతమే ఉన్నాయన్నారు. 20% ఇథనాల్ కలిపిన పెట్రోలు లీటరు ధర రూ.102.12గా ఉండగా, ప్రీమియం పెట్రోలు ధర రూ.160గా ఉంది.

# చిన్న పరిశ్రమలకు 'సైబర్' ముప్పు



చిన్న, మధ్య తరహా వ్యాపార రంగంలో సైబర్ దాడులు ఈ ఏడాది తొలి త్రైమాసికంలో 4.07 శాతానికి పైగా పెరిగాయి. దేశీయ చిన్న తరహా పరిశ్రమలపై సైబర్ నేరగాళ్లు నిరంతరాయంగా, పెద్ద సంఖ్యలో దాడులు చేస్తున్నారని అంతర్జాతీయ సైబర్ సెక్యూరిటీ సంస్థ కాస్పర్‌స్కై విడుదల చేసిన తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. లెక్కల పరంగా చూసినప్పుడు ఈ పెరుగుదల స్వల్పంగా కనిపిస్తున్నప్పటికీ, దాడుల శాతం స్థిరంగా కొనసాగుతుండటం ఈ ముప్పు తీవ్రతను సూచిస్తోంది. దాడుల గుర్తింపు అనేది కేవలం నాణేనికి ఒక వైపు మాత్రమే. రాన్సమ్‌వేర్ ముఠాలు వివిధ దశల్లో దాడులు చేస్తాయి. ఇందులో చివరి దశ.. ఫైళ్లను లాక్ చేసే ఎన్‌క్రిప్షన్ ట్రోజన్‌ను ప్రయోగించినప్పుడు మాత్రమే అది సిస్టమ్‌లో దాడుల గుర్తింపుగా నమోదవుతుంది. దాడి ప్రారంభ దశలైన.. వ్యవస్థలోకి ప్రవేశించడం, నిఘా వేయడం, ఆరా తీయడం, అంతర్గతంగా విస్తరించడం వంటి దశల్లోనే అడ్డుకున్న సైబర్ దాడులు ఈ గణాంకాల్లో నమోదు కావు. కాబట్టి, వాస్తవంగా జరిగే సైబర్ నేరాల తీవ్రత సంఖ్య చాలా ఎక్కువగా ఉంటుందని కాస్పర్‌స్కై నివేదిక పేర్కొంది. కొత్తగా వచ్చిన 'ది జెంటిల్‌మెన్' అనే రాన్సమ్‌వేర్ సైబర్ దాడుల్లో 9.25 శాతం వాటాతో వేగంగా విస్తరిస్తోంది. తయారీ రంగం, ఐటీ సేవలు, ఆరోగ్య రక్షణ, ఆర్థిక సేవలు, నిర్మాణం, లాజిస్టిక్స్ వంటి రంగాలను లక్ష్యాలుగా చేసుకొని దాడులు చేస్తోంది. ఇది ఇప్పటికే మార్కెట్లో ఉన్న అకిరా, ఐఎన్‌సీ రాన్సమ్ గ్రూపులను వెనక్కి నెట్టి, మూడో స్థానంలోకి వచ్చింది. ప్రస్తుతం అకిరా వాటా 7.25 శాతంగా ఉంది. ఐఎన్‌సీ రాన్సమ్ వాటా 6.13 శాతంగా ఉంది. కాగా క్లోప్ రాన్సమ్‌వేర్ 14.42 శాతంతో మొదటి స్థానంలో ఉంది. ఇప్పటివరకూ అగ్రస్థానంలో ఉన్న క్విలిన్ 12.34 శాతంతో రెండో స్థానంలో ఉంది.

## క్రీడలు

### హెచ్‌సీఏ సెలక్షన్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా సువర్ణ లక్ష్మి



హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) 2026– 27 సీజన్‌కు గానూ మహిళా సెలక్షన్ కమిటీని నియమించింది. బి.ఆర్.సువర్ణ లక్ష్మి ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించనుండగా.. అనితా మిశ్రా, జి. సంగీత, ఎమ్. కీర్తన, ఎక్తా సక్సేనా కమిటీ సభ్యులుగా కొనసాగుతారు. ''హెచ్‌సీఏ ఛైర్‌పర్సన్‌కు, కమిటీలోని సభ్యులకు అభినందనలు. ప్రతిభావంతులైన మహిళా క్రీడాకారులను జూనియర్, సీనియర్ జట్లలోకి ఎంపిక చేయడంలో పారదర్శకంగా, నిజాయతీగా, బాధ్యతగా ఈ నూతన కమిటీ నడుచుకుంటుందని.. హైదరాబాద్ మహిళా క్రికెటర్ల అభివృద్ధికి కమిటీ కృషి చేస్తుందని ఆశిస్తున్నా'' అని హెచ్‌సీఏ కార్యదర్శి జీవన్ రెడ్డి తెలిపారు.

# టీ20 సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత్

జింబాబ్వేతో మూడు టీ20ల సిరీస్‌ను టీమ్‌ఇండియా 2–0తో కైవసం చేసుకుంది. శనివారం ఏకపక్షంగా సాగిన రెండో టీ20లో భారత్ 90 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు 5 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో జింబాబ్వే 17.5 ఓవర్లలో 129 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ బ్రయాన్ బెనెట్ (32) టాప్ స్కోరర్. మరుమాని (24), ర్యాన్ బర్ల్ (20), బ్రాడ్ ఎవాన్స్ (19), డియోన్ మైయర్స్ (12) పరుగులు చేశారు. భారత బౌలర్లలో అభిషేక్ శర్మ 3, ప్రిన్స్ యాదవ్ 2, యశ్ ఠాకూర్ 2, రవి బిష్ణోయ్, శివమ్ దూబె, తిలక్ వర్మ ఒక్కో వికెట్ పడగొట్టారు. నామమాత్రపు మూడో టీ20 ఆదివారం జరగనుంది. తొలుత భారత బ్యాటర్లలో ఇషాన్ కిషన్ (81; 44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులు), తిలక్ వర్మ (60; 29 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సులు) హాఫ్ సెంచరీలతో మెరిశారు. ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ (20), అభిషేక్ శర్మ (8) పరుగులు చేశారు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (25) ఫర్వాలేదనిపించాడు. జింబాబ్వే బౌలర్లలో ముజరబాని, నగరవ, బ్రయాన్ బెన్నెట్, న్యూమన్, బ్రాడ్ ఎవాన్స్ తలో వికెట్ పడగొట్టారు. ఇషాన్ కిషన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో భారత్ సాధించిన తొలి టీ20 సిరీస్ ఇది.



## వైభవ్‌ను ఎలా కాపాడుకోవాలో తెలుసు: ఇషాన్ కిషన్



మైదానం బయట విమర్శల నుంచి యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ని ఎలా కాపాడుకోవాలో టీమిండియా వద్ద స్పష్టమైన ప్లాన్ ఉందని ఇషాన్ కిషన్ వెల్లడించాడు. నిన్న మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ''వైభవ్ చాలా స్మార్ట్. ఏం చేస్తున్నాడు, ఎలా బ్యాటింగ్ చేయాలి.. మైదానం బయట ఎలా ఉండాలి అన్న విషయంపై అతడికి స్పష్టమైన అవగాహన ఉంది. అతడికి బయట మిత్ర బృందంలో ఆట మీద నుంచి దృష్టి మళ్లించే చాలా అంశాలు ఉండొచ్చు. నేను అటువంటి నేపథ్యం నుంచే వచ్చాను. క్రికెట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ ఏ సమయంలో వేటిపై దృష్టిఉంచాలో తెలియాలి. ఈ విషయంలో నేను వైభవ్‌కు సాయపడతాను. అంతేకాదు.. జట్టులో అభిషేక్, అక్షర్, చాలామంది ఇతర ఆటగాళ్లు కూడా అతడికి ఈ విషయం అండగా ఉంటారు. అతడు వీలైనంత క్రికెట్ గురించే ఆలోచించేలా చేస్తాం. సోషల్‌మీడియా, బయట నుంచి వచ్చే విమర్శలు వంటి వాటి ప్రభావానికి లోనుకాకుండా.. తక్కువ స్కోర్ చేసినప్పుడు అతడి బాడీ లాంగ్వేజ్ మారకుండా చూసుకొంటాము. అతడిలాంటి బ్యాటర్ పవర్ ప్లేలోని తొలి ఆరు ఓవర్లు నిలబడి విజృంభిస్తే తేలిగ్గా 90 పరుగుల వరకు రాబట్టవచ్చు. చిన్న వయసులోనే అతడిలా ఆడే క్రీడాకారుడికి ఆట నుంచి దృష్టిమళ్లకుండా చూసుకోవాల్సి ఉంటుంది. ఒక సోదరుడి వలే ఆట, ఫిట్‌నెస్, తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవడం వంటి అంశాల్లో సహాయపడతాను'' అని ఇషాన్ పేర్కొన్నాడు. నిన్న జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో ఇషాన్ 81 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. దీనిలో వైభవ్ ఆరంభంలో దూకుడుగా ఆడినా.. 20 పరుగులకే ఔటై పెవిలియన్‌కు చేరుకొన్నాడు.

## ఛాంప్ అనాహత్

ప్రపంచ జూనియర్ స్క్వాష్ ఛాంపియన్‌షిప్‌ను భారత యువ సంచలనం అనాహత్ సింగ్ కైవసం చేసుకుంది. ఫైనల్లో ఈ అమ్మాయి విజేతగా నిలిచింది. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 20వ స్థానంలో ఉన్న అనాహత్ 11–3, 11–7, 11–9తో రుకాయ సాలెమ్ (ఈజిప్ట్)ను ఓడించింది. ఈ టోర్నీలో పతకం సాధించడం 18 ఏళ్ల అనాహత్‌కు ఇది వరుసగా రెండోసారి. నిరుడు కాంస్యం నెగ్గిన ఆమె ఈసారి స్వర్ణం చేజిక్కించుకుంది. ఈ ఘనత సాధించిన భారత తొలి అమ్మాయి అనాహతే. 2005 లో జోష్న చినప్ప రజతం గెలవడమే అంతకుముందు అత్యుత్తమ ప్రదర్శన. ''ప్రపంచ జూనియర్ స్క్వాష్‌లో అయిదోసారి బరిలో దిగా. ఎట్టకేలకు స్వర్ణం సాధించినందుకు సంతోషంగా ఉంది'' అని మ్యాచ్ అనంతరం అనాహత్ చెప్పింది.



## మీరాకు ఎదురుందా!



డోపింగ్ పరీక్షల్లో విఫలమై కామన్వెల్త్ గేమ్స్‌కు భారత అథ్లెట్లు ఒకొక్కరుగా దూరమవుతున్న తరుణంలో మీరాబాయి చాను (48 కేజీలు) నేతృత్వంలోని భారత వెయిట్‌లిఫ్టర్ల బృందం బరిలోకి దిగుతోంది. 2022 టోర్నీలో మహిళల విభాగంలో పసిడి గెలిచిన ఆమె మరోసారి టైటిల్ ఫేవరెట్‌గా బరిలో దిగుతోంది. వెయిట్‌లిఫ్టింగ్ విభాగంలో పోటీలు ఆదివారం ఆరంభంకానున్నాయి. బలమైన ప్రత్యర్థులుగా ఉన్న చైనా, ఉత్తర కొరియా టోర్నీ నుంచి వైదొలగడంతో చాను స్వర్ణం నిలబెట్టుకోవడం కష్టమేమీ కాదు. గత క్రీడల్లో 10 పతకాలతో భారత్ వెయిట్‌లిఫ్టింగ్‌లో అగ్రస్థానంలో నిలిచింది. అయితే డోపింగ్ ఉల్లంఘనల కారణంగా ఈసారి పోటీలో ఉన్న అథ్లెట్ల సంఖ్య 16 నుంచి 11కు తగ్గింది. అయినప్పటికీ భారత్ పటిష్ఠంగానే కనిపిస్తోంది. ఇప్పటి వరకు కామన్వెల్త్ క్రీడల వెయిట్‌లిఫ్టింగ్‌లో 133 పతకాల (46 స్వర్ణాలు సహా)తో భారత్ రెండో అత్యుత్తమ దేశంగా ఉంది. ఆస్ట్రేలియా ది మొదటిస్థానం. ఈసారి చాను కాకుండా జ్ఞానేశ్వరి యాదవ్ (53 కేజీలు), రిషికంత సింగ్ (60), ఎమ్.రాజ (65)లపై మంచి అంచనాలున్నాయి.

# వుదయం సినిమా

MOVIE TIME!

## 'లూసీ' షూటింగ్ పూర్తి, ప్రొడ్యూసర్ గా రాఘవేంద్ర పూజారి



**వుదయం సినిమా :** భిన్నకాన్సెప్ట్ తో రూపొందుతున్న 'లూసీ' చిత్రానికి సంబంధించిన షూటింగ్ విజయవంతంగా పూర్తైంది. మైండ్‌బెండింగ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రేక్షకులను సస్పెన్స్, థ్రిల్, అలరించనుందని చిత్ర బృందం తెలిపింది. తన ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగించాలనే లక్ష్యంతో వరుస సినిమాలను నిర్మించేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. యువతకు స్ఫూర్తిగా నిలిచేలా విద్యతో పాటు సినీ నిర్మాణాన్ని సమతూకంగా కొనసాగించాలని ఆయన సంకల్పించారు. నటీనటులు : చరణ్ రాజ్, శశాంక్ బాలు, ప్రశాంతి ఏడే, బల్వీర్ సింగ్, రంజిత్ నగెళ్లి కథ, దర్శకత్వం: మహదేవ్ చిరంజీవి సహ నిర్మాతలు: ఆశిష్ పసుల, కిరణ్ పట్టేటి

## RC17పై బిగ్ అప్‌డేట్..






**వుదయం సినిమా:** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 'పెద్ది' విజయంతో ఫుల్ జోష్‌లో ఉండగా, ఇప్పుడు అభిమానుల దృష్టి మొత్తం ఆయన నెక్స్ట్ మూవీ RC17పైనే పడింది. 'రంగస్థలం' తర్వాత మరోసారి రామ్ చరణ్, సుకుమార్ కాంబినేషన్‌లో సినిమా రాబోతుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే ఇటీవల ఈ సినిమా షూటింగ్ ఆలస్యమవుతుందనే ప్రచారం మెగా అభిమానుల్లో ఆందోళన కలిగించింది. ముఖ్యంగా 'పుష్ప', 'పుష్ప 2' చిత్రాల కోసం సుకుమార్ చాలా సమయం తీసుకున్న నేపథ్యంలో, RC17 కూడా అదే బాటలో నడుస్తుందేమోనని సోషల్ మీడియాలో చర్చ జరిగింది. అయితే తాజా సమాచారం ప్రకారం ఆ ఊహాగానాలకు చెక్ పడినట్టే కనిపిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ వర్గాల సమాచారం ప్రకారం, దర్శకుడు సుకుమార్ ఇప్పటికే RC17 ఫైనల్ స్క్రిప్ట్‌ను పూర్తిగా లాక్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని సమాచారం. అభిమానులు ఊహిస్తున్నట్లుగా ఇది రెండు భాగాల సినిమా కాదని, ఒకే భాగంలో పూర్తి చేసే స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందించనున్నారని తెలుస్తోంది.

## ఆత్మకథ రాయనున్న సూపర్‌స్టార్..




**వుదయం సినిమా:** సూపర్‌స్టార్ రజనీకాంత్ (Rajinikanth) అభిమానులకు ఓ శుభవార్త. ఆయన తన జీవిత ప్రయాణాన్ని ఆత్మకథ రూపంలో అభిమానులతో పంచుకోనున్నారని నెట్టింట వార్తలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై ఆయన బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోయినా, రజనీకాంత్ కొంతకాలంగా ఈ పుస్తకం రాసే పనిలో ఉన్నట్లు సమాచారం. ఆయన వ్యక్తిగత అనుభవాలు, వృత్తిపరమైన విజయాలు, అగ్రస్థానానికి చేరుకునేందుకు ఎదుర్కొన్న సవాళ్లు తదితర వివరాలన్నీ ఇందులో ఉండనున్నట్లు తెలుస్తోంది. కేవలం పుస్తకమే కాకుండా, ఈ ఆత్మకథను సినిమాగా (బయోపిక్) కూడా తీసుకురావాలని ఆయన భావిస్తున్నారట. ఈ ఆలోచనపై తనకు అత్యంత సన్నిహితులైన వారితో చర్చలు జరిపినట్లు ప్రచారం జరుగుతోంది.

## ఆగస్ట్ 14న 'అగధ' ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్



**వుదయం సినిమా:** హైదరాబాద్ నగరానికే కాదు... యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవంగా వెలుగొందుతున్న చారిత్రక, ఆధ్యాత్మిక మహా పుణ్యక్షేత్రం బల్కంపేట ఎల్లమ్మ–పోచమ్మ దేవాలయం. శతాబ్దాల చరిత్రను సొంతం చేసుకున్న ఈ ఆలయం ప్రతి ఏడాది బోనాల సందర్భంగా లక్షలాది మంది భక్తులతో కళకళలాడుతుంది. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా దేశ విదేశాల నుంచి కూడా భక్తులు ఇక్కడికి వచ్చి అమ్మవార్ల ఆశీస్సులు పొందుతుంటారు. ప్రముఖ పారిశ్రామికవేత్త రిలయన్స్ అధినేత ముకేష్ అంబానీ సతీమణి నీతా అంబానీ సైతం ప్రతి సంవత్సరం ఈ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఈ క్షేత్ర విశిష్టతకు నిదర్శనం.ఇలాంటి పవిత్ర క్షేత్రంలో అమ్మవార్ల దివ్య ఆశీస్సులతో తన ప్రచార ప్రయాణాన్ని ప్రారంభించింది ప్రముఖ దర్శక నిర్మాత ఎం.ఎస్. రాజు రూపొందించిన అత్యంత ప్రతిష్ఠాత్మక తెలుగు చిత్రం 'అగధ'. ఈ చిత్రాన్ని శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్ పతాకం పై అజయ్ కేఆర్ సమర్పణలో కాశీ విశాలాక్షి బలుసు నిర్మించారు. ప్రపంచవ్యాప్తంగా ఆగస్ట్ 14, 2026న భారీ స్థాయిలో 'అగధ' విడుదల కానుంది. జూలై 26, 2026 (ఆదివారం) నాడు 'అగధ' మూవీ టీమ్ బల్కంపేట ఎల్లమ్మ–పోచమ్మ దేవాలయాన్ని సందర్శించి, అమ్మవార్లకు సంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించింది.

## 'ఓం' .. అక్టోబర్ 16న విడుదలకు సన్నాహాలు



**వుదయం సినిమా:** జాతీయ అవార్డు గ్రహీత ధనుష్ ప్రధాన పాత్రలో 'ఆర్ టేక్ స్టూడియోస్', 'వండర్‌బార్ ఫిలిమ్స్' సంయుక్తంగా #D55 ప్రాజెక్ట్‌ని నిర్మిస్తోంది. 'అమరన్' లాంటి బ్లాక్ బస్టర్ సక్సెస్ తర్వాత రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ కొత్త చిత్రానికి 'ఓం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా..'వండర్‌బార్ ఫిలిమ్స్' ప్రతినిధి శ్రేయస్ మాట్లాడుతూ .. 'దర్శకుడు రాజ్ కుమార్ ధనుష్ గారికి నా కృతజ్ఞతలు. మీకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న చిత్రాలలో ఇది కూడా ఒకటి. నా సినీ ప్రయాణంలో ఇదే అత్యధిక బడ్జెట్ చిత్రమని నేను భావిస్తున్నాను. అంతేకాకుండా, 'ఆర్ టేక్ స్టూడియోస్'తో కలిసి పని చేయడం నాకు చాలా సంతోషంగా ఉంది. తమిళంలో వారికి ఇదే మొదటి చిత్రం. మా జర్నీ ఇలానే కొనసాగుతుందని ఆశిస్తున్నాను. ఈ సినిమా ఖచ్చితంగా అభిమానులు, ప్రేక్షకుల అంచనాలను అందుకుంటుందని నేను భావిస్తున్నాను. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్, ఇతర అప్‌డేట్స్ అందరినీ అలరిస్తాయని ఆశిస్తున్నాను. ఇది అందరినీ సంతృప్తిపరిచే చిత్రంగా ఉంటుంది. అక్టోబర్ 16న ఈ మూవీని విడుదల చేస్తున్నామ'ని అన్నారు. 'ఆర్ టేక్ స్టూడియోస్' ప్రతినిధి శ్రద్ధ మాట్లాడుతూ .. 'మాకు ఈ అవకాశం ఇచ్చిన రాజ్‌కుమార్ గారికి, ధనుష్ గారికి థాంక్స్. ఈ జర్నీ నిజంగా ఒక అద్భుతమైన అనుభవం. అక్టోబర్ 16 కోసం నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. మీతో కలిసి పనిచేయడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది.

## 'శ్రీనివాస మంగాపురం' ప్రెస్ మీట్



**వుదయం సినిమా:** సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేష్ బాబు అన్న కుమారుడు జై కృష్ణ ఘట్టమనేని అజయ్ భూపతి దర్శకత్వంలో 'శ్రీనివాస మంగాపురం' సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. బాలీవుడ్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానిని కూడా ఈ చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు.

రిలీజ్


ప్రెస్ మీట్ లో హీరో జై కృష్ణ ఘట్టమనేని మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. జులై 30న 'శ్రీనివాస మంగాపురం' సినిమా రిలీజ్ అవుతుంది.

## 'త్రికాల'ను విజువల్ వండర్‌గా తీర్చిదిద్దిన సినిమాటోగ్రాఫర్ పవన్ చెన్నా



**వుదయం సినిమా:** సినిమా అనేది కేవలం కథ కాదు.. అది ఒక అనుభూతి. ఆ అనుభూతిని ప్రేక్షకుల హృదయాల్లోకి తీసుకెళ్లేది కెమెరా. అలాంటి కెమెరా భాషను మాయాజాలంగా మార్చగల అరుదైన సినిమాటోగ్రాఫర్ పవన్ చెన్నా. మైథలాజికల్ ఫిక్షనల్ థ్రిల్లర్ 'త్రికాల' ద్వారా ఆయన తన ప్రతిభను మరో స్థాయికి తీసుకెళ్లారు. త్రికాల'ను విజువల్ వండర్‌గా తీర్చిదిద్దిన పవన్ చెన్నా గురించిన టాపిక్ ఇప్పుడు తెలుగు సినీ ఇండస్ట్రీలో ట్రెండింగ్‌గా మారింది. శ్రద్ధాదాస్ ప్రధాన పాత్రలో, సనాతన ధర్మ రహస్యాల నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 28న ప్రపంచవ్యాప్తంగా విడుదలై హిట్ టాక్ సొంతం చేసుకుంది. మణి తెల్లగూటి దర్శకత్వంలో, రాధిక–శ్రీనివాస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రాన్ని చాగంటి ప్రొడక్షన్ ఎల్ఎల్‌పీ ప్రపంచానికి పరిచయం చేసింది. అయితే... ఈ సినిమా గురించి మాట్లాడేటప్పుడు ఒక మాట తప్పనిసరిగా వినిపిస్తుంది.."సినిమాటోగ్రఫీ ఈ సినిమాను విజువల్ వండర్‌గా మార్చింది! ఫ్రేమ్ ఫ్రేమ్‌లోనూ దైవత్వం... సస్పెన్స్!సమకాలీన తెలుగు సినిమాలో సరికొత్త విజువల్ ట్రెండ్స్ సెట్ చేస్తున్న అద్భుతమైన సినిమాటోగ్రాఫర్లలో పవన్ చెన్నా ఒకరు. కేవలం నటీనటులను చూపించడమే కాకుండా, ప్రతి ఫ్రేమ్‌నూ ఒక కాన్వాస్‌లా మలచి లోతైన భావోద్వేగాలను పలికించడం ఆయన శైలి. మైథాలజీని ఒక మహా కావ్యంలా స్క్రీన్ పై ఆవిష్కరించారు. లార్జ్–ద్యాన్–లైఫ్ కంపోజిషన్స్, పక్కా ఫ్రేమింగ్, ఇన్–డెప్త్ విజువల్స్ ఆడియన్స్‌ను కట్టిపడేసాయి. లైటింగ్, షాడోలతో స్క్రీన్ పై అద్భుతమైన డ్రామా క్రియేట్ చేశారు. హై–కాంట్రాస్ట్ డ్రామా లైటింగ్ సెటప్స్ సినిమాలోని సూపర్ నేచురల్ టెన్షన్‌ను, హాంటింగ్ అట్మాస్పియర్‌ను పీక్స్‌కి తీసుకెళ్లాయి.కలర్ థియరీ మ్యాజిక్'సృష్టిని మింగేసే చీకటి'కి, 'రక్షించే దైవిక కాంతి'కి మధ్య పోరాటాన్ని విజువల్స్ హాలీవుడ్ స్థాయిలో అలరించాయి.

## 'టాక్సిక్' నుంచి కౌంట్‌డౌన్ పోస్టర్



**వుదయం సినిమా:** రాకింగ్ స్టార్ యశ్ హీరోగా గీతు మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'టాక్సిక్' విడుదలకు ఇక కేవలం నెల రోజులే మిగిలాయి. ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా కౌంట్‌డౌన్‌ను ప్రారంభిస్తూ మేకర్స్ మరో కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఫియర్, మిస్టరీ, స్టైల్ కలగలిసిన ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది.ఈ పోస్టర్‌లో యశ్ ప్రశాంతంగా సిగరెట్ వెలిగిస్తున్నట్లు కనిపిస్తున్నారు. పొగ, చీకటి కారణంగా ఆయన ముఖం పూర్తిగా కనిపించకుండా మిస్టరీని కొనసాగించారు. ఆయన చేతి మాత్రం రక్తంతో తడిసి ఉండటం, వేళ్ల నుంచి రక్తపు చుక్కలు జారుతూ తెల్లటి షర్ట్‌పై పడటం చూస్తే ఒక టెర్రిఫిక్ యాక్షన్ సీన్‌ని చూపిస్తోంది.యశ్ రఫ్ బియర్డ్, టాటూలతో చేతులు, స్టైలిష్ రింగ్స్, టైలర్డ్ ఓవర్‌కోట్‌తో పవర్‌ఫుల్ గా కనిపించారు.

## 'న్యూటన్స్ థర్డ్ లా' ట్రైలర్ అదిరిపోయింది లాంచ్ ఈవెంట్

**వుదయం సినిమా:** సుమంత్ హీరోగా ఈవిన్ నిర్మాణంలో తెరకెక్కిన యూనిక్ థ్రిల్లర్ 'న్యూటన్స్ థర్డ్ లా'. రాజేశ్ కర్ణ దర్శకత్వం వహించిన చిత్రాన్ని కె.హరీశ్ నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 31న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. ఈ వేడుకకు హీరో అడివి శేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో అడివి శేష్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. న్యూటన్స్ థర్డ్ లా ట్రైలర్ చాలా నచ్చింది. డైరెక్టర్ రాజేష్ నాకు ఎప్పటినుంచో మంచి స్నేహితుడు. ఇలాంటి సినిమా తీసుకురావడం చాలా హ్యాపీగా ఉంది. ట్రైలర్‌లో చాలా మంచి ఎనర్జీ ఉంది. సీట్ ఎడ్జ్ థ్రిల్లర్ లా అనిపిస్తోంది. సుమంత్ నా ఫేవరెట్ బ్రో. నా ఫస్ట్ సినిమా నుంచి చాలా సపోర్ట్‌గా ఉన్నాడు. జగపతి బాబు గారు చాలా స్టైలిష్‌గా అనిపించారు. చాలా మంచి టీమ్‌తో వస్తున్న సినిమా ఇది. జులై 31న అందరూ కూడా 'న్యూటన్స్ థర్డ్ లా' సినిమాను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను.

